



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 300 | సోమవారం 27 -10 -2025 | పేజీలు : 12 | వెల-3


## మొంథాను ఎదుర్కొందాం

మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తీవ్ర ప్రభావం

తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి

ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజలకు ముందస్తు హెచ్చరికలు పంపాలి

ప్రతి విభాగం సమన్వయం చేసుకోవాలి

సీఎం చంద్రబాబు నిర్దేశం... అధికారులతో టెలీకాన్ఫరెన్స్

2లో



మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండటంతో అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అప్రమత్తం చేశారు. ఈనెల 27, 28, 29తేదీల్లో తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం

## కోస్తాకు తుఫాన్ల కలవరం

1971 నుంచి 2023

మధ్యకాలంలో 60 సైక్లోన్లు

బంగాళాఖాతంలో పెరుగుతున్న

తుఫాన్ల తీవ్రత

ప్రాణ, ఆస్తి నష్టం.. వ్యవసాయ

రంగంపైనా ప్రభావం

2లో



## ప్రవాసులతో మమేకమై..



### దుబాయ్‌లో చంద్రబాబు ప్రసంగం
### ప్రతి ఒక్కరికీ ఆప్యాయంగా పలకరింపు

2లో

దుబాయ్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు గత శుక్రవారం యూఏఈ సహా గల్ఫ్ దేశాల్లో స్థిరపడిన ప్రవాసాంధ్రులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. గత స్మృతులను గుర్తు చేసుకుని మరీ కొందరిని పలకరించడంతో వారంతా సంతోషంతో ముగ్ధులయ్యారు. ఇక, ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు గంటల పాటు నిలబడి ఏకధాటిగా ప్రసంగించిన తీరుకు ప్రవాసాంధ్రులు.. ముఖ్యంగా యువకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల వయసులో కూడా ఎలాంటి అలుపు లేకుండా పాతికేళ్ల యువనేతగా చంద్రబాబు వ్యవహరించిన




- నేడు 11 గంటలకు లాటరీద్వారా మద్యం షాపుల లైసెన్సీల ఎంపిక
- కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాట్లు పూర్తి
- ఎంట్రీపాస్ ఉంటేనే ఆడిటోరియంలోకి అనుమతి
- బ్యాంక్ కౌంటర్ ఏర్పాటు, సెల్‌ఫోన్లకు అనుమతిలేదు

2లో

మద్యం దుకాణాలకు లైసెన్సీలను సోమవారం ఎంపిక చేయనున్నారు. 94 దుకాణాలకు 2,730 మంది దరఖాస్తు చేసుకున్నారు. అదృష్టం ఎవరిని వరించనుందోనని మద్యం వ్యాపారుల్లో ఉత్కంఠ నెలకొంది. 2025 డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30 వరకు రెండేళ్లపాటు మద్యం షాపుల నిర్వహణకు సెప్టెంబరు 26న నోటిఫికేషన్ జారీ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉదయం 11 గంటలకు వైన్‌షాపులవారీగా వచ్చిన దరఖాస్తులకు కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతిలో ఒక దరఖాస్తును లైసెన్స్ హోల్డర్‌గా ఎంపిక చేస్తారు.

## చావుపైనా రాజకీయం

కర్నూలు జిల్లా

బస్సు ప్రమాదంపై

జగన్ రోత

పత్రికలో నీచమైన

రాతలు 2లో



## మొంథా తుపాను ఎఫెక్ట్

నిర్మలా

సీతారామన్

ఏపీ పర్యటన

వాయిదా 2లో




## రైతు కష్టం నీటిపాలు



### రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్నకు మొలకలు

వరుస అల్పపీడనాలు, వాయుగుండాలతో గతకొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొక్కజొన్న తడిసి మొలకలు రావడంతో నంద్యాల జిల్లాలో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. పంట కోతదశకు రావడంతో ఇప్పటికే కొందరు రైతులు కోత కోయగా, మరి కొందరు ప్రస్తుతం అదే పనిలో ఉన్నారు. మొక్కజొన్న దిగుబడులు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, నూర్పిళ్లు చేసుకొని గిట్టుబాటు ధరకు అమ్ముకోవడం రైతులకు కష్టతరంగా మారింది. దీంతో చాగలమర్రి, రుద్రవరం మండలాల్లోని పలు గ్రామాల రైతులు మొక్కజొన్నను రోడ్లపై ఆరబోశారు. అయితే, గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి మొక్కజొన్న తడిసిపోయి మొలకలు వచ్చాయి. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## హైదరాబాద్ విజయవాడ స్మార్ట్ రోడ్డు



ఎన్‌హెచ్-65 ఇక హై సెక్యూరిటీ హైవే!

భద్రతే ప్రామాణికంగా రహదారి అభివృద్ధి

ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా చర్యలు

ఆరు వరసలుగా జాతీయ రహదారి విస్తరణ

అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద

కిలోమీటర్‌కు ఒకటి చొప్పున స్మార్ట్ ఏఐ కెమెరాలు

సోలార్ వీధిదీపాలు.. రోడ్డు పక్కన సేఫ్టీ బారికేడ్లు

రోడ్డు మధ్యలో ప్రత్యేక మొక్కలతో పచ్చదనం

వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ప్రత్యేక చర్యలు

50 పారిశ్రామిక పార్కులు.. 4 ఆర్థిక కారిడార్లు.. 2

టెక్స్‌టైల్ క్లస్టర్లకు అనుసంధానం

2లో

# ప్రవాసులతో మమేకమై..

తీరును ప్రవాసులు కొనియాడారు. గత మూడు దశాబ్దాలుగా సీఎం దుబాయ్‌కు వస్తున్నా తొలిసారి రాజకీయాలకు అతీతంగా తెలుగువారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇది వేలాది మందిని ఆకట్టుకుంది. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో 9 ఏళ్ల వేమూరి హాంశ్ నుంచి కాకినాడలో పుట్టి దుబాయ్‌లో స్థిరపడ్డ 92 ఏళ్ల ఫాతీమా బీ వరకు ఉన్నారు. ఫాతిమా బీ మాట్లాడుతూ.. "మా ఆంధ్రప్రదేశ్‌ను దుబాయ్ తరహాలో అభివ ృద్ధి చేయాలి." అని సీఎంకు సూచించారు. సీఎం తన ప్రసంగం అనంతరం వేదిక నుంచి దిగి వెళ్తూ వీల్ చైర్‌లో ఉన్న ఫాతీమా వద్దకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. సౌదీ అరేబియా నుంచి వచ్చి తనను కలిసిన గడ్డం శిల్ప, చెన్నుపాటి అక్షితలతో సీఎం మాట్లాడుతూ.. గతంలో వారు తనను విజయవాడలో కలిసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సౌదీ అరేబియా, కువైత్, బహ్రెయిన్, ఖతర్, ఒమన్ దేశాల నుంచి కూడా తరలివచ్చారు. కాగా, సీఎం ప్రసంగం వినేందుకు భారీ సంఖ్యలో ప్రవాసులు తరలి వచ్చారని భారత కాన్సల్ జనరల్ సతీశ్ కుమార్ శివన్ తెలిపారు.

**పెట్టుబడుల ఆకర్షణలో బాబు సామర్థ్యం మరోసారి రుజువైంది!**

**గూగుల్ డేటా హబ్ పై నీతి ఆయోగ్ మాజీ సీఈవో** ప్రతిషా'త్మక గూగుల్ సంస్థ విశాఖపట్నంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా హబ్‌ను ఏర్పాటు చేస్తుండడంపై నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ హర్షం వ్యక్తం చేశారు. విశాఖలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా హబ్‌ను ఏర్పాటు చేసేలా గూగుల్‌ను ఒప్పించడం ద్వారా పెట్టుబడుల ఆకర్షణ లో తన ప్రతిభా సామర్థ్యాలను సీఎం చంద్రబాబు మరోసారి చాటుకున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. దీనిపై చంద్రబాబు స్పంది స్తూ.. గూగుల్ రాక తన ఒక్కడి ప్రతిభే కాదని రాష్ట్ర ప్రజలందరిదీ అని పేర్కొన్నారు. అంతులేని అవకాశాలను అందిపుచ్చుకోవడంలో గూగుల్ రావడం తొలి అడుగు మాత్రమేనని, మరిన్ని ఉత్తేజభరిత సమయాలు ముందున్నాయని పేర్కొన్నారు.

# మొంథా తుపాను ఎఫెక్ట్

**ఈ నెల 28న అమరావతిలో పర్యటించాల్సి ఉన్న కేంద్ర మంత్రి**

**ఒకేసారి 12 బ్యాంకుల ప్రాంతీయ కార్యాలయాలకు శంకుస్థాపన**

**అదే రోజు ఉత్తర కోస్తాలో తీరం దాటనున్న మొంథా తుపాను**

**రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలకు అధికార యంత్రాంగం హెచ్చరికలు**

**త్వరలో నిర్మల పర్యటనకు కొత్త తేదీ ఖరారు చేసే అవకాశం**

ఆంధ్రప్రదేశ్‌పై 'మొంథా' తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్ర పర్యటన వాయిదా పడింది. ముందుగా నిర?యించిన షెడ్యూల్ ప్రకారం, ఆమె ఈ నెల 28న రాజధాని అమరావతిలో పర్యటించాల్సి ఉంది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం తుపానుగా బలపడి, ఈ నెల 28వ తేదీన ఉత్తర కోస్తాంధ్రలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే కేంద్రమంత్రి పర్యటన వాయిదా వేశారు. నిర్మలా సీతారామన్ అమరావతిలో ఒకే రోజున 12 జాతీయ బ్యాంకుల ప్రాంతీయ ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. అయితే, తాజా వాతావరణ పరిస్థితుల ద ృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయడమే సరైనదని భావించారు. త్వరలోనే పర్యటనకు సంబంధించిన కొత్త తేదీని ఖరారు చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# చావుపైనా రాజకీయం

నిత్యం కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్న జగన్ రోత పత్రిక చివరకు చావుపైనా రాజకీయం చేస్తోంది. కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేటు బస్సు ఘోర ప్రమాద దురెటనను కూటమి ప్రభుత్వానికి ముడిపెడు తూ అసత్య కథనం వండివార్చింది. ద్విచక్ర వాహనదారుడు శివశంకర్ బెల్టు షాపులో మద్యం కొనుగోలు చేసి తాగడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ ఆదివారం సంచికలో అడ్డగోలు క?థనం ప్రచురించింది. జగన్ పత్రిక తీరును ఎక్సైజ్ శాఖ తప్పుబట్టింది. దీనిపై సమగ్ర విచారణ జరిపించిన ఎక్సైజ్ శాఖ అసలు అక్కడ బెల్టు షాపులే లేవని తేల్చింది. లైసెన్స్ పొందిన మద్యం షాపులో బైకర్ శివశంకర్ మద్యం కొనుగోలు చేస్తున్న వీడియోలను కూడా విడుదల చేసింది. కర్నూలు జిల్లా పెద్దటేకూరు గ్రామంలోని 'రేణుక ఎల్లమ్మ వైన్స్' అనే అధికారిక లైసెన్స్ మద్యం షాపు నుంచే మద్యం కొనుగోలు చేశాడని తెలిపింది. సీసీ కెమెరా ద ృశ్యాల్లో ఈ విషయం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంది. ప్రమాదం జరిగిన రోజు రాత్రి అదే షాపులో 7 గంటలకు, 8.25 గంటలకు వేర్వేరు సమయాల్లో మద్యం కొనుగోలు చేశాడని వివరించింది. ఆ షాపు సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా జాతీయ రహదారి నుంచి 240 మీటర్లకు పైగా దూరంలో ఎక్సైజ్ నిబంధనల ప్రకారమే ఏర్పాటైందని తెలిపింది. పైగా ఆ ప్రాంతంలో ఎక్కడా బెల్టు షాపులు లేవని స్పష్టం చేసింది. ఇలా అపోహలు కలిగించే వార్తలు ప్రచురించడం పట్ల ఎక్సైజ్ శాఖ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొంది.

**ఫేక్ ప్రచారాలకు కేరాఫ్ వైసీపీ: నజీర్** వైసీపీ పూర్తిగా ఫేక్ ప్రచారాలకు ప్రతీకగా మారిపోయిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ విమర్శించారు. కర్నూలు జిల్లాలో బస్సు ప్రమాదం జరిగి 19 మంది మ ృత్యువాతపడితే, ఈ విషాదాన్ని కూడా వైసీపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. ప్రమాదానికి కారణమైన బైకర్ శివశంకర్ బెల్టు షాపులో మద్యం కొనుగోలు చేశాడని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. శివశంకర్ ప్రభుత్వ లైసెన్స్ షాపులోనే మద్యం కొనుగోలు చేశాడని తెలిపారు. ఫేక్ ప్రచారాలకు ఆ పార్టీ కేరాఫ్ అడ్రసగా మారిందని విమర్శించారు.

# డ్రైవర్ దగ్గర అలారం ఉండాలి

ప్రైవేటు బస్సు ప్రమాదాలు చాలావరకూ మానవ తప్పిదాల వల్లే తలెత్తుతున్నాయని మాజీ ఆర్టీఏ అధికారి సీఎల్ఎన్ గాంధీ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సుదీరెకాలం అదనపు కమిషనర్‌గా సేవలు అందించిన గాంధీ శుక్రవారం వేమూరి కావేరీ ట్రావెల్స్ ప్రమాదంపై 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. బస్సు లోపల సరైన రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసుంటే ఇంతగా ప్రాణ నష్టం జరిగేది కాదన్నారు. ఏఐఎస్ 15 నియమ నిబంధనల ప్రకారం అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు ప్రయాణికులను అప్రమత్తం చేయడానికి డ్రైవర్ దగ్గర అలారమ్ బటన్ ఉండాలని చెప్పారు. అలాంటి ఏర్పాటు వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సులో ఉన్నట్లు కనబడటం లేదన్నారు. బస్సు బాడీ నిర్మాణంలోనూ అగ్ని నిరోధక పదార్థాలు వాడాలని, అలాంటి జాగ్రత్తలేవీ తీసుకోలేదని వివరించారు. ముందు భాగంలోని తలుపులు ఆటోమేటిక్‌గా తెరుచుకోవాలని, అద్దాలు పగలగొట్టడానికి ప్రతి కిటికీ దగ్గర ఒక హ్యామర్ ఉంచాలని చెప్పారు. అత్యవసర తలుపులు సులభంగా తెరుచుకునేలా చూడాలని అన్నారు. బస్సు లోపలి భాగంలో మంటలను అదుపు చేసే పరికరాలుంచాలని తెలిపారు. అవేవీ లేవు కనుకే ఈ దురెటనలో ప్రాణ నష్టం ఎక్కువ జరిగిందన్నారు. ఈ నేరంలో బస్సు యాజమాన్యం, అధికార వ్యవస్థ, అసమగ్ర చట్టం మూడూ దోషులేనని వ్యాఖ్యానించారు. ఖర్చు తగ్గించుకోవడంలో భాగంగా ప్రయాణికుల ప్రాణ రక్షణకు అవసరమైన సౌకర్యాలను బస్సు యాజమాన్యాలు ఏర్పాటు చేయడం లేదని చెప్పారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం ప్రతి స్లీపర్ బస్సులో తగినన్ని అగ్నిమాపక యంత్రాలు అమర్చాలి. అత్యవసర ద్వారం సరైన స్థానంలో ఏర్పాటు చేయాలి. ప్రమాద సమయంలో ఆటోమేటిక్‌గా తెరుచుకొనే విధంగా ముందు, వెనుక భాగాల్లో రెండు ద్వారాలు ఉండాలి.

# మొంథాను ఎదుర్కొందాం

అధికారులతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వాయుగుండం 28నాటికి తీవ్ర తుఫాన్‌గా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా, ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని, ప్రతి శాఖ, ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. తుఫాన్ నుంచి ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం సూచించారు. ఎస్ఎంఎస్ అలెర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తు హెచ్చరికలు పంపాలన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బ ృందాలు ఇప్పటికే తీర ప్రాంత జిల్లాల్లో మొహరించాయన్న సీఎం.. తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 27వేల సెల్‌ఫోన్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని చెప్పారు. విద్యుత్, టెలికం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి, పునరావాసం కల్పించాలని ఆదేశించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యాసంస్థలకు కలెక్టర్లు సెలవులు ప్రకటించాలని సూచించారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని, చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన క్రేన్లు, జేసీబీలు ప్రతి సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మరోవైపు పంట నష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ, ఆర్టీజీఎస్ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకో వాలన్నారు. తుఫాన్ రక్షణ చర్యలపై ఇప్పటికే 11సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు జాతీయ రహదారులపై వాహనాలు సిద్ధం చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, క్రేన్లు సిద్ధంగా ఉంచామని వివరించారు.

**ఉద్యానశాఖ డైరెక్టరేట్‌లో హెల్ప్‌లైన్** మొంథా తుఫాన్ నేపథ్యంలో ఉద్యాన రైతుల కోసం గుంటూరులోని డైరెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఉద్యానశాఖ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఉద్యాన తోటలకు నష్టం జరిగితే సూచనలు, సలహాల కోసం హెల్ప్‌లైన్ నంబరు 0863-2216470లో సంప్రదించాలని కోరారు. అధిక వర్షాల వల్ల పండ్ల తోటలు దెబ్బతినకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాన నీటిని తీసేసి, బూస్టర్ డోస్‌గా శాస్త్రవేత్తల సిఫారసు మేరకు ఎరువులు వేసుకోవాలని సూచించారు. గత వారంలో అధిక వర్షాల కారణంగా 21 జిల్లాల్లో 15 మండలాల్లో 23 గ్రామాల్లో 283 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు.

# కోస్తాకు తుఫాన్ల కలవరం

మే, అక్టోబరు, నవంబరు నెలల్లో బంగాళాఖాతం నుంచి తుఫాన్లు కోస్తాంధ్రపై విరుచుకుపడుతుంటాయి. గడిచిన ఐదున్నర దశాబ్దాల్లో (1971 నుంచి 2023 మధ్య) శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు సుమారు 60 తుఫాన్లు (తీవ్ర తుఫాన్లు, అసాధారణ, సూపర్ సైక్లోన్లు) తీరం దాటాయి. తుఫాన్ల ప్రభావంతో ప్రాణ, ఆస్తి నష్టం భారీగా ఉంటోంది. ప్రధానంగా రైతులు ఎక్కువ నష్టపోతుంటారు. ఉత్తర హిందూ మహాసముద్రంలోని బంగాళాఖాతం, అరేబియా సముద్రాల్లో మార్చి నుంచి జూన్, సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు రెండు సీజన్‌లలో తుఫాన్లు సంభవిస్తుంటాయి. ప్రధానంగా మే, నవంబరు నెలల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంటుందని పలు గణాంకాలు చెబుతున్నా.. గత రెండు దశాబ్దాల్లో అక్టోబరులో కూడా తీవ్ర విధ్వంసం స ృష్టించిన తుఫాన్‌లు వచ్చాయి. పర్యావరణ మార్పులతో వాతావరణం వేడిగా మారుతోంది. సముద్రాల ఉపరితల ఉషో?గ్రతలు క్రమేపీ పెరుగుతున్నాయి. ఇది తుఫాన్‌ల తీవ్రత పెంచేందుకు దోహదపడుతుంది.

**ఒక్కసారి గతాన్ని పరిశీలిస్తే..** 1971లో శ్రీకాకుళం జిల్లా బారువ, 1977లో క ృషా? జిల్లా దివిసీమ తుఫాన్‌లు/ఉప్పెన తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. 1980 నుంచి 2000 వరకు ఏడాదికో తుఫాన్ కోస్తాలో ఎక్కడో చోట తీరం దాటింది. 1990 మేలో సంభవించిన తుఫాన్ కోస్తాలోని పలు జిల్లాలను అతలాకుతలం చేసింది. 1996లో బలుసుతిప్ప తుఫాన్ కోనసీమను కకావికలం చేసింది. 1999లో రెండు, 2000 నుంచి 2005 వరకు ఆరు తుఫాన్‌లు వచ్చాయి. ఖైముక్, లైలా, జల్, నీలం, హుద్‌హుద్, తితిలీ.. ఇలా ప్రతి తుఫాన్ కారణంగా ఆస్తి నష్టం వేల కోట్లలో ఉంటోంది. 2014లో సంభవించిన హుద్‌హుద్ వల్ల రూ.21,908 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేయగా.. దీంట్లో మూడో వంతు విశాఖపట్నంలోని పరిశ్రమలకు వాటిల్లింది.

**వాతావరణ మార్పులతో..** బంగాళాఖాతం ఇప్పటికే వేడెక్కి ఉందని, దీనికితోడు వాతావరణ మార్పుల ప్రభావంతో ప్రస్తుత మొంథా తుఫాన్ మరింత బలంగా మారుతుందని ఏయూ వాతావరణ విభాగం విశ్రాంత ఆచార్యుడు భానుకుమార్ పేర్కొన్నారు. అక్టోబరులో ఒడిశా నుంచి కాకినాడ వరకు, నవంబరులో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఎక్కువగా తుఫాన్‌లు తీరం దాటుతుంటాయన్నారు. ఇటీవల కాలంలో బంగాళాఖాతంలో తుఫాన్‌ల తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున దాని ప్రభావం కోస్తాపై అంతే ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. సైబీరియా నుంచి వచ్చే ఈశాన్య గాలులు అక్టోబరు, నవంబరు నెలల్లో వచ్చిన తుఫాన్‌లపై ప్రభావం చూపుతాయన్నారు. ఈ సీజన్‌లో వచ్చే తుఫాన్‌లకు కుడి/ఈశాన్యం వైపు ఎక్కువగా వర్షాలు కురుస్తుంటాయని, అందువల్ల కాకినాడ పరిసరాల్లో తీరం దాటనున్న తుఫాన్‌కు కుడి/ఈశాన్యంగా ఉండే ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భానుకుమార్ విశ్లేషించారు.

# లక్కు ఎవరిదో..

దరఖాస్తుల స్వీకరణ సమయంలోనే దరఖాస్తుదారులందరికి ఎంట్రీపాస్‌లను జారీ చేశారు. ఎంట్రీ పాస్‌తోపాటు గుర్తింపుకార్డు ఉన్నవారినే ఆడిటోరియంలోకి అనుమతిస్తారు. ఆడిటోరియంలో ఏర్పాట్లను జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి శ్రీనివాసరావు, ఎక్సైజ్ సీఐలు ఆదివారం పరిశీలించారు. లాటరీ విధానం ద్వారా ఎంపికైన లైసెన్స్‌దారులు మొదటి వాయిదా ఎక్సైజ్ టాక్స్ (ఆరో వంతుఫీజు)ను చెల్లించేందుకు ఆడిటోరియంలోనే ప్రత్యేకంగా బ్యాంక్ క్యాష్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. నగదుతోపాటు డీడీ, చాలన్ల రూపంలో మొదటి విడత ఎక్సైజ్ టాక్స్ చెల్లించేందుకు సోమ, మంగళవారం వరకు గడువు విధించారు. సెల్‌ఫోన్లను లోపలికి అనుమతించరు. దరఖాస్తుదారులు ఉదయం 9 గంటల వరకు ఆడిటోరియం వద్దకు చేరుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సూచించారు.

మొదట 10 దుకాణాల దరఖాస్తుదారులను ఆడిటోరియంలోకి అనుమతిస్తామని, ఆ షాపుల లాటరీ ప్రక్రియ పూర్తి అయిన తరువాత వైన్‌షాపు గెజిట్ నంబరు ప్రకారం వరుసక్రమంలో ఆయా షాపులకు లైసెన్సీల ఎంపిక ప్రక్రియను కొనసాగిస్తామన్నారు. ఆడిటోరియం బయటకు దరఖాస్తుదారులు కూర్చేనేందుకు కుర్చీలు, తాగునీటి వసతులను ఏర్పాటు చేశారు. ఆడిటోరియం వద్ద పటిష్టమైన బందోబస్తుతోపాటు ఫైర్ ఇంజన్, అంబులెన్స్‌లను కూడా ఏర్పాటు చేశారు. జిల్లాలో 94 వైన్‌షాపులకు రికార్డుస్థాయిలో 2,730 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ లెక్కన ఒక్కో వైన్‌షాపు లైసెన్స్ కోసం సరాసరిగా 29 మంది వరకు పోటీపడ్డారు. నూతనంగా వైన్‌షాపుల లైసెన్స్‌లు పొందనున్న మద్యం వ్యాపారులు 2025 డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30వ తేదీ వరకు రెండేళ్లపాటు షాపులను నిర్వహించుకోవచ్చు.

**దరఖాస్తుల ద్వారా రూ. 81.9 కోట్ల ఆదాయం**

జిల్లాలో 94 వైన్‌షాపులకు నోటిఫికేషన్ జారీకాగా 4,040 దరఖాస్తులు రాగా అప్పుడు 2 లక్షల ఫీజు రూపంలో 80 కోట్ల 80 లక్షల రూపాయలు దరఖాస్తుల రూపంలో ఎక్సైజ్‌శాఖకు ఆదాయం సమకూరింది. ప్రస్తుతం 2025-27 సంవత్సర కాలానికి 2,730 దరఖాస్తులు మాత్రమే రావటం గమనార్హం. ఇప్పుడు దరఖాస్తుఫీజు 3 లక్షలకు పెంచడంతో 81.9 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. గతంతో పోల్చితే దరఖాస్తులు తగ్గినప్పటికీ ఆదాయం 1.1 కోట్ల రూపాయలు పెరిగింది.

**అత్యధికంగా గెజిట్ నంబర్ 37 షాపుకు దరఖాస్తులు**

జిల్లాలోని గంగాధరలోని గెజిట్ నెంబరు 37 షాపు లైసెన్స్ కోసం అత్యధికంగా 47 మంది దరఖాస్తు చేసుకున్నారు.

ఈ షాపు లైసెన్స్ ఫీజు (ఎక్సైజ్ టాక్స్) ఏడాదికి 55 లక్షల రూపాయలుకాగా రెండు సంవత్సరాలకు కలిపి 1.1 కోట్ల రూపాయలు ఉంటుంది. ఈ వైన్‌షాపునకు వచ్చిన దరఖాస్తుల రూపంలోనే 1.41 కోట్ల రూపాయల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరింది. ఇలా జిల్లాలోని పలు వైన్‌షాపులకు వచ్చిన దరఖాస్తుల రూపంలో ఆదాయం ఆయా వైన్‌షాపుల లైసెన్స్‌ఫీజుకంటే అధికంగా, సమానంగా ఉండడం విశేషం.

# హైదరాబాద్ విజయవాడ స్మార్ట్ రోడ్డు

హైదరాబాద్-విజయవాడ (ఎన్‌హెచ్-65) జాతీయ రహదారి ఇకపై హై సెక్యూరిటీ హైవేగా మారనుంది. దారి పొడవునా ఎక్కడ ఏం జరిగిందన్నది స్పష్టంగా తెలిసేలా డిజిటల్, స్మార్ట్ రోడ్డుగా రూపుదిద్దుకోనుంది. సోలార్ వీధి దీపాలు, రహ దారి పక్కన భద్రతా బారికేడ్లు, వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రత్యేక ఏర్పాట్లు, రోడ్డు మధ్యలో మొక్కలతోపాటు వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలకు ఊతమిచ్చేలా ఈ రోడ్డు త్వరలో అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం నాలుగు వరుసలతో ఉన్న ఈ రహదారిని తెలంగాణ పరిధిలోని మల్కాపూర్ వద్ద ఉన్న అందోల్ మైసమ్మ ఆలయం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ పట్టణంలో ఉన్న కనకదుర్గమ్మ గుడి వరకు 231.32 కిలోమీటర్ల మేర 6 వరుసలుగా విస్తరించనున్నారు. ఈ విస్తరణ పనులకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనను పూర్తిచేసేలా చర్యలు ముమ్మరమయ్యాయి. ఇప్పటికే ప్రాథమికంగా తయారైన డీపీఆర్ కాపీ 'ఆంధ్రజ్యోతి'కి లభించింది. దాని ప్రకారం.. హైదరాబాద్-విజయవాడ రోడ్డు విస్తరణ కోసం దాదాపు రూ.10,391.53 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని అంచనా వేశారు. వీటిలో నిర్మాణ వ్యయం రూ.6,775.47 కోట్లు, వివిధ అవసరాలకు మరో రూ.3,616.06 కోట్లు కావాల్సి ఉందని తేల్చారు.

**భద్రతే ప్రామాణికంగా..** హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలతో ఉంది. ట్రాఫిక్ పెరగడం, విజయవాడ వెళ్లేందుకు ఈ రోడ్డే కీలకం కావడంతో దీని విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విస్తరణతోపాటు రోడ్డును భద్రతా పరంగానూ పటిష'ం చేయాలని నిర?యించింది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా ఉన్న పలు జాతీయ రహదారులను డిజిటల్, స్మార్ట్ హైవేలుగా మార్చేలా చర్యలు చేపట్టిన కేంద్రం.. తెలంగాణ పరిధిలోనూ పలు కీలక రహదారులను డిజిటల్, స్మార్ట్ రోడ్లుగా మార్చనుంది. ఇందులో భాగంగానే హైదరాబాద్-విజయవాడ హైవేను కూడా పూర్తిస్థాయిలో స్మార్ట్ రోడ్డుగా మార్చాలని నిర?యించింది. రహదారిపై అత్యంత అధునాతనమెన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతోపాటు వాటిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అనుసంధానిస్తారు. ఏఐతో అనుసంధానమై ఉన్న కెమెరా వ్యవస్థను రాష్ట్ర పోలీసు, రవాణా శాఖకు అనుసం?ధానం చేస్తారు. ఫలితంగా రహదారిపై నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపిన వివరాలు తెలియడంతోపాటు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయనేది కూడా తెలిసిపోతుంది. దాంతో రోడ్డుపై వెళ్తున్న ప్రతీ వాహనం వివరాలు తెలియడంతోపాటు ప్రమాదాల నియంత్రణకు ఇది ఉపయోగపడనుంది. ఈ విధానంలో రహదారిపై 360 డిగ్రీల కోణంలో పనిచేసే అత్యాధునిక సీసీ కెమెరాలను ప్రతి కిలోమీటర్‌కు (రెండు వైపులా) ఒకటి చొప్పున 231 కెమెరాలను అమర్చుతారు. ఇవి అత్యంత శక్తిమంతంగా ఉండడంతోపాటు 24 గంటలూ రోడ్లపై నిఘా ఉంచుతాయి. వీటి పర్యవేక్షణకు ప్రత్యేక మానిటరింగ్ కేంద్రాలను హైవే పైనే ఒకటి, రెండు చోట్ల ఏర్పాటుచేస్తారు.

**కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వివరాలు..** రహదారిపై ఎక్కడైనా ప్రమాదం జరిగితే.. వెంటనే కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు లొకేషన్‌తోపాటు కిలోమీటర్ నంబర్‌తో కూడిన అన్ని వివరాలను సీసీ కెమెరాలు వీడియోతో సహా పంపుతాయి. స్పీడ్ డిటెక్షన్, రాంగ్ రూట్, ప్రమాదాల వీడియోను చిత్రీకరించడంతోపాటు పలు రకాల సేవలను వీటి ద్వారా అందించనున్నారు. ఫలితంగా రహదారి అత్యంత భద్రతగా ఉండడంతోపాటు ప్రమాదాలు తగ్గేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు రహదారికి ఇరువైపులా అతివేగంతో వెళ్లే వాహనాలు అదుపుతప్పినా రోడ్డుపైనుంచి కిందికి పడిపోకుండా ఉండేలా బారికేడ్లు (ఆర్‌సీసీ క్రాస్ బ్యారియర్స్, మెటల్ బీమ్స్, క్రాష్ బ్యారియర్స్) ఏర్పాటు చేయనున్నారు. దారిలో సోలార్ వీధిదీపాలను కూడా అమర్చనున్నారు. అలాగే వర్షపునీటిని ఒడిసి పట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. ఒక్కసారి రోడ్డు పనులు పూర్తయ్యాక మళ్లీ ఏ ఇతర అవసరాల కోసం రోడ్డును తవ్వకుండా ఉండేలా మంచినీటి సరఫరా, బోరు లైన్లు, హ్యాండ్ పంప్స్, గ్యాస్ పైపులైన్లు, ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్లు, హైటెన్షన్ విద్యుత్ లైన్లను అవసరమైన చోట ఏర్పాటు చేస్తున్నారు. ఇక ప్రమాదాలు జరుగుతున్నట్టు గుర్తించిన 38 చోట్ల ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేస్తుండగా, మరో 17 బ్లాక్‌స్పాట్‌ల వద్ద కూడా రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్‌పాసలు సహా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం మొదటి దశలో భాగంగా హైదరాబాద్-నాగపూర్ మార్గం (ఎన్.హెచ్-44)లో స్మార్ట్ హైవే విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు.

**వాణిజ్య కార్యకలాపాలకు ఊతంగా..** వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలకు ఊతమిచ్చేలా హైదరాబాద్- విజయవాడ రహదారిని తీర్చిదిద్దనున్నారు. ఇతర జాతీయ, రాష్ట్ర రహదారులతోపాటు, పలు ఇండస్ట్రియల్ కారిడార్లు, పలు వ్యాపార కేంద్రాలకు దీనిని అనుసంధానం చేయనున్నారు. దీని ప్రకారం తెలంగాణ నుంచి ఏపీ వరకు కలిపి మార్గం మధ్యలో నుంచి ఇతర రహదారులు, ప్రాంతాల్లో ఉన్న దాదాపు 50 ఇండస్ట్రియల్ పార్కులకు ఈ రహదారి అనుసంధానం కానుంది. అలాగే 20 ఎకనామిక్ నోడ్స్, 4 నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఐసీడీసీ)లకు, రెండు చోట్ల ఉన్న టెక్స్‌టైల్ క్లస్టర్‌లకు, రెండు మేజర్ రైల్వేస్టేషన్లు, రెండు విమానాశ్రయాలకు రహదారి అనుసంధానంగా ఉండనుంది. తద్వారా వ్యాపార లావాదేవీలు, రవాణా రంగం మరింత బలోపేతమవుతుందని అంచనా వేస్తున్నారు. రహదారి అందుబాటులోకి వచ్చిన తరువాత నుంచి ప్రతిరోజూ లక్షల మందికి వివిధ రంగాలు, పలు రూపాల్లో లబ్ధి చేకూరుతుందని డీపీఆర్‌లో పేర్కొన్నారు. అంతేకాకుండా హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లేందుకు ప్రయాణ సమయం కూడా తగ్గనుంది. ప్రస్తుతం ఈ రోడ్డుపై రోజుకు 43,742 వాహనాలు తిరుగుతుండగా.. ఇవి 2035నాటికి 71,251కు చేరుతాయని, అలాగే 2048 నాటికి దాదాపు 1,71,251కి పెరుగుతాయనే అంచనాలు ఉన్నాయి. రహదారి విస్తరణ పనులను వచ్చే ఏడాది ఏప్రిల్, మేలో ప్రారంభించే అవకాశాలున్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# తుఫాను ముప్పు

బంగాళాఖాతంలో మొంథా తుఫాన్ అలజడి స ృష్టిస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలోని వాయుగుండం పశ్చిమ వాయవ్యంగా పయనించే క్రమంలో మరింత బలపడి ఆదివారం ఉదయానికి తీవ్ర వాయుగుండంగా మారింది. అనంతరం ఆదివారం రాత్రికి ఇది తుఫానుగా మారినట్టు అమెరికాకు చెందిన వాతావరణ సంస్థ జేటీడబ్ల్యూసీ(జాయింట్ టైఫూన్ వార్నింగ్ సెంటర్) ప్రకటించింది. అయితే, భారత వాతావరణ శాఖ(ఐఎండీ) ఆదివారం అర్ధరాత్రి వరకు ఈ విషయాన్ని నిర్ధారించలేదు. ఈ తుఫానుకు థాయ్‌లాండ్ దేశం సూచించిన 'మొంథా' అని పేరు పెట్టారు. ప్రస్తుతం ఇది చెన్నైకి 720 కి.మీ. తూర్పు ఆగ్నేయంగా, విశాఖపట్నానికి 790 కి.మీ. దక్షిణ ఆగ్నేయంగా, కాకినాడకు 780 కి.మీ. ఆగ్నేయంగా కేంద్రీక ృతమై ఉంది. గంటకు ఆరు నుంచి 10 కిలోమీటర్ల వేగంతో కోస్తాంధ్ర వైపు వస్తోంది. మంగళవారం ఉదయానికి తీవ్ర తుఫాన్‌గా బలపడి కోస్తాంధ్రకు దగ్గరగా రానున్నది. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో కుంభవ ృష్టిగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం- కళింగపట్నం మధ్య కాకినాడ వద్ద (ఒక అంచనా మేరకు కాకినాడ-తుని మధ్య) తీరం దాటుతుందని ఐఎండీ తెలిపింది. అయితే తీవ్రతుఫాన్ విశాఖపట్నం-కాకినాడ మధ్య తీరందాటే అవకాశం ఉందని కొందరు వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

మంగళవారం ఉదయం కోస్తాలో తీరం వెంబడి గంటకు 60 నుంచి 70 కి.మీ. వేగంతో గాలులు వీయనున్నాయి. మధ్యాహ్నం తర్వాత గాలుల వేగం పెరిగి, తుఫాన్ తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కి.మీ., అప్పుడప్పుడు 110 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయి.భారీ నుంచి అతిభారీగా, అక్కడక్కడ కుంభవ ృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో సోమవారం నుంచి పలు జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ ప్రకటించింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉంది. బుధవారం వరకు మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని, ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే తీరానికి రావాలని హెచ్చరించింది. కోస్తాలో విశాఖపట్నం నుంచి క ృష?పట్నం వరకు అన్ని ఓడరేవుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికను ఎగురవేశారు.

నంది పత్రిక

సోమవారం 27 -10 -2025

# బేసిక్ లైఫ్ సపోర్ట్ లేదా ప్రాథమిక జీవ మద్దతు పై అవగాహన (బీఎల్ఎస్)



-డాక్టర్. ఎ అరుణ కుమారి
ఎంబీబీఎస్ డి జి ఓ ఎఫ్ఏజీఈ
ఇన్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్ గోల్డ్ మెడల్
నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నంద్యాల

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27. (నంది పత్రిక ): ఇది ప్రతి ఒక్కరు తెలుసుకొని ఉండవలసిన విషయము. ఈ ప్రాథమిక జీవ మద్దతు

**ఎవరికి చేయాలి ?** 1)ఎవరైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడినప్పుడు 2)లేదా వాళ్ళ శ్వాసనాల్లో మూసుకుపోవడం జరిగితే 3)లేదా గుండెపోటు




సంభవించినప్పుడు ఈ ప్రాథమిక జీవం మద్దతు చర్య ఎంతో సహాయం చేస్తుందని డాక్టర్. ఎ అరుణ కుమారి అన్నారు. మొదట ఎవరైనా అచేతన పరిస్థితుల్లో కనపడినప్పుడు చుట్టూ ఉన్న ఏ) పరిసరాలని గమనించాలి. స్పృహలో లేని వారికి మరియు సహాయం చేస్తున్నవారికి ఇద్దరికి కూడా పరిసరాలన్నీ భద్రంగా ఉన్నాయా లేదా అనేది చెక్ చేసుకోవాలి. సాధారణంగా షార్ట్ సర్క్యూట్ అయినప్పుడు లేదంటే కరెంట్ షాక్ కొట్టినప్పుడు మనము ఇది చూడవలసి ఉంటుంది . బి)ఇబ్బంది లేదు అనుకున్నప్పుడు సహాయం చేసేవారు ఎవరైతే ఇబ్బంది పడుతున్నారో వారి దగ్గరికి వెళ్లి వాళ్ళని హలో అని పలకరించాలి, పేరు పెట్టి పిలవాలి . సి).వారి నుండి రెస్పాన్స్ లేని పక్షంలో 108 అంబులెన్స్ కి ఫోన్ చేయవలసి ఉంటుంది. .డి)ఆ తర్వాత వారు గాలి తీసుకుంటున్నారా లేదా అనేది గమనించాలి. తల ఎత్తి వారి వైపు గమనించాలి ఛాతి పైకి కిందకి ఆడుతుందా లేదా అని, నోటి దగ్గర చెవిపెట్టి శబ్దం వస్తుందా లేదా అని గమనించాలి, ఛాతి మీద చేయి ఆంచి ఛాతి పైకి కిందకి కదులుతుందా లేదా అనేది గమనించాలి. గాలి తీసుకోవడంలో ఇబ్బంది ఉన్న గాని , మూలుగుతున్న గాని, ఫిట్స్ లాగా కాళ్లు చేతులు కొట్టుకుంటున్న కానీ , దాన్ని మనము కార్డియాక్ అరెస్ట్ లేదా గుండెపోటుగా గమనించాలి.నోరు తెరిచి చూసినప్పుడు శ్వాసనాల మూసుకుపోవడం జరిగిందా అని గమనించాలి. అర్థం చేసుకొని బిఎల్ఎస్ ని మొదలు పెట్టవలసి ఉంటుంది. ఈ ప్రాథమిక జీవ




మద్దతు చర్య మొదలుపెట్టినప్పుడు స్పృహలో లేని వారిని చక్కగా/ వెలికిల చక్కగా పడుకోబెట్టవలసి ఉంటుంది ఎఫ్ )చేతి మీద చేయి వేసి వారి గుండెను స్టెర్నం దగ్గర ఐదు నుంచి 6 సెంటీమీటర్లు లోపలికి వెళ్లినట్టు గట్టిగా నొక్కవలసి ఉంటుంది. కనీసము 100 సార్లు నిమిషంలో చేయవలసి ఉంటుంది చేతనైన వారు ప్రతి 30 చెస్ట్ కంప్రెషన్స్ కి రెండు సార్లు రెండు సార్లు నోటిలో బలంగా గాలి ఊదవలసి ఉంటుంది.జి) ఎప్పటిదాకా ఈ సి పి ఆర్ కంటిన్యూ చేయాలి ? పేషంటు దగిన /గాలి తీసుకోవడం మొదలుపెట్టినప్పుడు దీన్ని మనం ఆపవచ్చు లేదంటే అంబులెన్స్ సహాయం అందేంత వరకు మనము ఇది చేస్తూ ఉండాలి. ఒకవేళ పేషంట్ దగ్గడం గాని గాలి తీసుకోవడం గానీ జరిగితే రోగిని ఎడమ చేతి వైపు చేతి వైపు తిప్పి పడుకోబెట్టాలి. దీనివల్ల అది పొట్టలోని ఆహార పదార్థాలు ఊపిరితిత్తుల్లోకి పోకుండా ఉంటాయి.

# అరుణచలం క్షేత్ర దర్శన యాత్ర



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27. (నంది పత్రిక ): ప్రతి నెల పౌర్ణమి రోజులలో అరుణాచలం కి సూపర్ లగ్జరీ (2o2) స్పెషల్ బస్సు నడుపబడుచున్నాము. నవంబర్ నెలలో కూడా అనగా 04.11.25 వ తేదిన ఉదయం 07:00 గం., అరుణాచలం కు బస్సు నడపడం జరుగుతుంది. అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడినది . రానుపోను చార్జి రిజర్వేషన్ తో కలిపి 1750 రూపాయలు అగును నని డిపో మేనేజర్ మాధవి లత తెలిపారు.పంచారామాల క్షేత్రదర్శిని పరమేశ్వరునికి ప్రీతిపాత్రమైన పరమ పవిత్రమైన కార్తీక మాసంలో పంచారామం దర్శనం కై ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ క్రింద తెలుపబడిన 5 ప్రముఖ శైవ క్షేత్రాలను సందర్శించుటకు గాను శివ భక్తుల సౌకర్యార్థం ఎ.పి.యస్.ఆర్.టి.సి. నంద్యాల వారు నవంబర్ నెల 01,04,07,08,15 వ తేదీలలో ప్రత్యేక బస్సులు నడుపుచున్నారు.అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడినది . రానుపోను చార్జి రిజర్వేషన్ తో కలిపి 2500 రూపాయలు అగును.

**దర్శించుకొను శైవ క్షేత్రాలు** 1. అమరావతిలోని అమరారామ 2. భీమవరంలోని సోమేశ్వరామం 3. పాలకొల్లులోని క్షీరారామం 4. ద్రాక్షారామంలోని భీమేశ్వరామం 5. సామర్లకోటలోని కొమరరారామం.

**వివరాలకు సంప్రదించండి :** రిజర్వేషన్ కౌంటర్: 8096599000 అసిస్టెంట్ మేనేజర్ : 9505065651 డిపో మేనేజర్: 9959225800 ఒక సమూహంగా 35 మంది వస్తే బస్సు పంపబడును. ధార్మిక సంస్థలు ఆధ్యాత్మిక సంస్థలు తదితరులు ఒక గ్రూపుగా వస్తే పైన తెలుపబడిన ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది.నంద్యాల పట్టణ మరియు చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగపరుచుకోవలసిందిగా డిపో మేనేజర్ మాధవి లత తెలుపటం అయినది.

# త్వరలో లబ్ధిదారులకు 976 గృహాల కేటాయింపు

**టిడ్కోలో సకల సదుపాయాల కల్పనకు చర్యలు**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**



కర్నూలు నంది పత్రిక.... నగర శివారు జగన్నాథగట్టు వద్ద ఉన్న ఎన్టీఆర్ కాలనీలో 976 మంది టిడ్కో లబ్ధిదారులకు త్వరలో గృహాలను కేటాయించేందుకు చర్యలు వేగవంతం చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, పి.నారాయణ సమీక్షలో తీసుకున్న నిర?యాలను పక్కా ప్రణాళికతో అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం టిడ్కో గృహాల్లో పెయింటింగ్, కార్పెంట్రీ, ప్లంబింగ్ వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీరు, విద్యుత్ దీపాలు, రేషన్, పెన్షన్ వంటి ప్రాథమిక సదుపాయాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని, అదనంగా పోలీస్ ఔట్ పోస్ట్, అర్బన్ హెల్త్ సెంటర్, అంగన్వాడీ కేంద్రం వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లబ్ధిదారులు త్వరితగతిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకుని తమ ఇళ్లలోకి ప్రవేశించవలసిందిగా కమిషనర్ సూచించారు.

# రాయలసీమ ఆత్మగౌరవానికి భంగం కలిగించవద్దు... శ్రీ శైలం నంద్యాల జిల్లాలోనే కొనసాగాలి

**-రాయలసీమ ప్రాణాధారం**
**శ్రీశైలం..ప్రజల విశ్వాసాన్ని కాపాడండి**
**-ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి**

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 . (నంది పత్రిక ):శ్రీశైలం రాయలసీమకు ఆధ్యాత్మికంగా, ప్రకృతి పరంగా, విజ్ఞానశాస్త్ర పరంగా అత్యంత ప్రాధాన్యమైన ప్రదేశం అని బొజ్జా పేర్కొన్నారు. 12 జ్యోతిర్లింగాలలో ఒకరైన శ్రీశైలం మల్లికార్జునుడు మరియు 18 మహాశక్తి పీఠాలలో ఒకరైన భ్రమరాంబికాదేవి ఒకే సన్నిధిలో వెలసిన ఏకైక క్షేత్రం శ్రీశైలం పుణ్యక్షేత్రం అని ఆయన వివరించారు. ఆధ్యాత్మిక వికాసానికే కాకుండా, మానసిక ఉల్లాసాన్నిచ్చే ప్రకృతి సంపదలతో రాయలసీమకు శ్రీశైలం ఆధ్యాత్మిక, ధ్యాన, మానసికానంద కేంద్రంగా విరాజిల్లుతుందని తెలిపారు. ఇదే ప్రాంతంలో, కృష్ణమ్మ ప్రవాహాన్ని నియంత్రించి రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చడానికి, పంటలను పండించడానికి శాస్త్ర విజ్ఞానంతో రూపుదిద్దుకున్న శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం గురించి ఆయన వివరించారు. 60 వేల ఎకరాల భూమిని రాయలసీమ ప్రజలు త్యాగంతో నిర్మించారన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇటీవలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు శ్రీశైలం దర్శనానికి విచ్చేసి క్షేత్ర ప్రాధాన్యాన్ని, ఆధ్యాత్మిక క్షేత్రాలున్న రాయలసీమ ఖ్యాతిని ప్రస్తావించిన విషయం ఆయన గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో శ్రీశైలం క్షేత్రాన్ని కొత్తగా ఏర్పాటుచేస్తున్న మార్కాపూర్ జిల్లాలో కలుపుతారన్న వదంతులు రాయలసీమ ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది రాయలసీమ గౌరవానికి, అభివృద్ధి అవకాశాలకు పెద్ద దెబ్బ అవుతుందని ఆందోళన వ్యక్తపరిచారు. రాయలసీమకు గర్వకారణమైన శ్రీశైలం ప్రాంతాన్ని రాయలసీమ ప్రజల మనోభావాలకు దూరం చేసే ఏ ప్రయత్నమైనా రాయలసీమ ప్రజలు ఎదురిస్తారని ఆయన పేర్కొన్నారు.ఇది అత్యంత సున్నితమైన అంశం. ప్రజల భావోద్వేగాలకు ముడిపడిన ఈ అంశంపై వస్తున్న వదంతులను ప్రభుత్వం తక్షణమే ఖండించి అధికారిక ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ ఆధ్యాత్మిక కేంద్రాల ప్రాముఖ్యతను తగ్గించే ప్రయత్నం చేసిన గత పాలకుల దైవ మహత్యంతో ఇబ్బందులు పడిన విషయం ప్రస్తుత పాలకులు మరిచిపోవద్దని ఆయన హెచ్చరించారు. గతంలో నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంలో ఉన్న గిద్దలూరు అసెంబ్లీ



నియోజకవర్గానికి రాయలసీమతో సహజ సంబంధాలు ఉన్నాయి. అనేక మంది గిద్దలూరు ప్రాంత వాసులు నంద్యాలలో ఉపాధ్యాయులుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. వారందరినీ మేము అన్నదమ్ములుగా భావించి ఆదరిస్తున్నాం. ఈ సంబంధాన్ని మరింత బలంగా కొనసాగించడానికి గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని నంద్యాల జిల్లాలో కలపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.రాయలసీమ ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని అత్యంత బాధ్యతగా తీసుకొని, శ్రీశైలం రాయలసీమలోనే నంద్యాల జిల్లా పరిపాలనా పరిధిలోనే కొనసాగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రేపు 27వ తేదీ సోమవారం జరగవలసిన పిజిఆర్ఎస్ రద్దు..

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 26 నంది పత్రిక అక్టోబర్ 27వ తేదీన సోమవారం కలెక్టరేట్లో జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్) కార్యక్రమాన్ని మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మండల్, డివిజన్, జిల్లా స్థాయిలో రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు విషయం గమనించుకొని ఎవరూ కూడా అర్జీలు తీసుకొని మండల్, డివిజన్, కలెక్టరేట్ కార్యాలయాలకు రావద్దని, సహకరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# “మొంథా” తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉండండి..

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ బి బి అదితి సింగ్**
**విపత్తు నేపథ్యం లో ఈ నెల 27,28 వ తేదిలలో జిల్లాలో భారీ వర్షాలు-అధికారులు అప్రమత్తం**
**లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించండి**
**పునరావాస కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయండి..**
**కంట్రోల్ రూమ్ లు 24x7 పనిచేస్తూ..షిఫ్ట్ ల వారీ గా విధులు నిర్వహిస్తూ అప్రమత్తం గా ఉండండి .**



వైఎస్సార్ కడప,చీఫ్ బ్యూరో అక్టోబర్ 26 :నంది పత్రిక “మొంథా”తుఫాన్ విపత్తు నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 27,28 వ తేదీలలోభారీ వర్షాలు కురువనున్నాయని తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. “మొంథా”తుఫాన్ ను ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండలఅధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... “మొంథా” తుఫాన్ ప్రభావం జిల్లాకు కూడా తగిలే ప్రభావం ఉన్నందున.. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నదన్నారు. ఈనెల 27, 28వ తేదీలలో రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు నేపథ్యంలో సమర్థవంతంగా విపత్తు నుఎదుర్కొనేందుకు వివిధ శాఖల వారీ గారూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా పని చేయాలన్నారు..“మొంథా” తుఫాన్ ప్రభావం వల్ల జిల్లా లో ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయి లోని అధికారులను సమన్వయం చేసుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టే విషయంలో ఆర్డీఓ పూర్తి స్థాయి లో పర్యవేక్షించాలన్నారు.గుర్తించిన పునవాస కేంద్రాలలో మౌలిక వసతులు, త్రాగు నీరు,ఆహార సరఫరా, విద్యుత్,వైద్య సేవలు అందించాలన్నారు. ప్రమాదకర స్థాయిలో వాగులు,వంకలు పొంగే ప్రాంతాల వైపు ప్రజలు వెళ్ల కుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ఎఫెక్ట్ ఏరియాలలో ఉన్న ప్రెగ్నెంట్ మహిళలు, హెల్త్ సమస్యలు ఉన్న వృద్ధులను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు.వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉండాలన్నారు. ఈ విపత్తు నేపథ్యం లో పూర్తి స్థాయి లో జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం గా ఉంటూ..జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి,సిబ్బంది సమిష్టి కృషితో పనిచేస్తూ...ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

భారీ వర్షాల వలన అన్ని గ్రామాల్లో మంచినీరు, పారిశుధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వాగులు, వంకలు ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంటలను కాపాడుకునే చర్యలతో పాటు.. చేతికందిన పంట దాన్యాన్ని గోడౌన్లలో భద్రపరుచుకోవాలన్నారు. పశుసంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఆయా మండల తహశీల్దార్లు, ఎంపీడీవోలు లతో పాటు.. సంబంధిత శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందిని తుఫాను సహాయక చర్యలకు సిద్ధం గా ఉండాలన్నారు. పీఆర్, ఆర్ %o% బి, గ్రామీణ నీటి పారుదల శాఖ, ట్రాన్స్కో, రెవిన్యూ, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

అత్యవసర సహాయ చర్యలను అందించేందుకు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24x 7 పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడమైనదన్నారు.

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 – 246344 ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 – 295990 ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762 ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849 ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 8919134718 ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,మండల స్పెషల్ అధికారులు, తహశీల్దారులు కమిషనర్లు, కలెక్టరేట్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎపి.రైతు సంఘంమండల కమిటీ సమావేశం.



బేతంచెర్ల అక్టోబర్ 26 ( నంది పత్రిక ). బేతంచెర్ల పట్టణంలోని సీఐటీయు కార్యాలయంలో ఎపి రైతుసంఘం మండల సమావేశం ఆదివారం నాడు జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు హాజరయ్యారు. ఎపి రైతుసంఘం బేతంచెర్ల మండల కమిటీ అధ్యక్షులుగా సి.మద్దిలేటి స్వామిని మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు మండల కార్యదర్శి పి.రామ మోహన్ లు మాట్లాడుతూ, గత గురువారం మొక్క జొన్న రైతుల సమస్యలపై, ఎపి.రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో,వివిధ గ్రామాల మొక్క జొన్న పంట రైతులను కలుపుకొని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ కు మొక్కజొన్న రైతుల సమస్యలతో కూడిన వినతిపత్రంను సమర్పించారు. ఇందుకు ప్రభుత్వం స్పందించి, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తా మని, మొక్క జొన్న రైతులు, రైతు సేవా కేంద్రాలలో ఈకెవైసీ నమోదు చేసుకోవాలని తెలిపారు. కనుక మొక్క జొన్న రైతులు తక్కువ ధరకు అమ్ముకోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని వారు తెలిపారు. మొక్క జొన్న దాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందుకు, ఎపి. రైతు సంఘం( ఏఐకెఎస్) కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్.నాగేశ్వర రావు, సి.శ్రీనివాసులు, నాగేంద్ర ప్రసాద్,నాగరాజు, మద్దయ్య, నాగేంద్రా రెడ్డి. నాగ మద్దయ్య తది తర రైతులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**



కర్నూలు నంది పత్రిక....కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# పిల్లలు పక్క తడుపుతున్నారా

**ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**
**ఐదేళ్ల వయసు వరకు అది సాధారణమే**
**ఆ తర్వాతా కొనసాగితే వైద్యులకు చూపించాలి**
**ఏఐఎన్‌యూ వైద్యుల సూచనలు**

హైదరాబాద్,నంది పత్రిక.... చిన్నపిల్లలు నిద్రపోయేటప్పుడు పక్క తడపడం.. అంటే నిద్రలోనే మూత్రవిసర్జన చేయడం మనం తరచు చూస్తుంటాం. ఐదేళ్ల వయసు వచ్చేవరకు అలా చేయడం సర్వసాధారణమేనని వైద్యులు చెబుతున్నారు. అయితే కొద్దిమందిలో మాత్రం ఏడు సంవత్సరాలు దాటినా కూడా అది కొనసాగుతుందని.. అలాంటి సందరాల్లోనే వైద్యుల వద్దకు వెళ్లాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. ఈ విషయం గురించి నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)కు చెందిన కన్సల్టెంట్ పీడియాట్రిక్, ట్రాన్సిషనల్ యూరాలజిస్ట్ డాక్టర్ అశ్విన్ శేఖర్ సమగ్ర వివరాలు తెలిపారు. పక్క తడపడం రెండు రకాలుగా ఉంటుంది. అది.. ప్రైమరీ, సెకండరీ. ప్రైమరీ అంటే పుట్టినప్పటి నుంచి దాదాపు చాలాసార్లు రాత్రిపూట మూత్రవిసర్జన చేస్తుంటారు. అదే సెకండరీలో అయితే రాత్రిపూట బ్లాడర్ నియంత్రణ ఎలాగో తెలిసిన కనీసం ఆరు నెలల తర్వాత కూడా పక్క తడుపుతారు. సాధారణంగా ఐదారేళ్ల వయసు వచ్చేవరకు పక్క తడపడం అనేది మామూలే. నిజానికి ఐదేళ్ల లోపు పిల్లల్లో 20% మంది ఇలా చేస్తారు. పదేళ్ల వయసులో ఉన్నవారిలో 3% మంది, 18 ఏళ్ల వయసువారిలో 1% మంది కూడా పక్కలు తడుపుతారు. ఇలా తడిపే అలవాటు అబ్బాయిల్లో ఎక్కువ. ప్రతియేటా 15% మంది పిల్లలు దీన్నుంచి బయటపడతారు. అదే చికిత్స చేయిస్తే ఇంకొంత త్వరగానే ఈ ఇబ్బంది నుంచి తప్పించుకోగలరు.



**కారణాలు** పిల్లలు పక్క తడపడం అనేది బద్ధకం వల్లనో, లెక్కచేయకపోవడం వల్లనో కాదు. చాలామంది పిల్లలకు మూత్రకోశం (బ్లాడర్) నిండినప్పుడు మేలుకోవాలని మెదడు నుంచి పూర్తిస్థాయిలో సంకేతాలు అందవు. చాలావరకు కుటుంబచరిత్ర కూడా ఇందుకు కారణం అవుతుంది. అంటే తమ తండ్రి లేదా కుటుంబసభ్యుల్లో ఎవరో ఒకరు అలా చేసినప్పుడే పిల్లలకు ఆ అలవాటు వచ్చే అవకాశం ఉంటుంది.

**ఇతర కారణాలు ఇలా ఉంటాయి..** రాత్రిపూట శరీరం చాలా ఎక్కువ మూత్రాన్ని ఉత్పత్తి చేస్తుంది. కొందరిలో మూత్రకోశం ఎక్కువగా స్పందించి, వాళ్ల వయసుకు తగినట్లు మూత్రాన్ని ఆపలేదు. అంటే సాధారణం కంటే ఎక్కువసార్లు వాళ్ల మూత్రకోశం స్పందించడం వల్ల దాన్ని ఖాళీ చేయాల్సి వస్తుంది. మూత్రకోశం సామర్థ్యం తక్కువ ఉండడం వల్ల చాలా కొద్దిమొత్తంలోనే మూత్రాన్ని ఆపగలదు. నిద్ర సమస్యలు: అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా (ఓఎస్ఏ) వల్ల మూత్రం ఉత్పత్తి పెరిగి, పక్కలు తడుపుతారు. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు (యూటీఐ), మలబద్ధకం, మధుమేహం, ఇతర అనారోగ్యాల వల్ల కూడా పక్కలు తడుపుతారు. జీవనశైలిలో మార్పులు, ఒత్తిడి వల్ల కూడా ఇలా జరుగుతుంటుంది. పీడియాట్రిక్ యూరాలజిస్టు వద్దకు ఎప్పుడు వెళ్లాలంటే.. ఏడేళ్ల వయసు దాటినా పిల్లలు పక్క తడుపుతుంటే కనీసం ఆరు నెలల పాటు ఏమీ లేకుండా ఉన్నట్టుండి పక్క తడిపితే పగటి సమయంలో కూడా బట్టలు తడిపితే మూత్రవిసర్జన సమయంలో నొప్పి రావడం, దాహం పెరగడం, పాదాలు లేదా మడమల్లో వాపు, మూత్రం గులాబిరంగు లేదా ఎర్రగా రావడం, మలవిసర్జనకు ఇబ్బంది పడడం, గురక రావడం లాంటి లక్షణాలుంటే పీడియాట్రిక్ యూరాలజిస్టు వద్దకు వెళ్లాలి.ఏం చేయొచ్చు తల్లిదండ్రులు ఓపిగ్గా ఉండి అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. పక్క తడపడం అనేది తాత్కాలిక సమస్య అని, అది తమ తప్పు కాదని పిల్లలు తెలుసుకునేలా చేయాలి. చికిత్సల్లో జీవనశైలి మార్పుల నుంచి మందులు లేదా కొన్ని సమస్యలకు చికిత్స చేయడం వరకు ఉంటాయి.

**జీవనశైలి వ్యూహాలు** నీళ్లు తాగడం: పిల్లలు నీళ్లు లేదా ఇతర పానీయాలు పగలే ఎక్కువ తాగేలా చూడండి. రాత్రిభోజనం తర్వాత బాగా తగ్గించండి. కాఫీలు, తీపి పానీయాలు పరిమితం చేయండి. పడుకోవడానికి రెండు మూడు గంటల ముందు పాల ఆధారిత ఆహారాలు, ఉప్పు ఉన్న స్నాక్స్ ఇవ్వకండి బాత్రూం అలవాట్లు: పడుకోవడానికి ముందు ఒకసారి బాత్రూంకు వెళ్లడం అలవాటుచేయండి. అప్పుడు బ్లాడర్ పూర్తిగా ఖాళీ అయ్యేంతవరకు సమయం తీసుకునేలా చూడండి. మీరు పడుకునే ముందు (పిల్లలు పడుకున్న రెండు మూడు గంటల తర్వాత) ఒకసారి పిల్లల్ని లేపి వారిని బాత్రూంకు తీసుకెళ్లండి. పిల్లలు బాగా అలసిపోయినా పక్క తడుపుతారు. పిల్లలకు పగలు విశ్రాంతి లేకపోతే త్వరగా పడుకోబెట్టండి. పక్క తడిపినందుకు పిల్లల్ని తిట్టడం లేదా శిక్షించడం లాంటివి చేయకండి. అది వాళ్ల తప్పు కాదు. దానివల్ల సమస్య ఇంకా ఎక్కువ అవుతుంది. శుభ్రపరచడంలో పిల్లల భాగస్వామ్యం ఉండేలా చూడండి, సానుకూల ప్రవర్తనకు పొగడండి. పరుపుల మీద వాటర్ ప్రూఫ్ పరికరాలను ఉపయోగించండి.

**మందులు, ప్రవర్తన చికిత్సలు** మాయిశ్చర్ అలారం: ఈ పరికరాలు తడిని గుర్తించి పిల్లలను లేపడానికి అప్రమత్తం చేస్తాయి. మందులు: వైద్యులు డెస్మోప్రెసిన్ లాంటి మందులు ఇవ్వచ్చు, వాటివల్ల మూత్రం ఉత్పత్తి తగ్గుతుంది. కనిపించని లక్షణాలకు చికిత్స: మలబద్ధకం లేదా స్లీప్ ఆప్నియా లాంటి సమస్యలకు చికిత్స చేసినా పక్క తడపడం తగ్గుతుంది.

**గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయాలు** పక్క తడపడం అనేది చాలా సాధారణం చాలామంది పిల్లలకు దానివల్ల ఇతర సమస్యలు ఉండవు కుటుంబసభ్యులు విమర్శించడం కాకుండా ఆ పిల్లలకు మద్దతుగా ఉండాలి. బెడ్ వెట్టింగ్ అలారంలు చాలా విజయవంతంగా పనిచేస్తున్నాయి. అవి ఉపయోగపడకపోతేనే మందులు వాడాల్సి రావచ్చు.

# అధికారుల బాధ్యతారాహిత్యం



## పాచి పట్టిన గ్రామీణ రోడ్లు

బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబరు 26: అధికారుల అవగాహన రాహిత్యం నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామాలలో రోడ్లు వేసే సమయంలో అధికారులు సరియైన నియమ నిబంధనలను పాటించకపోవడం వల్ల ప్రజలు కష్టాలలో మునిగి తేలుతున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామం లో వేసిన రోడ్లే ఇందుకు సాక్షి భూతంగా నిలుస్తున్నాయి. గ్రామంలోని అంగన్వాడి పాఠశాల వద్ద మురుగునీరు నిలిచిపోయి పాచి పట్టి పోయింది. నాలుగు నెలల క్రితం ఈ విషయాన్ని పలువురు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. దీంతో అధికారులు కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీచేసి సమస్యలను పరిష్కరించమని సూచించారు. విచిత్రం ఏమిటంటే ఈ పాఠశాల ఆవరణంలో గతంలో సిమెంటు రోడ్డు వేశారు. వేసిన రోడ్డు దిగుడుగా మారడంతో చిన్నపాటి వర్షం వచ్చిన నీరు నిలబడి పోయే పరిస్థితి నెలకొని ఉంది. రోడ్డుపై నీరు బయటకు వెళ్లే విధంగా పరిష్కార మార్గాలను ఆలోచించాల్సిన అధికారులు సిమెంటు రోడ్డు పైన ఏకంగా మొ రుసును తోలేశారు. దీంతో ఈ ప్రాంతంలో రోడ్డు పరిస్థితి మరీ దారుణంగా తయారైంది.ఈ సిమెంటు రోడ్డు ప్రాంతంలోనే ఉర్దూ పాఠశాల తో పాటు మసీదు కూడా ఉంది. ఉర్దూ పాఠశాలకు 30 మంది అంగన్వాడి పాఠశాలకు పిల్లలు వెల్లడితో అంగన్వాడి పాఠశాలకు పిల్లలు వెళ్లడంతోపాటు గర్భవతులు సైతం అంగన్వాడి సెంటర్ కు వస్తూ వెళ్తూ ఉంటారు. పాలుచారులు కూడా నిత్యం ఈ రోడ్డుపైనే వెళుతూ ఉంటారు. అధికారులు ఈ రోడ్డు విషయంలో తాత్కాలిక చర్యలు చేపట్టడం తప్ప శాశ్వత పరిష్కారం గురించి ఆలోచించడం లేదని ఈ ప్రాంత ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం నీరు నిల్వ ఉంటే ప్రజలు రోగాల బారిన పడరా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనికి అధికారులు బాధ్యులు కారా? లేక మీలో చలనం రాదా?



అంటూ కూడా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలోని బడుగు బలహీన వర్గాల వారికి చెందిన కాలనీలో నీ రోడ్డు కూడా చెరువును తలపించే విధంగా తయారయింది. సిమెంటు రోడ్డు ప్రక్కల ఉన్న డ్రైనేజీలో పూడిక తీయకపోవడంతో చాలా కాలం క్రితం డ్రైనేజీ మూసుకొని పోయింది. శానిటేషన్ విషయంలో గ్రామాలలో పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా స్థాయి అధికారులు ఆదేశించిన ప్పటికీ క్రింది స్థాయి అధికారులు పాటించే పరిస్థితులు లేవని ప్రజలు చర్చించుకుంటున్నారు సమస్యల పరిష్కారం కొరకు ముందుకు రావడంలేదని గ్రామస్తులు విచారణ వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా నోరు సుబ్బారెడ్డి కుమార్తె కళ్యాణ వేడుకలు

**వధూవరులను ఆశీర్వదించిన :టిడిపి నాయకులు-**
**ఉల్లి వెంకట సుబ్బ య్య, - కొత్తపేట - జి క్రియ బ్రదర్:**

శిరివెళ్ళ(నంది పత్రిక) ఆళ్ళగడ్డ లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన శిరివెళ్ళ మండలం కాదర బాదర గ్రామానికి చెందిన నోరు సుబ్బారెడ్డి కుమార్తె వివాహం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వధూవరులను టిడిపి స్టేట్ వారియర్ ఉల్లి వెంకటసుబ్బయ్య, కొత్తపేట జిక్రియ బ్రదర్స్ మరియు ఉల్లి గురు మోహన్, ఉల్లి ప్రసాద్, రామ గుర్రప్ప, సి. మద్దిలేటి, తదితరులు పాల్గొని ఆశీర్వ దించారు. ఈ సందర్భంగా వారిని పెళ్లి నిర్వాహకులు బ్యాండ్ వాయిద్యాలతో టపాసులు పేలుస్తూ పూలు చల్లుతూ బ్యాండ్ వాయిద్యాలతో సుస్వాగతం పలికారు. మంగళ వాయి ద్యాలు వేద మంత్రాల మధ్య జరిగిన వివాహ వేడుకలకు రాజకీయ నాయకులు బంధు మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. అనంతరం పలు రకాలైన వంటకాలతో తయారుచేసిన స్వీట్లలతో పాటు ఏర్పాటు చేసిన భోజనం కార్యక్రమా ల్లో పాల్గొన్నారు. అనంతరం. నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ,సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో ఆదర్శ దంపతులుగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనసూర్తిగా దేవుని ప్రార్థిస్తూ ఆశీర్వదించారు.



## చెక్కునత్తంలో ఉచిత మెగా వైద్య శిబిరం

చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) అక్టోబర్ 26 కుప్పం : కుప్పం నియోజకవర్గం, చెక్కునత్తం పంచాయతీలోని శ్రీ ప్రియ నర్సింగ్ హోమ్ వ్యవస్థాపకుడు డాక్టర్ సుధీర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ, కుప్పం డెవలప్మెంట్ అధికార సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సహకారంతో, చైర్మన్ డాక్టర్ సురేష్ సూచనలతో, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మణి సమక్షంలో ఉచిత వైద్య మెగా శిబిరం ఆదివారం నిర్వహించారు. మెగా ఉచిత వైద్య శిబిరంలో 250 మంది పాల్గొన్నారు. అదేవిధంగా ఉచిత ఆపరేషన్, స్కానింగ్ లకు దాదాపు 50 మంది ఎంపికయ్యారు. ఉచిత వైద్య శిబిరంలో పరీక్షించుకున్న వారందరికీ ఉచిత మందులు అందించారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరంకు సహకరించిన పార్టీ నాయకులకు, చెక్కునత్తం పంచాయితీలో ఇంత గొప్ప అవకాశం కల్పించినందుకు శ్రీ ప్రియ నర్సింగ్ హోమ్ యాజమాన్యానికి, వైద్యులకు పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ శిబిరంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, డీఎస్పీ పార్థసారధి, కుప్పం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యాంద్ర శేఖర్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, సాంబశివన్, మాజీ ఎంపీపీ వెంకటేష్, సంతోష్, పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియా నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ సౌరబ్ కులకరి?, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సూర్య, ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సులు, ఆసుపత్రి పిఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.



## శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని తొలగించిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు.





తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 26 నంది పత్రిక నగరంలోని గాలివీధిలో శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని ఆదివారం ఉదయం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు. గాలివీధిలోని షేక్ అన్వర్ బాషాకు చెందిన ఇల్లు శిథిలావస్థకు చేరుకుంది. వర్షాల నేపథ్యంలో కూలిపోయే అవకాశం ఉండడంతో కమిషనర్ ఎన్. మౌర్య ఆదేశాల మేరకు భవనం తొలగించేందుకు యజమానికి నోటీసులు ఇచ్చామని డిసిపీ ఖాన్ తెలిపారు. ఆదివారం ఉదయం ప్రొకలైనర్ సాయంతో, పోలీసుల సహకారంతో, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది కలసి చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలగకుండా తొలగించామని తెలిపారు. ఈ మూడు రోజుల పాటు మొంథా తుఫాను ఉన్న నేపథ్యంలో ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏవైనా కూలిపోయే భవనాలు ఉన్నయెడల తమకు సమాచారం అందితే తొలగిస్తా మని తెలిపారు. తుపాను ప్రభావంతో ఏదైనా సాయం కొరకు హెల్ప్ లైన్ నంబర్లు 0877-2256766, 99000822909 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మధు, ప్లానింగ్ సెక్రటరి లు మానస, గిరిధర్, శరన్ రాజ్ తదితరులు ఉన్నారు.

## బస్సు ప్రమాదం లో మరణించినవారి మృతదేహాలను బాధిత కుటుంబాలకు అందచేశాం

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, నంది పత్రిక.....డిఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాక, గుర్తింపు నిర్ధారణ అయిన అనంతరం సంబంధిత బాధిత కుటుంబాలకు మ ృతదేహాలు అందచేసి వారి స్వగ ృహాలకు అంబులెన్స్ లో పంపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు..చిన్నటేకూరులో ఇటీవలి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మరణించిన వారి డిఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాక, గుర్తింపు నిర్ధారణ అయిన అనంతరం సంబంధిత బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందచేసి వారి స్వగ ృహాలకు కలెక్టర్, ఎస్పీ అంబులెన్స్ లో పంపించారు... ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొన్న వి కావేరి ట్రావెల్స్ బస్ ఆక్సిడెంట్ జరిగిందని, ప్రమాదంలో 19 మంది మరణించారన్నారు. మరణించిన వారి ఫోరెన్సిక్ శాంపిల్స్ తీసుకొని వారి బంధువుల డి ఎన్ ఏ శాంపిల్స్ సేకరించి ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ విజయవాడ కు పంపించి, శాంపిల్ అన్ని మ్యాచ్ అయి ఈరోజు రావడం జరిగిందన్నారు.. అందువల్ల సంబంధిత మ ృతదేహాలను వారి వారి బాధిత కుటుంబాలకు అందచేయడం జరిగిందన్నారు.. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 10 మ ృతదేహాలను 7 కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు.. అదే విధంగా ఇంకా 7 మ ృతదేహాలను కూడా వారి వారి కుటుంబ సభ్యులు ఈరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 8 గంటల సమయంలో వారు కూడా వస్తామని చెప్పారని, వారు కూడా రాగానే మ ృతదేహాలను అందజేయడం జరుగుతుందన్నారు.. రేపు మిగిలిన వారి కుటుంబ సభ్యులు వస్తున్నారని, వారికి కూడా మ ృతదేహాలను హ్యాండోవర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. చనిపోయిన వారిలో గుర్తించని మ ృతదేహం ఒకటి ఉండగా, అందుకు సంబంధించి కూడా పోలీస్ శాఖ సహాయంతో త్రిమూర్తులు అనే వ్యక్తిగా ట్రేస్ చేయడం జరిగిందన్నారు.. వారి కుటుంబ సభ్యుల డి ఎన్ ఏ కూడా ఈరోజు ఉదయం కలెక్ట్ చేసుకోవడం జరిగిందని, రేపు ఉదయాని కి డి ఎన్ ఏ ఫలితం రాగానే,ఆ మ ృతదేహాన్ని కూడా వారి బంధువులకు అందచేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు... బీహార్ రాష్ట్రానికి చెందిన 48 సంవత్సరాల వయస్సు గల అమ ృత్ కుమార్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులు ఇక్కడే దహన సంస్కారాలు చేశారని, అందుకోసం మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో సంబంధిత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.. బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా కు సంబంధించి సంబంధిత బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకొని నివేదికను కూడా ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.



## ఈతకు వెళ్లాడు ప్రాణం మీదకు తెచ్చుకున్నాడు

**కాపాడిన రజక సోదరులు**
**చికిత్స చేసిన భావనా రెడ్డి**





బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 26 : ఈతకని వెళ్లిన ఓ యువకుడు ప్రాణం మీదికి తెచ్చుకున్నాడు. నదిలో మునిగిపోతున్న ఆ యువకుడిని ఇరువురు రజక సోదరులు కాపాడారు. కొద్ది క్షణం లో ఆ యువకుడిని గుర్తించకపోతే పరిస్థితి ప్రాణాలు మీదికి వచ్చే సంఘటన బండి ఆత్మకూరులో ఆదివారం జరిగింది. స్థానిక ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఆకుముల్ల గురు తేజ (16) బండి ఆత్మకూరులో అమ్మయ్య మెట్ల వద్ద ఈతకని వెళ్ళాడు. హుషారుగా ఈత కొడుతూ ఊపిరి ఆడక నదిలో మునిగి తీరుతున్నాడు. ఈ సంఘటనను గుర్తించిన స్థానికులైన రజక సోదరులు సుమంతు నాగరాజు లు మునిగిపోతున్న గురు తేజను గట్టుకు తీసుకొని వచ్చారు. తేజ ఇప్పటికే అపస్మారక స్థితికి వెళ్ళిపోయాడు. కొందరు వ్యక్తులు వెంటనే బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వెళ్లారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నాడు కూడా విధులకు హాజరైన వైద్యాధికారి భావన రెడ్డి గురుతేజకు అన్ని రకాల చికిత్సలను నిర్వహించారు. అయితే రక్తపోటు అదుపు కాకపోవడంతో వెంటనే నంద్యాలకు తీసుకెళ్ళమని వైద్యాధికారి సిఫార్సు చేశారు. అక్కడే ఉన్న అంబులెన్స్ ద్వారా గురు తేజను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురు తేజ ప్రస్తుతం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నదిలో మునిగిపోతున్న గురు తేజను సకాలంలో గుర్తించి రక్షించిన సుమంతు నాగరాజులను పలువురు అభినందించారు. అదిగాక వైద్యాధికారి అందుబాటులో ఉండి చికిత్సలు నిర్వహించడంతో గురుతేజ ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డాడు.

# పోలీసు (ఓపెన్ హౌస్) ఆయుధాల ప్రదర్శన కార్యక్రమం ప్రారంభించిన

# అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా , కృష్ణమోహన్ .



**పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాల పై విద్యార్థులకు అవగాహన.**

**2 రోజుల పాటు జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం .**

**ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్.**

కర్నూలు నంది పత్రిక..... పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ప్రతీ ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా ,క ృష?మోహన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ...పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థులు విద్యార్థి దశ నుండే అవగాహన కల్గి ఉండటం మంచిదన్నారు. పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాల గురించి కళాశాల, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్ మాట్లాడుతూ...అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ( 26 అక్టోబర్) , ( 27 అక్టోబర్ ) 2 రోజుల పాటు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి సందరరేలో ఏ ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి పని తీరు గురించి తెలియజేస్తున్నామన్నారు. **ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు....** 22 రైఫిల్ , .410 మస్కెట్ , .303 రైఫిల్ , .303 జిఎఫ్ రైఫిల్, .303 ఎల్ ఎమ్ జి , 762 ఎం.ఎం బార్, 762 ఎం.ఎం ఎస్ ఎల్ ఆర్ , 762 ఎల్ ఎమ్ జి , 5.56 ఎం.ఎం ఇన్సాస్ రైఫిల్, ఏ.కే 47, 9 ఎం.ఎం. కార్బైన్ , 9 ఎం.ఎం ఫిస్టోల్ , 9 ఎం.ఎం గ్లాక్ ఫిస్టోల్, .380 రివాల్వర్ , 12 బోర్ పంప్ యాక్షన్ గన్ , 51 ఎం.ఎం మోటారు, యు.బి.జి.ఎల్, 38 ఎమ్ ఎమ్ మల్టీ సెల్ లాంచర్, .303 రైట్ గన్, 1.5 పెడరల్ గ్యాస్ గన్,



వి. ఎల్ పిస్టోల్, ట్రాంచెన్ పిస్టోల్, టియర్ స్మోక్ సెల్స్, టియర్ స్మోక్ గ్రానైడ్, ఫైబర్ లాఠీ, గ్రెనైడ్, ప్లాస్టిక్ పెల్లెట్, స్టోన్ గార్డు, హెల్మెట్ , బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ , డే విజన్ బైనాక్యూలర్ , బాంబు డిటెక్టర్ , స్పీడ్ గన్ మెషిన్, ట్రాఫిక్ సిగ్నల్ సైన్ బోర్డు, స్పీడ్ లెజర్ గన్, నాయిస్ పోల్యూషన్ మెషిన్, ఎసి హెల్మెట్, డ్రంకెన్ డ్రైవ్ బ్రీత్ ఎనలైజర్ మెషిన్, బ్యాటెన్ లైట్, కార్ వీల్ లాక్, రెడియం జాకెట్, బాడీవోన్ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ , డ్రోన్ కెమెరాలు, వజ్ర వాహనం, పాల్కన్ , బాంబ్ సూట్, మరియు డాగ్ స్క్వాడ్ బ ృందాలను తదితర ఆయుధాలను ప్రదర్శనలో ఉంచారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు పోతలరాజు, జావేద్ , నారాయణ, ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది మరియు నగరంలోని పలు విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు

## నాపరాతి పరిశ్రమ రాయల్టీ చెక్ పోస్టులు ఎత్తేయాలి... సిపిఐ, ఏ ఐ టి యు సి రాస్తారోకో

### రాయల్టీ వల్ల వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు

### ప్రభుత్వం వెంటనే రాయల్టీ విధానాన్ని తొలగించాలి




బనగానపల్లె అక్టోబరు 26 నందిపత్రిక బనగానపల్లె నియోజకవర్గం లోని నాపరాతి పరిశ్రమపై భారం మోపుతూ కొత్తగా తీసుకొచ్చిన రాయల్టీ విధానాన్ని రద్దు చేయాలని ఆదివారం బనగానపల్లె పల్లెలో సిపిఐ, ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రైవేట్ రాయల్టీ సంస్థ తీసుకురావడంతో నాపరాతి గని యజమానులు పనులు ఆపడంతో లారీ యజమానులు, ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్స్ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులు గనిలో పనిచేసే గని కార్మికులు పాలిష్ ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు ఇలా లక్షలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది . కావున ఈ రాయల్టీ రద్దు చేయాలని నా పరాతి పరిశ్రమను ఆదుకోవాలని కార్మికులను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు ఏఐటీయుసి బనగానపల్లె సమితి ఆధ్వర్యంలో బనగానపల్లె పెట్రోల్ కూడలిలో రాస్తారోకో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి సుంకయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, బనగానపల్లె సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివ బాలక ృష? బేతంచర్ల సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ ప్యాపిలి సిపిఐ మండల కార్యదర్శి మహేష్ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కుల్లాయి స్వామి సిపిఐ మండల సమితి సభ్యులు ఖాదర్ అవుకు కార్యదర్శి నాగ ఆంజనేయులు కొలిమిగుండ్ల ఏఐటీయూసీ నాయకులు మహేష్ కార్మిక నాయకుడు సుబ్బయ్య ట్రాక్టర్ డ్రైవర్స్ యజమానులు, గని కార్మికులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరుకున్నతాండవ మల్లేశ్వరస్వామి దేవస్థానము







**- చరిత్ర కలిగి ఆలయంలోకి వర్షపు నీరు**

**-మాన్య భూములు వున్నా అభివ ృద్ధి లేదు**

**-నేటికీ అందని నష్టం పరిహారం**

కొత్తపల్లి - నంది పత్రిక దేవాలయం చరిత్ర : కొత్తపల్లె మండలం కొత్తపల్లె గ్రామం ఏర్పాడక ముందు 5 గ్రామంలు కలుయిక 1. హరివరం, 2.చింతలపల్లె, 3.తులసీపురం. 4.పాడు 5. సోమేశ్వరం ఈ ఐదు గ్రామాల్లో భయంకరమైన గతర కలరా లాంటి వ్యాధి వ్యాపించడంతో ఎంతో జననష్టం జరిగింది. అందవలన మిగిలిన ఆనాలుగు గ్రామాల ప్రజలు అందరూ కలిసి నల్లమల్ల అటవీ సమీపంలో ఒక నూతన గ్రామాన్ని ఏర్పా టుచేసుకున్నారు. ఆ గ్రామమే నేటికి కొత్తపల్లె గ్రామంగా ఏర్పడి ప్రస్తుతం మండల కేంద్రముగా పిలువబడింది. శ్రీ పార్వతిదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి దేవస్థానము చరిత్ర : ముమ్మూర్తులా శ్రీశైల మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగాలు లింగాన్ని తలపించేలా కొత్తపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ పార్వతిదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి మూర్తి కూడా మూర్తి చిన్నది, కీర్తి దొడ్డది గా ఖ్యాతి నొందింది. ద్వాపర యుగంలో పాండవులు అరణ్య వాస కాలంలో స్వామివారి మూర్తికి అభిషేకాది పూజలు నిర్వహించినట్లు ఐతిహ్యం. పిదప కలియుగంలో చోళభూపాల మహారాజు, పండితులు ద్వారా పూర్వము ఈ ప్రాంతంలో మహాదేవుడు తాండవ చేశాడని తెలుసుకుని సుమారు 5000వేల సంవత్సరాలకు ముందు ఆలయం నిలువుబండలతో శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర కారుల ద్వారా తెలుస్తోంది. అంతేకాక శ్రీ రాయలవారి పాలనలో శ్రీశైలంలో ప్రధాన గోపురం నిర్మిస్తున్నప్పుడు అక్కడున్న బయలు వీరభద్రాలయంలో తాండవ మల్లేశ్వరాలయం గురించి తాళపత్ర గ్రంథాలు శాసనాలు ఉండటంతో క ృష?దేవరాయలు కూడా శ్రీ పార్వతిదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వరస్వామిని సేవించి తరించినట్లు చరిత్ర కారుల ద్వార తెలుస్తోంది. పూర్వం రాజుల కాలంలో కోట బురుజులు నిర్మించే కొత్తపల్లె ఇలవేల్పు శ్రీ తాండవ మల్లేశ్వరుడు ముందు దైవానుగ్రహం కోసం ఆనవాయితీగా దేవాలయాల నిర్మాణం చేశారు. ఈ క్రమంలోనే చోళభూపాలుడు శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి ప్రతిష', గరగుడి నిర్మాణం చేపట్టినట్లు వెల్లడవుతోంది. కోట శిథిలమై ప్రస్తుతం కోటగడ్డగా స్థానికులచే పిలువబడుతోంది. కాలంలో శ్రీ పార్వతిదేవి శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి ఉత్సవాలు : ఇక్కడి ప్రత్యేకత సంక్రాంతి ఉత్తరాయణ వార్లకు కళ్యాణము, పల్లకి సేవ, ప్రభోత్సవము, పారువేట కార్యక్రమాలు భక్తులు కన్నుల పండుగగా జరుపుకుంటారు.

**ఏట గుడి ఆదాయం** శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి దేవస్థానం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కలిపి ఇప్పుడు ఏట సుమారు 60 ఎకరాలు భూమి ఉండగా, ఏటా కౌలు ద్వారా రూ.3.64 లక్షలు ఆదాయం వస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు.

**చెల్లించని నష్టం పరిహారం** శిథిలావస్థ దేవాలయం శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి దేవస్థానము 2004 పుల్లారెడ్డి తన సొంత ఊరికి చెరువుకోసం కొత్తపల్లెలోనే 350ఎకరాలు కొనుగోలు చేశాడు. కానీ అప్పట్లో పొలం తీసుకున్న ప్రజలందరికీ అప్పట్లోనే అమౌంటు ఇచ్చారు. కానీ20 సంవత్సరా లు అవుతున్నా కూడా తాండవ మల్లేశ్వర స్వామి పొలానికి అమౌంటు రాలేదు. మార్కెట్ రేట్ ప్రకారం సుమారు 60 లక్షలు రూపాయలు ఇవ్వాల్సిందిగా గ్రామప్రజలు కోరుచున్నారు.

**పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారులు** చరిత్ర కలిగిన శ్రీ తాండవ మల్లీశ్వరస్వామి దేవాలయం శిథిలావస్థ స్థితిలో ఉన్న దేవదాయ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని భక్తులు తెలిపారు ప్రతిఏటా వర్షం వచ్చిందంటే వర్షపు నీరు గుడి లోపలికి చేరుతుంది గుడిలో అక్కడక్కడ పెక్కులు ఊడి పడుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేసారు భూములు ఉన్న అభివ ృద్ధికి నోచుకోలేదు

**పరిహారం చెల్లించి దేవాలయం నిర్మాణం చేపట్టాలి.** నరాల వినోద్ కుమార్ రెడ్డిదేవాలయం కు రావలసిన పరిహారం డబ్బులు చెల్లించి దేవాలయ నిర్మాణం చేపట్టాలి. ఎంతో పేరు ఉన్న దేవాలయం నేటికీ శిథిలావస్థలో ఉండడం బాధాకరం. సంబంధిత అధికారులు స్పందించి దేవాలయం కు రావలసిన నిధులు వచ్చే విధంగా క ృషి చేయాలి. నిధుల కోసం గ్రామస్తుల జరిగిం %డ% పనప్పటికీ నేటికి డా స్వన చకపోవడం ఆధ్వర్యంలో పలువురికి కూడా సమస్యను వివరించడం బాధాకరం. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి దేవాలయ నిధులు రాబట్టి దేవాలయ నిర్మాణం చేపట్టాలని గ్రామ పెద్దలు ప్రజలు కోరుతన్నారు.



నరాల వినోద్ కుమార్ రెడ్డి

## "మొంథా" తుఫాను కారణంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) రద్దు.

### కమిషనర్ ఎన్. మౌర్య.



తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 26 నంది పత్రిక "మొంథా" తుఫాను కారణంగా నగరపాలక సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్), దయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలు రద్దు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది కావున ప్రజలు తుఫాను సహాయక చర్యల్లో ఉంటారని, కావున ప్రజలు ఎవ్వరూ కార్యాలయానికి రావొద్దని తెలిపారు. తుఫాను వలన సాయం కొరకు ప్రజలు హెల్ప్ లైన్ నెంబర్ : 0877-2256766, 9000822909 ను సంప్రదించాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## తుఫాన్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండండి.. ఈవో

బనగానపల్లె అక్టోబరు 26 నందిపత్రిక బంగాళాఖాతం లో ఏర్పడిన మొంతా తుఫాన్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బనగానపల్లె గ్రామపంచాయితీ కార్యనిర్వాణధికారి సతీష్ రెడ్డి పట్టణ ప్రజలకు తెలిపారు.ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు 26,27,28 తేదీలు సోమవారం, మంగళవారం, బుధవారాల్లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని లోతట్టు ప్రాంతాల్లో, మట్టిమిద్దెల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాల్లోకి వెళ్లాలని పేర్కొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు చందా



బనగానపల్లె అక్టోబరు 26నందిపత్రిక నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం కు అనంతపురం జిల్లా కొడిమి గ్రామ వాస్తవ్యులు దినమహి మధుసూదన రావు వారి ధర్మపత్ని జయమ్మ వారి కుటుంబ సభ్యులు ఆదివారం ఆలయ అభివృద్ధి కొరకు రూ.25,000/-చందాను ఆలయ అభివ ృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.

## వెనుకబడిన ఆలయాలకు దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజా సామాగ్రి పంపిణీ



రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 26 (నంది పత్రిక): మండలంలోని వెనుకబడిన దేవాలయాలలో కార్తీక మాసం సందరరేగా నిత్య పూజా కార్యక్రమాలు నిరాటంకంగా జరిగేందుకు ఉద్దేశించి, దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని దాదాపు 30 దేవాలయాలకు ఆదివారం నాడు ఆయా గ్రామాల్లోని అర్చకులకు పూజా సామాగ్రిని అందజేశారు. ఈ సందరరేగా దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వెనుకబడిన ఆలయాలలో కూడా పూజలు నిర్వహించాలనే సంకల్పంతో ట్రస్ట్ తరపున ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్తీక మాసం శివునికి, విష?మూర్తికి అత్యంత ప్రీతికరమైన మాసమని, ఈ మాసంలో నిత్యం పూజలు చేయడం వల్ల చేసిన పాపాలు తొలిగిపోయి కైలాస ప్రాప్తి లభిస్తుందని ఆయన వివరించారు. అలాగే, ప్రతి ఒక్కరూ వెనుకబడిన దేవాలయాలలో నిత్య కైంకర్యాలకు తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శంకర్ తదితర ట్రస్ట్ కార్యకర్తలు పాల్గొని పూజా సామాగ్రి పంపిణీలో సహాయం అందించారు.



## బి ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయండి

### - మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి

మడకశిర నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 26: నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన కుటుంబ సభ్యులకు మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లి గ్రామం నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో జయప్రదం చేయాలని మండల కన్వీనర్ శ్రీ క ృష?మూర్తి మరియు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ కోరారు. ఆయన మాట్లాడుతూ మన శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి కృషితో మడకశిర మండలం బేగార్లపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమమును నేడు సోమవారం ఉదయం 10:30 కు అమరాపురం మండలంలోని తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ బేగార్లపల్లికి తరలి వెళ్లి ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలెనని ప్రతి ఒక్కరిని కోరుచున్నాను. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి మరియు సుమారు 15 మంది శాసనసభ్యులు హాజరు కాగలరు కావున ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు విధివిగా పాల్గొని జయప్రదం చేయగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, చెరువు ఆయకట్ట అధ్యక్షుడు గురు సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "రచ్చబండ - కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం

### పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి





కల్లూరు నంది పత్రిక....ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "రచ్చబండ - కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం కల్లూరు అర్బన్ : 34వ వార్డు నందు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "రచ్చబండ - కోటి సంతకాల సేకరణ" కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని కూటమి నిర?యానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటి దగ్గరకు వెళ్లి ప్రజలందరికీ చేత సంతకాల సేకరణలో పాల్గొని, వైయస్సార్సీపి సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ..పేద ప్రజలకు విద్య వైద్యం అందుబాటులోకి తేవాలన్న ఒక మంచి ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ నిర్మించిన ఆధునిక దేవాలయాలను అమ్మకానికి పెట్టడం సిగ్గచేటు.. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం అంటే దానికి అనుసంధానంగా ఏర్పడే బోధనాసుపత్రులను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడం కిందకే వస్తుంది. పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను దూరం చేయాలన్న దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఈ కుట్రలకు తెరతీసింది, దీనిని ఎంత మాత్రం సహించే ప్రసక్తే లేదు, అందులో భాగంగానే మన అధినాయకుడు వైయస్ జగన్ పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని పాణ్యం నియోజకవర్గంలో సైతం ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేయడం ద్వారా జయప్రదం చేయాలని ప్రజలకి పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్,వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు,నాయకులు,వార్డులోని నాయకులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# ఏలూరు జిల్లాలో 'మొంథా తుఫాన్' ప్రభావం

**ఈనెల 28న జిల్లాలో తీవ్రమైన గాలులు,**
**భారీ వర్షాలు ఉండే అవకాశం**
**జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు,**
**అంగన్వాడీలకు ఈనెల 27, 28 తేదీలలో సెలవు**
**వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**జిల్లాకు రానున్న ఎస్డిఆర్ఎఫ్ బలగాలు**
**గంటకు 120 కి. మి. వేగంతో గాలులు వీచవచ్చు.. హెూర్డింగ్ లు, విద్యుత్ స్థంబాల వాడిఫా భద్రతా చర్యలు తీసుకోవాలి**
**గోదావరి నదిలోనికి పర్యాటక లాంచీలను నిలిపివేయాలి**
**జిల్లా, అన్ని మండలాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**
**ప్రజలకు అందుబాటులో గ్రామానికి ఒక నోడల్ అధికారి**
**తుఫాన్ తీవ్రతపై జిల్లా ఎస్పీతో కలిసి అధికారులను వీడియో కానారేన్స్ ద్వారా అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి**

ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 26 :నంది పత్రిక ఏలూరు జిల్లాలో 'మొంథా తుఫాన్' ప్రభావంతో ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు తీవ్రగాలులు, భారీ వర్షాల కారణంగా హెూర్డింగ్ లు కూలే ప్రమాదం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో వాటి కారణంగా ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. తుఫాన్ తీవ్రతపై జిల్లా యంత్రాంగం తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా ఎస్పీతో కలిసి ఆదివారం వీడియో కానారేన్స్ ద్వారా అధికారులను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అప్రమత్తం చేశారు ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ తోఫాన్ సమయంలో 120 కిలోమీటర్ల వేగంతో తీవ్రగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, దీని కారణంగా హెూర్డింగ్ లు, ఆస్బెస్టాస్ రేకులు, ఐరన్ రేకులు ఎగిరిపోయి అవకాశం ఉందని, ప్రజలు .. ప్రజలు అప్రమత్తం ఉండాలన్నారు. తుఫాన్ పరిస్తితి ద ృష్ట్యా జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు, కళాశాలలు, అంగన్వాడీలకు ఈనెల 27, 28 తేదీలలలో సెలవు ప్రకటించడమైందని, ప్రైవేట్ విద్యా సంస్థలలో స్టడీ అవర్స్ వంటివి నిర్వహించకుండా విద్యా శాఖ అధికారులు పరిశీలించాలన్నారు. గోదావరి నదిలోని పర్యాటక లాంచీలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండల, డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9491041419, టోల్ ఫ్రీ నెంబర్ 18002331077 లకు ఫోన్ చేసి ప్రజలు తూఫాన్ పరిస్థితి తెలుసుకోవచ్చని, అవసరమైన సహాయం పొందవచ్చన్నారు. తూఫాన్ సమయంలో చెట్లు కూలి రవాణా సౌకర్యాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా వెంటనే చెట్లు తొలగించేలా అధికారులు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. తూఫాన్ సమయంలో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు ప్రతీ గ్రామానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని, శిధిలావస్థలో ఉన్న భవనాలు, ఇళ్లల్లోని వ్యక్తులను, లోతట్టు ప్రాంతాల ప్రజలను ఆదివారం రాత్రి నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. నదులు వాగులోకి ప్రజలు వెళ్లకుండా చూడాలని, కల్వర్టులు, కాజ్ వే లు, వాగులను ప్రజలు దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయడంతోపాటు, ఆ ప్రదేశాలలో సిబ్బందిని నియమించి పర్యవేక్షించాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. తూఫాన్ తీరం దాటే సమయంలో తీవ్రమైన గాలులు వీస్తాయని, ప్రజలు ఇంటినుండి బయటకు రావద్దన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో డ్రైన్లలో వరద నీరు చేరి నివాసిత ప్రాంతాలు ముంపునకు గురికాకుండా డ్రైన్లలో మురుగును వెంటనే



తొలగించాలన్నారు. తీవ్రమైన గాలులు సమయంలో విద్యుత్ స్థంబాలు కూలే అవకాశం ఉన్నందున, విద్యుత్ సంస్థ అధికారులు తక్షణమే చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని, జిల్లా, డివిజన్ స్థాయిలో విద్యుత్ సంస్థ కంట్రోల్ రూంలు ఏర్పాటుచేయాలన్నారు. తూఫాన్ సహాయక కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా జనరేటర్ లను ఏర్పాటు చేయాలన్నారు. సెల్ ఫోన్ టవర్ల వద్ద సెలోాన్ నెట్వర్క్ కు అంతరాయం లేకుండా జనరేటర్ లు ఏర్పాటుచేయాలని, వాటికి అవసరమైన డీజిల్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తూఫాన్ పునరావాస కార్యక్రమాలకు రాష్ట్రం నుండి ఎస్డిఆర్ఎఫ్ బలగాలు జిల్లాకు విచ్చేస్తున్నాయని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ మండల స్థాయిలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు పోలీసు సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయునికి 3.244 కేజీల వెండి వస్తువులు విరాళం..!



ఎస్.కొత్తూరు. పాణ్యం. నంది పత్రిక.అక్టోబర్ 26. ప్రముఖ శైవక్షేత్రము లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవము పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 3 కేజీల 244 గ్రాముల వెండి వస్తువులు ఆదివారం వితరణ చేసినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష? తెలిపారు. బండి ఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామానికి చెందిన దేరెడ్డి నాగిరెడ్డి, దేరెడ్డి నాగ మునీశ్వర రెడ్డి వారి కుటుంబ సభ్యులకు స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా "వెండి బిందె, వెండి పళ్ళెము, వెండి చెంబు" మూడు వస్తువులు 3 కేజీల 244 గ్రాములు విరాళంగా కార్యనిర్వాహణాధికారికి సమర్పించారు. వీటి విలువ సుమారు 5 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. దాతలకు ఆలయ మర్యాదలతో అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, పాణ్యం ట్రైనింగ్ ఎస్సై ధనుంజయ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, దాత కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం , ఆయాలు, వాచ్మెన్ల జీతాలు పెంచాలని రాష్ట డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ చాంద్ భాష డిమాండ్

**సెంట్రల్ కిచెన్ పేరుతో కార్మికులు తొలగిస్తే,**
**ప్రభుత్వం పత నం తప్పదు ఏఐటీయూసీ డిమాండ్**



పోరుమామిళ్ల, అక్టోబర్ (నంది పత్రిక): పోరుమామిళ్ల మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఏఐటియుసి సునీల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు చాంద్ భాష, బుచ్చిబాబు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు పేరయ్య లు మాట్లాడుతూ స్కూల్ లలో పనిచేసే వాచ్మెన్లు, ఆయాలు, మధ్యాహ్న భోజన కార్మికులు పై కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడల్లా కార్మికులపై కక్షపూరితమైన చర్యలుగా కార్మికుల తొలగించాలని సిగ్గుచేటు అన్నారు, అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా పనికి తగిన వేతనం ఇవ్వాలని కనీసం 11,500 ఒక కార్మికునికి అందజేసి వారి కుటుంబం పోషణ జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని వారు అన్నారు. ఇన్ని సంవత్సరాల నుండి కుటుంబాలు పోషించలేని స్థితి నుండి పనిచేసిన కార్మికులు ఈరోజు నిర్ధాక్షణంగా మీరు చేసినన్ని రోజులు చాలు మా ప్రభుత్వం వచ్చింది మీరు సాలించుకోండి అని కొంతమంది రాజకీయ నాయకులు మాట్లాడిన మాటలు సరైన పద్ధతి కాదని వారన్నారు, స్కూలు ఆయాలుగా వాచ్మెన్ లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, వాచ్మెన్లను 24 గంటలు పనిచేయాలని పాలక ప్రభుత్వాలు చేయించడం సరైన పద్ధతి కాదని ఈ విధంగా కార్మికులను మనోభావాలపై దెబ్బతిని సావాలో బతకాలో అన్న రీతిలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ కిచెన్ పేరుతో కార్మికుల ను తొలగించి వేరే వారిని పొందుపరచాలని, ఈ సెంట్రల్ కిచెన్ వలన విద్యార్థుల అవస్థలు పడకుండా నాణ్యమైన భోజనం వండించే వేడి వేడి గా ఉండే భోజన కార్మికులను కొనసాగించాలని లేనిపక్షంలో వారు ఉద్యమాన్ని ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వాచ్మెన్ల సంఘం మండల అధ్యక్షుడు నరసయ్య శ్రీను, దొరబాబు, అరుణ్ ,, అధిక సంఖ్యలో స్కూల్ ఆయాలు వాచ్మెన్ లో పాల్గొన్నారు.




# మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి





**కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకే ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి**
**మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని)**
**అకాల వర్షాల దెబ్బకు రైతుల ఆర్థిక స్థితి దెబ్బతింది వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్**

రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 26 (నంది పత్రిక): అకాల వర్షాల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకే (క్వింటాల్‌కు రూ. 2400) ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని ఆళ్లగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో పర్యటించిన ఆయన, అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం రైతులు, మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రైతుల ఆవేదనను వ్యక్తం చేశారు.

**అకాల వర్షాల దెబ్బ తీవ్రం** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. పంటల్లో మొలకలు వచ్చి, గింజల రంగు మారిపోయిందని, రైతులు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

**కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి** కేంద్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 2400 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభం కాలేదని గంగుల నాని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**తేమ, మొలకలతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలి** మొలక వచ్చిన గింజలైనా, తేమ (మాయిశ్చర్) ఉన్న పంటలైనా సంబంధం లేకుండా ప్రతి గింజనూ మద్దతు ధరకే కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని గంగుల నాని స్పష్టం చేశారు. "ఇలా చేయకపోతే రైతులు పూర్తిగా కూలిపోతారు" అని ఆయన హెచ్చరించారు.

**పెట్టుబడులు సగం కూడా తిరిగి రావడం లేదు** రైతులు ఎకరాకు రూ. 25,000%--%30,000 వరకు ఖర్చు పెట్టినా, 30 క్వింటాళ్ల దిగుబడి రావాల్సింది 15 క్వింటాళ్లకే తగ్గిపోయిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం దళారులు కేవలం రూ. 1600%--%1700లకే పంటను కొనుగోలు చేయడానికి చూస్తున్నారని, ఈ రేట్లకు అమ్ముకుంటే రైతులకు పెట్టుబడి సగం కూడా తిరిగి రాదని గంగుల నాని ఆవేదన వ్యక్తం చేశారు.

**క్రాప్ ఇన్సూరెన్స్‌పై ఆందోళన** గతంలో ప్రభుత్వం క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించి, ఇలాంటి సమయంలో రైతులకు మద్దతు ఇచ్చేదని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు బీమా డబ్బులు రాకపోవడంతో పాటు మద్దతు ధర కూడా లేకపోతే రైతులు ఎటు తిరగాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సొంత పొలాల రైతులు మాత్రమే కాదు, కౌలు రైతుల (గొత్తలకిచ్చిన రైతుల) పరిస్థితి మరింత దయనీయంగా ఉందని వ్యాఖ్యానించారు.

**రైతులకు ఇబ్బంది చేస్తే పోరాటం తప్పదు** "కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేసిన తర్వాత కూడా అధికారులు లేదా దళారులు 'తేమ ఉంది, మొలకలు ఉన్నాయి' అంటూ రైతులను వేధిస్తే, మేము ఎందాకైనా పోరాడుతాం," అని గంగుల నాని హెచ్చరించారు. "రైతుల న్యాయం కోసం ధర్నాలు, దీక్షలు చేసినా వెనుకడుగు వేయం" అని ఆయన స్పష్టం చేశారు.



## నేడు ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

**అర్జీలు ఆన్లైన్ లో కూడా నమోదు చేసుకోవచ్చు**
**సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో, అక్టోబర్ 26, నంది పత్రిక:- నేడు (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## జీరో వేకెన్సీ పాలసీని ఆయుష్ డిపార్ట్మెంట్లో కూడా అమలు చేయాలి



**ఉమ్మడి జిల్లా ది మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ వినతి**

అనంతపురం, చీఫ్బ్యూరో అక్టోబర్ 26 నంది పత్రిక ప్రస్తుతం హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెలోరే డిపార్ట్మెంట్లో అమలవుతున్న జీరో వేకెన్సీ పాలసీని ఆయుష్ డిపార్ట్మెంట్లో కూడా అమలు చేయాలని ఉమ్మడి జిల్లా ది మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు ఆరోగ్య విద్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఆదివారం వారు జిల్లా కేంద్రంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ను కలసి రాష్ట్రంలో ఆయుష్ అభివ ృద్ధి కోసం క ృషి చేస్తున్నందుకు అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా మంత్రిని రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్ లో ఆయుష్ డిస్పెన్సరీస్ ఏర్పాటు చేసి, అందులో ఆయుష్ మున్సిపల్ మెడికల్ ఆఫీసర్ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. దీని ద్వారా ఆయుష్ వైద్యం ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తుందని మంత్రికి వారు వివరించారు. ఈ ప్రతిపాదనపై మంత్రి సత్య కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ 2026-27 సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ సంబంధించిన నేషనల్ ఆయుష్ మిషన్ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేస్తున్న స్టేట్ యాన్యువల్ యాక్షన్ ప్లాన్ లో అంశాన్ని పొందుపరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలోని ఐస్ డిస్పెన్సరీస్ లో ఖాళీగా ఉన్న 250 మెడికల్ ఆఫీసర్స్ మరియు 250 ఇతర సిబ్బంది పోస్టులు నియామకాల త్వరలో చేపడతామని మంత్రి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ సలహాదారులు డా. రాం కుమార్, రాష్ట్ర కార్యదర్శి డా. అశోక్ కుమార్ షిండే, అనంతపురం జిల్లా అధ్యక్షుడు డా. వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి డా. ముస్తాఖ్ అహ్మద్ ,కోశాధికారి డా. కె మాధవి మరియు ఇతర కార్యవర్గ సభ్యులు,అనంతపురం జిల్లా ఆరోగ్య భారతి కో ఆర్డినేటర్ శ్రీ మల్లికార్జున్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కుమారుడి నామకరణ వేడుక.. హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు/ఢిల్లీ, చీఫ్ బ్యూరో అక్టోబర్ 26:నంది పత్రిక కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కుమారుడి నామకరణ వేడుక ఢిల్లీ లో ఘనంగా జరిగింది. ఢిల్లీలోని అక్బర్ రోడ్డులో మంత్రి నివాసంలో జరిగిన వేడుకకు ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలతో పాటు, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరయ్యారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో కార్తీక మాసం మొదటి ఆదివారం రోజున విశేష పూజలు..!

**- దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు.**

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ**

పాణ్యం. ఎస్.కొత్తూరు. నంది పత్రిక. అక్టోబర్ 26. పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష? ఆధ్వర్యంలో కార్తీక మాసం మొదటి ఆదివారం సందరరేగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి గందం అభిషేక పూజలు, మహా రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందరరేగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన



భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు.

ఈ సందరరేగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ మాసాల్లోకెల్లా ఉత్తమైన మాసం కార్తీక మాసం. ఆధ్యాత్మికంగా దివ్యమైన కార్తీక మాసము స్నానములకు, వివిధ వ్రతములకు శు భప్రదమైనది. సర్వ మంగళకర మాసమైన కార్తీక మాసంలో శివ కేశవులను పుజిస్తారు. సూర్యోదయానికి ముందే బ్రహ్మ మూహుర్తంలో అభ్యంగన స్నానమాచరించి ఈ నెలలో వెలిగించే దీపం శుభకరం అని అన్నారు. కార్తీక మాసం మొదటి ఆదివారం సందరరేగా కొత్తూరు సుబ్బరాయునిలో ఉదయం నుంచి భక్తులు మరియు అయ్యప్ప స్వాములు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులు అందరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తుల రద్దీ ద ృష్ట్యా క్యూలైన్లను ఏర్పాటు చేశారు, మరియు సుదూర



ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన వసతిని ఏర్పాటు చేశారు.

అంతేకాకుండా గత రెండు సంవత్సరాల నుండి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ, ఈవో రామక్రిష? ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ప్రజల అప్రమత్తంగా ఉండాలి.. ఎంపీడీవో గోపికృష్ణ

## మండల కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



జూపాడుబంగ్లా: అక్టోబర్: 26: (నంది పత్రిక) ఈనెల 26 నుంచి 29 వరకు తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో మండలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో గోపికృష? చెప్పారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ భారీ వర్షాల ఈనెల 26,27, 29, తేదీల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఉత్తర్వల మేరకు మండల కేంద్రంలోనూ కంట్రోల్ రూమును ఏర్పాటు చేశామన్నారు. 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన, చెట్లు కూలిన, ప్రజా జీవనానికి ఇబ్బంది లేకుండా కార్యాలయం అధికారులకు సిబ్బందికి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1: కంప్యూటర్ ఆపరేటర్ ఎస్. సందీప్ కుమార్ ఫోన్ నెంబర్ 9959270845, 2:జూనియర్ అసిస్టెంట్, ఎస్.అన్వర్ సదాత్ ఫోన్ నెంబర్7780300061, 3:కంప్యూటర్ ఆపరేటర్ బి. రమేష్ బాబు 779963242 గ్రామాల్లో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నప్పుడు సమాచారం తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

## చర్చి నిర్మాణానికి రెండవసారి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



ఎమ్మిగనూరు అక్టోబర్ 26(నంది పత్రిక) నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామం నందు నూతనంగా నిర్మిస్తున్న టీవీఎం చర్చి నిర్మాణానికి ఎమ్మిగనూరు పట్టణంలో నివసిస్తున్న హాలహర్వి గ్రామానికి చెందిన కీ శే మద్రి దేవసహాయం (విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్) కుమారుడు మద్రి ప్రవీణ్ కుమార్ (టీచర్) లక్ష రూపాయలు చర్చి నిర్మాణం కొరకు విరాళాన్ని ఆదివారం సంఘ కాపరి జాన్ మోజెష్ మరియు చర్చి సంఘ పెద్దలకు అందజేశారు.విరాళం అందజేసిన ఉపాధ్యాయులు మద్రి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చర్చి నిర్మాణానానికి సహాయం చేయడం దేవుడు ఇచ్చిన తలాంతులు బట్టి అద ృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ సందరరేగా సంఘ కాపరి మాట్లాడుతూ మద్రి ప్రవీణ్ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని మంచితనం,సహాయగుణం కలిగిన వ్యక్తులు కొత్తగా నిర్మిస్తున్న చర్చికి సహాయం చేయాలని అన్నారు.విరాళం అందించిన ఆయన ఇదివరకే లక్ష రూపాయలు,180 సిమెంట్ బస్తాలు మరలా ఈరోజు రెండవసారి లక్ష రూపాయలు సహాయం చేయడం జరిగిందన్నారు.ఆయనను వారి కుటుంబాన్ని దేవుడు దీవించును అని ఈ సందరరేగా మద్రి ప్రవీణ్ కుమార్ కు సంఘస్తుల ఎదుట అభినందనలు తెలియజేశారు.విరాళం అందించిన ప్రవీణ్ కు సంఘ పెద్దలు శాలువా కప్పి,పూలమాలవేసి సన్మానించారు.అనంతరం స్థానిక సంఘ కాపరి ప్రత్యేక ప్రార్థన చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు,సంఘస్తులు,యువకులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ కు తీరని అన్యాయం...



**ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వంట కార్మికులకు తీరని అన్యాయం జరుగుతోంది, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, మహిళ, ప్రజా సంఘాల నేతలు, రౌండ్ టేబుల్ సమావేశం**

ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 26( నంది పత్రిక ) వెంకటాపూర్ ( రామప్ప) మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వంట కార్మికుల సమస్యల, పరిశీలన కోసం జంపాల రవీందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యార్థి,మహిళ,ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నేతలు, ఎస్ టి యు ,జిల్లా ప్రధాన కార్యధర్శి, ఏళ్ళ మధుసూదన్, హమీద్, టి టి యు , ఎండి సర్వర్ అహ్మధ్, ఎమ్మార్పీఎస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక శ్యామ్,,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యండి అహ్మద్ పాష,భవణ నిర్మణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యధర్శి కొక్కుల రాజేందర్,మాట్లాడుతూ పాఠశాలలలో గత 24 సంవత్సరాలుగా,వంట కార్మికులుగా పనిచేస్తూ, వారి సొంత డబ్బులతో వంటలు చేస్తూ నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్న వంట కార్మికులకు, వంట బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉంటే, ఎలా వంటలు చేస్తారు అన్నారు, అలాగే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ చార్జీలు,ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరలకు చాలా వ్యత్యాసం ఉన్నందున నాణ్యమైన భోజనాలు అందించలేకపోతున్నారు అన్నారు, అలాగే అతి తక్కువగా వచ్చేతనాలు కేవలం 3000 రూపాయలు, అందులో కేంద్ర ప్రభుత్వం అయితే కేవలం 600 రూపాయలు మాత్రమే చెల్లిస్తూ, ఆ వేతనాలు కూడా నెలలకు నెలలు పెండింగ్లో ఉండడం మూలాన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు, అదీ కాక, మెనూ చార్జీలు పెంచకుండా,ఈ మధ్యలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, ఒకే కర్రీకి డబ్బులు చెల్లిస్తూ, రెండు కర్రీలు వండాలి అని చెప్పడం కోడిగుడ్డుకు ఆరు రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తే, మార్కెట్లో రూపాయలు ఏడు నుండి, ఎనిమిది వరకు లభిస్తుంది,మరి ఈ వ్యత్యాసంతో వారానికి మూడు కోడిగుడ్లు ఎలా అందిస్తారు అన్నారు, అది



కాక పాఠశాలలో డ్వాక్రా గ్రూపుల పేరుతోని అలాగే కొందరు ప్రథోనోపోధ్యాయులు కూడా వండితే వండండి లేకుంటే వెళ్ళండి అని మానసిక వేదనకు గురి చేయడం చాలా అన్యాయం అని వాపోయారు, కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రూ,,10,000/- చెల్లించాలని,అలాగే వంట సరుకులు పూర్తిగా ప్రభుత్వమే సరఫరా చేయాలి,లేదా ప్రతి విద్యార్థికి మెనూ ఛార్జి రూపాయలు 25లు చెల్లించాలని కోరారు, అలాగే ప్రధానోపాధ్యాయులు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, ఇతరత్రా ప్రజాసంఘాల నాయకులు, వంట కార్మికులకు మీద ఒత్తిడి చేయకుండా వారికి సహకరించాలని పిలుపునిచ్చారు, వంట కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు మేమంతా మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు,ఈ సమావేశంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యధర్శి గున్నాల రాజకుమారి, పోరెడ్డి ప్రమీల, కమలక్క, రాధక్క, గడ్డం భారతి, కుడుముల సమ్మక్కరాధిక,, తొమ్మిది మండలాల కమిటీల సభ్యులు పాల్గొన్నారు

## మండ్లేములో గ్రామ సభ నిర్వహించిన ఎస్సై మల్లికార్జున



జూపాడు బంగ్లా,అక్టోబర్ :26 :(నంది పత్రిక ): జూపాడు బంగ్లా మండలంలోని మండ్లేము గ్రామంలో గ్రామపెద్దలతో కలిసి ఎస్సై కె.మల్లికార్జున గ్రామ సభ నిర్వహించారు. ఈ సందరరేగా ఎస్సై కె. మల్లికార్జున మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఫోక్స్ చట్టం గురించి వివరించడం చిన్నపిల్లలు మహిళలపై అఘాయిత్యాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి






**కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధం కండి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం,, ఏఐటీయూసీ, జిల్లా ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్**

ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 26( నంది పత్రిక) వెంకటాపూర్(రామప్ప) మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో, బండి నర్సయ్య అధ్యక్షతన జరిగిన,ఏఐటీయూసీ వెంకటాపూర్ మండల మహాసభకు, ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ, జిల్లా ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్ ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ, 1920 అక్టోబర్ 31వ తేదీన ఆవిరభించిన ఏఐటీయూసీ 105, సంవత్సరాలు దాటుకొని అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న,44 కార్మిక చట్టాలను,కార్పోరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా, నాలుగు కోడ్స్ గా కుదించిన,కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం,సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, నరేంద్ర మోడీ ప్రభుత్వం,ఎన్నికల ముందు స్విస్ బ్యాంకులో మూలుగుతున్న నల్లధనాన్ని తీసుకువచ్చి, ప్రతి కుటుంబానికి 15 లక్షలు అందిస్తామని చెప్పిన వాగ్దానం ఏమైంది అన్నారు, అలాగే కార్మిక వర్గానికి, సుప్రీంకోర్టు నిర?యించిన ప్రకారంగా సమాన పనికి సమాన వేతనాలు ఎందుకు చెల్లించడం లేదు అన్నారు,మధ్యాహ్న భోజన వంట కార్మికుల కైతే, కేవలం నెలకు రూపాయలు 600 మాత్రమే చెల్లిస్తూ, శ్రమ దోపిడీకి గురిచేస్తుంది అన్నారు, అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అందిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం,12 సంవత్సరాలలో ఎన్ని కోట్ల ఉద్యోగాలు ఇచ్చిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, దానితో పాటు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న,భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును, ప్రైవేటుపరం చేసి భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేస్తుంది అన్నారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక వర్గానికి అధికారంలోకి రాగానే కనీస వేతనాలు అందిస్తామని చెప్పి, ఇప్పటికీ అమలు చేయడం లేదు అన్నారు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్,థర్డ్ పార్టీ విధానం విరమించుకొని,అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు, స్కీం వర్కర్ల అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు,హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును తిరిగి ప్రభుత్వం ద్వారానే నిర్వహించాలని డిమాండ్ చేశారు, అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర్లకు చెల్లిస్తామన్న డబ్బులు, ఇప్పటికీ చెల్లించడం లేదు అన్నారు, పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రూపాయలు 10000 చెల్లిస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని, పాఠశాలలలో స్కావెంజర్లుగా పనిచేస్తున్న కార్మికులకు, 10,000 వేతనాలు చెల్లిస్తూ, నేరుగా వారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు, రెండవ ఏఎన్ఎంలు, అంగన్వాడి,ఆశ, కార్యకర్తలను రెగ్యులర్ చేయాలని కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు, ట్రాక్టర్, ఆటో, రంగాల్లో పనిచేస్తున్న డ్రైవర్లు,అందరికీ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, కనీస వేతనాలు సాధించుకోవడం కోసం అన్ని రంగాల కార్మికులు, ఐకమత్యంతో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్నవారు హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు గాలి సమ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేందర్, మధ్యాహ్న భోజన వంట కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, స్కావెంజర్స్ యూనియన్ జిల్లా నాయకులు లావణ్య, ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా నాయకులు తోట సంపత్, ములుగు, ఏటూరు నాగారం, మంగపేట, వెంకటాపురం, మండల ఏఐటీయూసీ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, గుంజే శ్రీనివాస్, పోరెడ్డి ప్రమీల, గడ్డం భారతి, కుడుముల సమ్మక్క,జిల్లా ఉపాధ్యక్షురాలు అజిత, విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాగర్,రాధ, రాధిక, స్వరూప,నర్సయ్య, శ్రీనివాస్, స్వరూప, పార్వతి, సుశీల, రామలక్ష్మి,గుర్రం రమేష్, గుర్రం మురళి, దేవేందర్, నర్సయ్య, వీరస్వామి, నూటా యాభై మంది కార్మికులు పాల్గొన్నారు,



## మోసం చేసిన వ్యక్తి ఇంటి ముందు బైఠాయించిన బాధితురాలు



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 26,నంది పత్రిక ఏలుకుంటానని మాటఇచ్చి బాధితురాలును లొంగదీసుకుని రహస్యంగా పెళ్లి చేసుకున్నాడు. తీరా కుటుంబ సభ్యులు ఒప్పుకోకపోవడం తో మటమార్చాడు, అందుకు బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఆళ్లగడ్డలోని మోసం చేసిన వ్యక్తి ఇంటిముందు బైఠాయించింది. వివరాలలోకి వెళితే రుద్రవరంకు చెందిన అరుణకుమారి అదే మండలం లోని ఆలమూరు సచివాలయంలో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తోండేది. అదే సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న సైపుద్దీన్ అనే వ్యక్తి అరుణను మాయమాటలతో లోబరుచుకొని పెళ్లి చేసుకోని, ఆమె వద్ద నుంచి అందిన కాడికి డబ్బు తీసుకొని అవసరం తీరాక ఇప్పుడు తన ఎవరో తెలియదు అంటూ దురాషేలాడడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. పోలీసుల కేసు నమోదు చేయగా కేసు నుంచి తప్పించుకునేందుకు ఆ అమ్మాయిని మళ్లీ మాయమాటలతో మోసం చేసి కేసు నుండి బయటపడేందుకు ప్రయత్నాలు చేస్తుండటంతో బాధితురాలు మాలల సంక్షేమం, అభివ ృద్ధి సంఘం నాయకులను కలిసి తన భర్త ఇంటి ముందు ధర్నాకు దిగింది. అయితే కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఇలాంటి చర్యలు చేపట్టకూడదని ఆళ్లగడ్డ పట్టణ ఎస్సై నగీన సర్దిచెప్పి బాధితులను అక్కడి నుండి పంపించింది. ఈ సందరరేగా మాలల సంక్షేమం, అభివ ృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పరిణయం సుధాకర్ మాట్లాడుతూ మైనార్టీలు ఎంతో పవిత్రులుగా ఉంటారని ప్రతిరోజు ఐదు పూటల నమాజ్ చేసే వారు ఇలా ఒక దళిత మహిళను మాయమాటలతో లోపర్చుకోవడం దారుణం అన్నారు. ఆమె ధన,మానాలను దోచుకున్న వ్యక్తిని కటినంగా శిక్షించాలన్నారు. అలాగే బాదిత మహిళా అరుణకుమారికి న్యాయం జరిగేంత వరకు రాజ్యాంగబద్ధంగా తమ సంఘం అండగా నిలబడుతుందని ఆయన తెలిపారు.



సోమవారం 27 -10 -2025

# మొంథా తుఫాన్ కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా పటిష్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**



ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబర్, 26 :నంది పత్రిక మొంథా తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లాలో ఎలాంటి ఆస్థి, ప్రాణ నష్టాలు కలగకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లను ఆదేశించారు. మొంథా తుఫాన్ పరిస్థితిపై జిల్లాలో పరిస్థితిని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఆదివారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లను మంత్రి పార్థసారధి టెలిఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన మొంథా తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్నందున, రాబోయే 3 రోజులపాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలలోని వయో వృద్దులు, గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులు, చిన్నపిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తీవ్రమైన గాలులు, భారీ వర్షాలకు హోర్డింగ్లు, స్థంబాలు వంటివి నెలకొరిగే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు, పారిశుధ్యం,విద్యుత్ సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కరించాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో సహాయ చర్యలు కేంద్రాలు పక్కాగా ఏర్పాటు చేయాలని, జిల్లా, మండల అధికారులు సమన్వాయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ,రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్,అగ్రికల్చర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్%డ%బి, అధికారులందరూ అప్రమత్తతో ఉండి సమన్వయంతో పని చేసి నివారణ చర్యలు నిర్వహించాలన్నారు. భారీ వర్షాల కారణంగా వాగులు, కల్వర్టులు, కాజ్ వే ల వద్ద వరద నీటి ఉధృతి కారణంగా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా, మండల స్థాయిలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేసి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, , త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో ఉద్యాన వనాలు, ఆపరాలు,కూరగాయలు, వరి.తదితర పంట నష్టము కలుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎంత మేర నష్టం వాటిల్లిందో పూర్తి వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయలన్నారు. వర్షాల కారణంగా చెట్లు కూలి రవాణా సౌకర్యాలకు అంతరాయం కలగకుండా తక్షణమే చెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొంటానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ తీరం దాటే సమయంలో తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ సమయంలో ప్రజలను సాధ్యమైనంత మేర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, బయట ప్రదేశాలలు, చెట్లు కింద నిలబడ వద్దని, నదులు, చెరువులవద్ద ఉండవద్దని మంత్రి ప్రజలకు విజ?ప్తి చేశారు. అనుక్షణం ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి పార్థసారధి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా తుఫాన్ పరిస్థితిని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లు మంత్రి పార్థసారథికి వివరించారు.

# సబ్సిడీపై బుడ్డ శెనగ పంపిణీకి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం..!



కడపచీఫ్ బ్యూరో, అక్టోబర్ 26 నంది పత్రిక: రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన బుడ్డ శెనగ విత్తనాలను రైతులకు సబ్సిడీ పై అందజేసేందుకు కొరకు ఆదివారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని.. జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్రా నాయక్ తెలిపారు. వైస్సార్ కడప జిల్లాకు రబీ సీజన్ లో 37641 క్వింటాల్స్ రాయితీపై రైతులకు పంపిణీ చేయడానికి బుడ్డ శనగ విత్తనాలు కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా 14 మండలాలలో 95 రైతు సేవా కేంద్రాలలో 5801 మంది రైతులు 5403.6 క్వింటాల్ల శనగ విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కేవలం సోమవారం, మంగళవారం వరకు మాత్రమే జరుగుతుందన్నారు. బుధవారం నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉండదని, కేవలం రైతులకు విత్తనం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈ విషయాన్ని గమనించి.. ఈ అవకాశం తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# “మొంథా తుపాను” ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలి.



**జిల్లాలో ఎక్కడ కూడా ఏ ఒక్క ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి**

**తుఫాను దృష్ట్యా కార్తీక మాసం సందర్భంగా పేరుపాలెం బీచ్ లో భక్తుల సముద్ర స్నానాలకు అనుమతి లేదు**

**జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**08816 - 299219**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 26, నంది పత్రిక ఆదివారం కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి “ మొంథా తుఫాన్” ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకునే సన్నద్ధత ఏర్పాట్లపై రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా, డివిజనల్ స్థాయి అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మొంథా తుపాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు. రేపటి నుండి మూడు రోజులు పాటు జిల్లాలో భారీగా వర్షాలు కురియనున్న ద ృష్ట్యా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను తీవ్రత ద ృష్ట్యా జిల్లాలో ఎక్కడ ప్రాణ, ఆస్తి జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగా నరసాపురం డివిజన్లో 10, తాడేపల్లిగూడెం డివిజన్లో 8, భీమవరం డివిజన్లో 10 పునరావాస కేంద్రాలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. తుఫాను తీవ్రత, భారీ వర్షాల ద ృష్ట్యా మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. పునరావాస కేంద్రాల వద్ద త్రాగునీరు, భోజన సౌకర్యం తోపాటు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో రాబోయే వారం రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులను ఆయా ప్రాంతాలలో సిద్ధం చేసి ఉంచాలన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడాలని, ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులను తిరిగి ఒడ్డుకు తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా జిల్లాలో ఉప విద్యుత్ కేంద్రాల వద్ద ముందస్తుగా జనరేటర్లు, డీజిల్ సిద్ధంగా ఉంచుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనాల నుండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు ముందస్తుగా బలహీనంగా ఉన్న కాలువ గట్లు, నదీ పరివాహక ప్రాంతం గట్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. బలమైన ఈదురు గాలులు మూలంగా రోడ్లపై చెట్లు పడిపోతే సత్వరమే వాటిని తొలగించి రవాణాకు ఇబ్బంది లేకుండా చూసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత గ్రామాలలో ప్రజలకు నిత్యవసర సరుకులైన రైస్, షుగర్, పాలు, ఉల్లిపాయలు, కూరగాయలు, వంట నూనెలు కొరత లేకుండా అందుబాటులో ఉండే విధంగా చూడాలని పౌరుసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక శాఖ బోట్లు, లైఫ్ జాకెట్లు, నిల్వ ఉన్న నీటిని తోడేందుకు మోటార్ ఇంజన్లను సిద్ధంగా ఉంచాలన్నారు భారీ వర్షాల వల్ల నీరు సాఫీగా ప్రవహించేందుకు వీలుగా డ్రైనేజీలను శుభ్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. పునరావాస కేంద్రాల వద్ద, హాస్పిటల్స్, మొబైల్ టవర్ల వద్ద విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా ఉండేందుకు జనరేటర్ లను సిద్ధం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. పల్లపు ప్రాంతాలలో నీట మునిగిన ఇళ్ల వద్ద నుండి నీరును బయటకు తోడేందుకు మోటార్లు సిద్ధం చేసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. మండల స్థాయి కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాను తీవ్రతను ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయి ప్రత్యేక అధికారుల సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు పేరుపాలెం బీచ్ లో సముద్ర స్నానాలు, గోదావరి నదిలో స్నానాలు ఆచరించకుండా తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. తుఫాను కు సంబంధి క్షేత్రస్థాయిలో ఏ విధమైన సమస్యలు ఉన్న కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలి అన్నారు. తుఫాను కారణంగా వాతావరణ శాఖ రానున్న మూడు రోజులలో భారీ వర్షాల హెచ్చరికల చేసిన నేపథ్యంలో ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తతతో పూర్తి సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఈ గూగుల్ మీట్లో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, సిపిఓ కే.శ్రీనివాసరావు, డీఎస్ఓ ఎన్.సరోజ, జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తాసిల్దారులు, ఎండిఓ లు తదితరులు పాల్గొన్నారు..



# క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నకిలీ మద్యాన్ని అరికట్టవచ్చు: ఎన్ఎండి ఫయాజ్



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 27 . (నంది పత్రిక ):గోస్పాడు ... మద్యం కొనుగోలులో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నిజమైన బ్రాండ్, దుకాణం వివరాలు, మద్యం పూర్తి వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ప్రజలకు సూచించారు. టీడీపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ఎండి ఫయాజ్ ఈరోజు గోస్పాడులోని లక్ష్మీ వైన్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడి మద్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫయాజ్ మాట్లాడుతూ.. ప్రజలంతా క్యూఆర్ కోడ్ ను స్కానింగ్ చేయడం ద్వారా ఏది నకిలీ మద్యం, ఏది మంచి మద్యం అనే తేడాను గుర్తించాలని కోరారు. ఈ క్యూఆర్ కోడ్ విధానం ద్వారా నకిలీ మద్యం అమ్మకాలను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. క్యూఆర్ కోడ్ లేని లేదా నకిలీ మద్యం కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఫయాజ్ తెలిపారు. అక్రమంగా తయారు చేసిన మద్యం సేవించడం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పాటు ప్రాణాపాయాలు కూడా సంభవించే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. అలాగే, అనుమానాస్పద మద్యాన్ని నివారించడానికి ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ ఎక్సయిజ్ సురక్ష యాప్‌ను ప్రతి ఒక్కరూ ఉపయోగించాలని ఎన్ఎండి ఫయాజ్ కోరారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, భద్రంగా ఉండాలంటే ఈ యాప్‌ను తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి , కేవల్ దీపక్ రెడ్డి , సర్పంచ్ బాలన్న , రంగ శేఖర్ రెడ్డి , కామిని మల్లికార్జున , ప్రసాద్ రెడ్డి , మనోజ్ తదితరులు పాల్గొన్నారు



# నంద్యాలలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ సీఐ.

## 22 మంది మైనర్లకు కౌన్సిలింగ్ మరియు ఒక్కొక్కరికి 5,000/- జరిమాన....

## నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా


నంద్యాల క్రైం, అక్టోబర్ 26, నంది పత్రిక:- రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్పీ ఎం.జావళి సూచనలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా గారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు పట్టణ కేంద్రంలో మైనర్లు వాహనాలు నడపడం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా 22మంది మైనర్లు చట్టవిరుద్ధంగా 2 వీలర్స్ వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి, ఒక్కొక్కరికి 5,000/- జరిమాన విధించడంతో పాటు వారిని తల్లిదండ్రులు, సంరక్షకులను స్టేషన్ వద్దకు పిలిపించి రహదారి భద్రత, మైనర్ల వాహన నడపడం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు మరియు బాధ్యతగల పర్యవేక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. అదనంగా, మైనర్లకు ట్రాఫిక్ నియమాలు మరియు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గారు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.



# బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ జయప్రదం చేయండి

## -వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పిలుపు

మడకశిర నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 26: పట్టణంలోని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం నేడు అనగా 27 వ తేది సోమవారం మడకశిర పట్టణ పరిధిలో ని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 18 మంది శాసనసభ్యులు, మరియు పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్న కారణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే ప్రక్రియలో భాగంగా మడకశిర శాసనసభ్యులు శ్రీ ఎమ్మెస్ రాజు, మరియు మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మెళ వాయి, గోవిందపురం, గంగులవాయి పాళ్యం మరియు కదిరేపల్లి గ్రామ పంచాయతీలలో ఆంధ్రప్రదేశ్ కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ వివిధ గ్రామాల పరిధిలో సన్నాహక సమావేశాలు నిర్వహించి ఈ కార్యక్రమంలో అత్యధికంగా ప్రజల్ని భాగస్వామ్యం చేసే విధంగా నాయకులకు, కార్యకర్తలకు దిశ, నిర్దేశం చేయడం జరిగిందని స్థానిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒక్కరిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు.



# శ్రీ అయ్యప్పస్వామి విగ్రహ విరాళం: తెల్లపాడు గ్రామస్తుల అపూర్వ భక్తి ప్రపత్తులు

## గురుస్వాములు కర్నాటి మద్దిరెడ్డి గూడపు రెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో





సిరివెళ్ల (నంది పత్రిక) కలసపాడు మండలం: కడప జిల్లా, కలసపాడు మండలం, తెల్లపాడు గ్రామంలో అయ్యప్పస్వామి భక్తులు, మాలాధారులకు శుభవార్త. గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు అపూర్వమైన భక్తి భావంతో శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహాలను దాతలుగా అందించారు.

**విగ్రహ దాతల వివరాలు:** ఈ విగ్రహాలను అందించిన దాతలు: దేవసాని మోహన్ రెడ్డి, గూడపు రెడ్డి రమణారెడ్డి, దావీరెడ్డి వీరయ్య గారి నారాయణరెడ్డి, కొవ్వూరి శివ కుమార్, కొవ్వూరి గుర్రప్ప, గంగన్న పల్లె శంకర్ రెడ్డి, గోదావరి దస్తగిరి, నాలి పాపయ్య, మరియు సిలకన్న. వీరి ఉమ్మడి దాత ృత్వంతో 14 అంగుళాల (14 ఇంచులు) అయ్యప్ప స్వామి విగ్రహాలు గ్రామానికి సమకూరాయి.

**గ్రామ పంచాయతీ నిర్ణయం, పూజా కార్యక్రమాలు:** ఈ విగ్రహాలను తెల్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఎవరైనా అయ్యప్ప స్వామి పూజ, లేదా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుంటే, ఆయా పూజా వేదికలకు తరలించి పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు గ్రామస్తులు నిర?యించారు. ఈ విగ్రహాల ద్వారా అయ్యప్ప స్వామికి ప్రతిరోజూ అభిషేకాలు, ఇతర నిత్య పూజా కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహించబడుతున్నాయి. ఈ అరుదైన భక్తి కార్యాన్ని గ్రామస్తులు, అయ్యప్ప మాలధారులు అభినందిస్తున్నారు. దాతలకు గ్రామ ప్రజలు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ విగ్రహాల కారణంగా గ్రామంలో భక్తి వాతావరణం మరింత పెరిగిందని అయ్యప్ప భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అక్టోబరులో వెల్లువెత్తిన టూవీలర్ అమ్మకాలు...

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0, పండగ సీజన్ డిమాండ్ కలిసి రావడంతో ద్విచక్ర వాహన మార్కెట్ కొత్త ఉత్సాహంతో దూసుకెళుతోంది. అక్టోబరు నెలలో ఏకంగా 18.5 లక్షల (1.85 మిలియన్) వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. ఈ ఏడాదిలో ఒక నెలలో నమోదైన అత్యధిక రిజిస్ట్రేషన్లు ఇవే కావడం విశేషం. వాహన్ పోర్టల్ డేటా ప్రకారం ఈ విషయం వెల్లడైంది. ఇటీవల జీఎస్టీ 2.0 విధానంలో భాగంగా 350%ఎ% ఇంజిన్ సామర్థ్యం వరకు ఉన్న మోటార్‌సైకిళ్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి ప్రభుత్వం తగ్గించింది.

# ఘనంగా పెనుగొండ మూల మైసమ్మ ప్రతిష్టాపన.

**ముఖ్యపాత్ర పోషించిన ఆటో యూనియన్.**
**కుల మత బేధం లేకుండా పాల్గొన్న ప్రజలు.**
**అమ్మకోసం స్వచ్ఛందంగా వచ్చిన విరాళాలు.**
**చందాలు, దాతల సాయంతో మైసమ్మ తల్లికి ఏర్పడిన సన్నిధి.**
**వేద మంత్రాల నడుమ ఆలయంలో కొలువుదీరిన మూలమైసమ్మ.**
**మొక్కులు చెల్లించుకున్న పెనుగొండ ప్రజలు.**
**అందరిని చల్లంగా కాపాడాలంటూ వేడుకోలు.**

కేసముద్రం, అక్టోబర్ 26(నంది పత్రిక): కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో అత్యంత వైభవంగా మూల మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. అనాదిగా మైసమ్మని కొలుస్తున్న ప్రజలు తాజాగా నూతన గుడి నిర్మించి విగ్రహ ప్రతిష్ట నిర్వహించినట్టు పెనుగొండ ఆటో యూనియన్ తెలిపింది. గ్రామంలో కొన్ని ఏండ్లుగా మూల మైసమ్మని కొలుస్తున్నారు. చుట్టుపక్కల చెలక వాళ్ళు, ఆటో కార్మికులు అమ్మవారికి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. మొన్నటి వరకు ఓ చెట్టు కింద ఉన్న అమ్మవారు, కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా, ఆ దారి వెంట పోయే ప్రయాణికులు క్షేమంగా గమ్య స్థానాలకి పంపించే అమ్మగా, ముఖ్యంగా పెనుగొండ ఆటో యూనియన్ కార్మికులు చల్లని తల్లిగా కొలుస్తూ వస్తున్నారు. ఇదే తరుణంలో వానకి తడుస్తూ, ఎండకి ఎండుతూ ఉన్న తల్లికి ఓ గుడి నిర్మించాలని నిర?యించిన ఆటో యూనియన్ అనుకున్నదే తడువుగా ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామంలో విరాళాలు సేకరించడమే కాక ప్రతీ ఆటో కార్మికుడు ముందుపడి వాళ్లకు తోచిన సాయం చేసి, ప్రజల నుండి చందాలు సేకరించారు. వచ్చిన నగదుతో అమ్మవారికి గుడి నిర్మాణం చేపట్టి పూర్తి చేసారు. శ్యామ్ ప్రసాద్ అమ్మసన్నిధికి స్థలం ఇవ్వగా, శివతార అమ్మవారి విగ్రహాన్ని అందించారు. కేసముద్రంకి చెందిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ దేవాలయానికి గ్రిల్స్ అందించగా, దుబాకుల వెంకన్న బెస్మెంట్, పిల్లర్స్ లెవల్ వరకు సొంతంగా పనులు చేపట్టారు. అలా మొదలు పెట్టిన కార్యంలో గ్రామంలోని ప్రజలు, పుర ప్రముఖులు, చిన్నలు, పెద్దలు అన్ని రాజకీయ పక్షాలు, కులాలు, మతాలకు అతీతంగా అమ్మవారికీ విరాళం ఇచ్చి ఆలయ నిర్మాణానికి తోడ్పాటును అందించారు. సర్వాంగ సుందరంగా నిర్మాణమైన అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్టను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ఇంటింటి నుండి మంగళ హరతులు ఇచ్చి అమ్మకి స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రాలనడుమ అమ్మవారి విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా పెనుగొండ ఆటో యూనియన్ నేతలు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కుల మత బేదాభిప్రాయం లేకుండా గ్రామ ప్రజలు పౌరులు ఈ కార్యంలో పాలు పంచుకున్నట్టు ఆటో యూనియన్ వెల్లడించింది. వంద రూపాయలు మొదలు వేల రూపాయల వరకు అమ్మవారికి విరాళం వచ్చినట్టు చెప్పారు. అత్యంత వైభవోపేతంగా హెూమాలు నిర్వహించినట్టు ఆటో యూనియన్ తెలిపింది. ప్రతిష్ట కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్మికులు, గ్రామ ప్రజలు, పెద్దలు చిన్నలు, రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు మహానంది క్షేత్రంలో జలహారతి కార్యక్రమం



మహానంది,అక్టోబర్ 26 (నంది పత్రిక):- కార్తీకమాసం సందర్భంగా సోమవారం సాయంత్రం మహానంది క్షేత్రంలో జల హారతి కార్యక్రమాన్ని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.ఆయన మాట్లాడుతూ ముందుగా గంగాదేవికి షోడశోపచార పూజ చేసి సారే సమర్పించిన అనంతరం ప్రత్యేక హారతుల కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.మహానంది పుణ్యక్షేత్రంలో స్వయంబుగా వెలసిన పరమ శివుని చెంతనుండి నిరంతరంగా గంగాదేవి ప్రవహిస్తున్న విషయం తెలిసిందే. గత సంవత్సరం మొదటిసారిగా ప్రారంభించిన జలహారతి కార్యక్రమం భక్తులను ఎంతో భక్తిభావాన్ని పెంచింది.అదే క్రమంలో ఈ సంవత్సరం కూడా కార్తీకమాసం పూర్తి అయ్యేంత వరకు ప్రతి సోమవారం జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## వన్యప్రాణులను వేటాడితే కఠినచర్యలు



మహానంది అక్టోబర్ 26 (నంది పత్రిక ):- వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని అటవీశాఖ డీఆర్వో హైమావతి హెచ్చరించారు.అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహానంది గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో వన్యప్రాణులు, ఆడవుల గురించి అవగాహన కల్పించారు.ఎవరైనా వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవన్నారు.ఈకార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ నాగేంద్ర, ఎఫ్ బి ఓ రాణా ప్రతాప్,ప్రోటాక్షన్ వాచర్లు వున్నారు.

# జూబిలీహిల్స్ ఉప ఎన్నికలు

## పార్టీల మధ్య పోటా పోటీగా ప్రచారం...



జూబిలీహిల్స్ నంది పత్రిక జూబిలీహిల్స్ ఉప ఎన్నికలు బి ఆర్ ఎస్ మరియు కాంగ్రెసుల మధ్య ప్రచారం పోటా పోటీగా సాగుతున్నదని స్థానిక ప్రజలు నివ్వెర పోతూ, ఈ ఎన్నికలు లేడీకి కేడీకి మధ్యన జరుగుతున్నయని తర్జన బర్జన పడుతూ చివరకు లేడీ వైపు మొగ్గు చూపుతున్నారని, అట్టి ప్రతిష్టాత్మక ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం షేక్‌పేట్ డివిజన్‌లో పార్టీకి చెందిన మణికొండ కార్యకర్తలు ఆదివారం రోజున భారీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా బూత్ 24 లో నాయకులు జిషాన్, అజయ్, రూపా, బిందు, అశోక్, రవి, సాగర్, శ్రీకాంత్, రమేష్ పాల్గొనగా, 25 లో స్థానిక నాయకులు రవి, దాస్, ఆసిఫ్, ఇబ్రహీం, గుట్టమేది నరేందర్, షేక్ ఆరీఫ్, కిరణ్, బాబురావు, 26 లో స్థానికులు అంకమ్మ, జ్యోతి, పుష్ప, రాధిక, స్వప్న, వాసవి, వసంత్, నాయకులు ప్రభు, దేవి ప్రియా, 29 లో స్థానికులు వెంకటేష్, రాములు, కృషా?, యాదగిరి, ప్రభాకర్ లతో పాటు సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, గడ్డమీది శ్రీనివాస్, వెంకటేష్, తిరుపతి, శకీలా రెడ్డి, 30 లో వెంకటయ్య, మల్లేష్, యాది రావు, రత్నం, మొగిలి, ఎస్. మూర్తి, ఎస్. యాదగిరి, నవీన్ ఆలస్యం, శ్రీకాంత్ ఏరుపుల, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారనీ ప్రచార బాధ్యతలను నిర్వహిస్తున్న పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలిపారు.

# మొంథాతుఫాన్ ప్రత్యేక పర్యవేక్షణ అధికారిగా వి ప్రసన్న వెంకటేష్

భీమవరం: అక్టోబర్ 26, నంది పత్రిక మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లాకు కేటాయించిన ప్రత్యేక పర్యవేక్షణ అధికారి వి.ప్రసన్న వెంకటేష్ ఆదివారం రాత్రి జిల్లాకు చేరుకున్నారు ఆదివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు ప్రత్యేక అధికారి వి.ప్రసన్న వెంకటేష్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ కి రాహుల్ కుమార్ రెడ్డితో సమావేశమై జిల్లాలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు, ముందస్తుగా తీసుకున్న చర్యలపై సమీక్షించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్రత తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. అక్టోబర్ 28న "మోన్థా" తీవ్ర తుఫాను రూపంలో ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అప్రమత్తమైయి రాష్ట్రంలోని అన్ని తీర ప్రాంత జిల్లాలన్నింటికీ సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. వీరు తక్షణమే తమ తమ జిల్లాలకు చేరుకొని సైక్లోన్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటుచేసి, కలెక్టర్లతో సమన్వయంగా చర్యలు తీసుకుంటారు. దీనిలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాకు వి.ప్రసన్న వెంకటేష్ ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. వీరు తుఫాను సమయంలో ఉపశమన, రక్షణ, సహాయక చర్యలను సమన్వయంగా నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతి బాధిత కుటుంబానికి సాయం చేరేలా పర్యవేక్షించాలి. తుఫాను అనంతరం నష్టాల అంచనా, పరిహారం పంపిణీ, సాధారణ జీవనం పునరుద్ధరణ వరకు వీరు తమ బాధ్యతలు కొనసాగిస్తారు. వీరు అన్ని శాఖల మధ్య రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇంధనం, రోడ్లు %డ% భవనాలు, నీటివనరులు, ఆరోగ్యం సమన్వయంతో పర్యవేక్షిస్తారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఏదైనా సమాచారాన్ని ప్రత్యేక అధికారికి తెలియపరచవలసి ఉంటే ఈ నెంబర్ కు 8639541520 సంప్రదించాలని తెలిపారు.



# చుక్కలు చూస్తున్న వరంగల్-

## ములుగు జాతీయ ప్రధాన రహదారి ప్రయాణికులు

**కటాక్షపురం చెరువు వద్ద రోడ్డు మార్గం ఎప్పుడు పూర్తవునో?**
**ఆదివారం సాయంత్రం భారీ వాహన డ్రైవర్ కు పోలీసులకు తీవ్ర వాగ్వాదం?**
**ఒక దశలో పోలీసులపై దాడికి ప్రయత్నించిన లారీ డ్రైవర్?**
**పారిపోతున్న డ్రైవర్ ని పట్టుకున్న పోలీసులు**
**ఇప్పటికైనా రోడ్డు నిర్మాణం పనులను వేగవంతం చేయండి**
**జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**






హనుమకొండ/ ములుగు:( నంది పత్రిక) అక్టోబర్ 26: హైదరాబాద్-భూపాలపట్నం జాతీయ ప్రధాన రహదారి హనుమకొండ- ములుగు రోడ్డు మార్గంలో కటాక్షపురం చెరువు వద్ద రోడ్డు మార్గం పూర్తి కానందున వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు, అధికారులు ఈ మార్గంలోనే ప్రయాణించినప్పటికీ వారికి ఈ బాధలు ఎందుకు అర్థం కావడం లేదో అని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుందని, పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. కటాక్షపురం చెరువు మత్తడి పడితే ఆ రహదారి ఇక గోదారేనని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. జిల్లాల కలెక్టర్లు సైతం ఈ మార్గంలోనే ప్రయాణిస్తున్నప్పటికీ వారి సర్వాధికారాలను ఉపయోగించి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలనే ఆదేశాలు ఇవ్వనట్లు అనిపిస్తుందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. కిలోమీటర్ల మేర వాహనాలు ట్రాఫిక్ జామై పోలీసులు సైతం ఇబ్బంది పడే పరిస్థితి నెలకొన్నది. ఆదివారం సాయంత్రం ఓ భారీ వాహనం క్రమం తప్పిపోతున్న క్రమంలో పోలీసులు అడ్డగించగా ఆ లారీ డ్రైవర్ వారిపైనే దాడికి ప్రయత్నించాడు. పోలీసులు, అక్కడున్న యువకులు అతనిని పట్టుకున్నారు. ఏది ఏమైనా ఈ ప్రదేశంలో డ్రైవర్లు ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయం వాస్తవం. ఆ డ్రైవరు సహనం కోల్పోయాడా లేదా తాగి ఉన్నాడా అనేది తెలియరాలేదు. పోలీసులపై దాడికి దిగడం పట్ల అక్కడ ఉన్నవారు బాధపడ్డారు. ఈ ప్రదేశంలో ఎన్నో ఏళ్ల నుండి ఇబ్బంది పడుతున్న సందర్భంలో మరి ఇలాంటి పరిస్థితులకు పాలకులు, అధికారులే కారణమని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, మరియు ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



## పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి ఘన సత్కారం



నంద్యాల ప్రతినిధి అక్టోబర్ 26 (నంది పత్రిక):- ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం వారు కర్నూలు డీఈవో శామ్యూల్ అధ్యక్షతన పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.జనవరి 2025 నుంచి అక్టోబర్ 2025 వరకు పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు,ఎంఈఓలను కర్నూలు టౌన్ మోడల్ స్కూల్ నందు సత్కరించారు.ఈ సందరరేగా కోసిగి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్వీ.సుబ్బారాయుడు దంపతులను ఘనంగా సత్కరించి,జ్ఞాపికను అందజేశారు.

## వేతన చట్టం ప్రకారం వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి.

### వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గొడిశాల వెంకన్న

కేసముద్రం, అక్టోబర్ 26(నంది పత్రిక):1948 కనీస వేతనాల చట్ట ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి పెరిగిన ధరలు, సామాజిక, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా కనీస వేతనాల చట్టాన్ని సవరించి వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొడిశాల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో వ్యవసాయ కూలీలతో నిర్వహించిన సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ నిరుపేదలైన భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రతి ఏటా రూ.12 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసిందని, కానీ ఇప్పుడు ఉపాధి పనులు 20 రోజులు చేసిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తిస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రేషన్ కార్డులపై 14 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని, జాబ్ కార్డు ఉన్న వాళ్ళందరికీ పని కావాలని కోరిన వెంటనే ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు, సంక్షేమానికి ప్రత్యేక లేబర్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని, 57 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి నెలకు రూ.5 వేల పెన్షన్, వికలాంగుల, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, గీతా నేత వృత్తిదారులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈనెల 28 నుంచి నవంబర్ 10 వరకు వ్యవసాయ కార్మిక సంఘం గ్రామసభలు నిర్వహిస్తామని, కార్మికులంతా సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మికుల సంఘం నాయకులు నరేటి నారాయణ, సమ్మెట సక్కులు, మంచు విజయ, పద్మ, ఉప్పలమ్మ, రాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లాలో ముందస్తు విస్తృత ఏర్పాట్లు..






**ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధం**
**ముందస్తు మెడికల్ క్యాంపులు, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు**
**తుఫాను గాలుల కారణంగా పశువులకు వచ్చే గొంతువాపు వ్యాధి నివారణకు టీకాలు వేయడం జరిగింది.**
**నిత్యవసర వస్తువులు నిలువలు ఉంచడం, గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలను బలోపేతం చేయడానికి అవసరమైన మెటీరియల్ సిద్ధం**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరం చీఫ్ బ్యూరో: అక్టోబర్ 26,నంది పత్రిక. మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అంతట పూర్తి అప్రమత్తతతో అధికార యంత్రాంగం సన్నద్ధమైందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రానున్న తీవ్రమైన మొంథా తుఫాను ధ ృష్ట్యా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ జిల్లాలోని 07 అగ్ని మాపక కేంద్రాల పరిధిలోని 90 మంధి సిబ్బంధి అంధరిని అప్రమత్తంగా వుంచడంతో పాటు, అగ్ని మాపక వాహనములు మరియు అత్యవసర పరికరములు అన్నింటిని సిద్ధంగా వుంచడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 07 అగ్ని మాపక వాహనములు, 10 నీటిని తోడే యంత్రములు, 80 లైఫ్ జాక్కెట్స్, 40 లైఫ్ బాయ్స్, 30 రోప్ లు, చెట్లను నరకడానికి ఉపయోగించే యంత్రాలు 12 సిద్ధం చేయడం జరిగింది. ప్రత్యేకంగా చెట్లను నరకడానికి 12 బ ృంధాలతో 24 మందిని నియమించడం జరిగిందని తెలిపారు. అలాగే పునరావస కేంద్రాలను గుర్తించి సిద్ధం చేయడంతో పాటు మెడికల్ క్యాంపులను కూడా ముందస్తుగా ఏర్పాటు చేయడం జరిగింది. తుఫాను గాలులు సందర్భంగా పశువులలో వచ్చే గొంతు వాపు వ్యాధిని అరికట్టేందుకు ఈ హెచ్.ఎస్ వ్యాక్సినేషన్ వేయడం జరిగిందని తెలిపారు. నిత్యవసర వస్తువులకు ఇబ్బంది లేని విధంగా అవసరమైన స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసి ఆహార పదార్థాలను ముందస్తుగా నిల్వ ఉంచడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్.. 08816 299219, భీమవరం ఆర్డీవో కార్యాలయంలో .. 98484 13739, 87907 31315, నరసాపురం ఆర్డీవో కార్యాలయంలో 93911 85874, తాడేపల్లి ఆర్డీవో కార్యాలయంలో 93817 01036, 98497 12358 కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు ఏదైనా అత్యవసర సమాచారాన్ని తెలియజేయుటకు, సహకారాన్ని పొందడానికి కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. తుఫాను పరిస్థితులు చక్కపడే వరకు 24/7 కంట్రోల్ రూమ్ పని చేస్తాయన్నారు.

# నల్లదిబ్బ రోడ్డును పరిశీలించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.





**నల్లదిబ్బ రోడ్డు పనులకు త్వరలో మోక్షం.**
**రోడ్డు పరిస్థితిని పరిశీలించిన ఎంపీ.**
**బీటీ రోడ్డు నిర్మాణానికి హామీ.**

ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబర్ 26: నంది పత్రిక ఏలూరు పట్టణంలో అధ్వానంగా మారిన నల్లదిబ్బ- సాయినగర్ రోడ్డును త్వరలోనే బీటీ రోడ్డుగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాక ృష?(చంటి)తో కలిసి శనివారం సాయంత్రం స్థానిక వన్ టౌన్ 1%ండ%2 డివిజన్లో పరిధిలో నల్లదిబ్బ రోడ్డు మరియు సాయి నగర్ ఏరియాలోని రోడ్లను పరిశీలించారు ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్.ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తో కలిసి ఎంపీ ఈ రోడ్డుని పూర్తిగా పరిశీలించారు. కిలోమీటర్ పైగా నడుచుకుంటూ వెళ్లి రోడ్డు పరిస్థితిని పూర్తిగా పరిశీలించిన ఎంపీ, 50 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు పనులకు ప్రతిపాదనలు కూడా తయారు చేశామని, త్వరలోనే రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,%జుఖణా% చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు, అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ అమరావతి అశోక్, టిడిపి నాయకులు బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్ జున్నూరి కనక నరసింహారావు, డివిజన్ ఇంచార్జ్ లు తీయాల రవి ప్రసాద్, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో తీవ్రమైన గాలులు భారీ వర్షాలు వచ్చే అవకాశం మూడు రోజులపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి






## జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

కలిదిండి/ ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబర్, 26 : నంది పత్రిక కలిదిండి మండలం లొల్ల డ్రైన్ పై కూలిపోయిన వంతెనను ఆదివారం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కూలిపోయిన డ్రైన్ ను దాటే ప్రయత్నం చేయవద్దని, మొంథా తుఫాన్ కారణంగా కైకలూరు నియోజకవర్గంలో రాబోయే 3 రోజులపాటు తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అధికారులతో సహకరించి ముంపు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలను రావాలన్నారు. తూఫాన్ తీరం దాటే సమయంలో మంగళవారం తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, ఆ సమయంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దన్నారు. చెరువుల వంటి ప్రదేశాల వద్దకు వెళ్లవద్దని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా అధికారులు అప్రమత్తం చేయాలన్నారు. తూఫాన్ ప్రమాదం తొలగిన వెంట దెబ్బతిన్న వంతెన స్థానంలో మూడు రోజులలో తాత్కాలిక వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని, ప్రజల అప్రమత్తతతో ఉండాలన్నారు. ముఖ్యంగా లంక గ్రామంలోని మత్స్యకారులు చేపలు వేటకు వెళ్లవద్దని సూచించారు. తూఫాన్ సమయంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు పెదయడ్లగాడి వంతెన వద్ద వరద పరిస్థితిని కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు.

కలెక్టర్ వెంట జయమంగళ వెంకటరమణ, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, తహసీల్దార్, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రేపు ఏలూరుకు ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ రాక

ఏలూరు చీఫ్ బ్యూరో అక్టోబర్ 26 నంది పత్రిక 'మొంథా' తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో ముందస్తు ఏర్పాట్లను సమీక్షించేందుకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి మరియు ఏలూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు 27వ తేదీ (సోమవారం) ఉదయం ఏలూరు రానున్నారని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల ద ృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. మంత్రి ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ ను సందర్శించి తుఫాన్ తీవ్రత, ప్రభావం, మరియు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలను సమీక్షిస్తారు.

## తుఫాను నేపథ్యంలో ఈనెల 27 28 అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 26,నంది పత్రిక మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, అంగన్వాడీలకు అక్టోబర్ 27, 28 తేదీలను సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి రెండు రోజులపాటు సెలవు దినాలుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆదేశాలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ముంపు ప్రాంతాల అధికారులు తుఫాన్ సహాయక కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలలో క్లౌడ్ బరస్ట్.. ప్రజలను అప్రమత్తం చేయాలి**
**శిధిలావస్థలో ఉన్న భవనాలు, ఇళ్లను వెంటనే గుర్తించి సహాయక కేంద్రాలకు తరలించాలి**
**జాతీయ రహదారి వెంబడి జెసిబి, చెట్లు కట్ చేసే యంత్రాలు, ఇసుక బస్తాలు, అంబులెన్స్ లు సిద్ధంగా ఉంచాలి**
**గోదావరి నదిలో పర్యాటక లాంచీలు నిలిపివేయాలి**
**జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి అధికారులతో కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**



ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 26నంది పత్రిక : జిల్లాలో తుఫాన్ ముంపు ప్రాంతాలలో తుఫాన్ సహాయక కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మొంథా తూఫాన్ పై జిల్లా, మండల అధికారులు, నియోజకవర్గ,మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ ఆదివారం రాత్రి టెలి కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ తూఫాన్ సహాయక కేంద్రాలు ఏర్పాటుచేసిన తుఫాన్ ముంపు ప్రాంతాలలోని ప్రజలను వెంటనే సహాయక కేంద్రాలకు తరలించాలన్నారు. గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న భవనాలు, పూరిళ్లను గుర్తించి వాటిలోని ప్రజలను సహాయక కేంద్రాలకు తరలించాలన్నారు. అత్యవసర పరిస్థితిలో వినియోగించేందుకుగాను జెసిబి, చెట్లు కట్ చేసే యంత్రాలు, ఇసుక బస్తాలు, అంబులెన్స్ లను ఉంగుటూరు, కలపర్రు టోల్ ప్లాజాల వద్ద , దేవరపల్లి, జీలుగుమిల్లి జాతీయ రహదారి వెంబడి సిద్ధంగా ఉంచడం జరిగిందని, అత్యవసర సమయంలో వినియోగించుకోవాలన్నారు. ఆర్ అండ్ బి., విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ టవర్ల వద్ద నెట్ వర్క్ నకు అంతరాయం కలగకుండా జెనరేటర్ లు సిద్ధంగా ఉంచాలని, అవసరమైన డీజిల్ కూడా ఉంచాలని, వీటిని సంబంధిత తహసీల్దార్లు తనిఖీ చేయాలన్నారు. . గోదావరి నదిలో పర్యాటక లాంచీలను నిలిపివేయాలని పర్యాటక అధికారిని కలెక్టర్ ఆదేశించారు. తూఫాన్ సమయంలో నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలలో క్లౌడ్ బరస్ట్ రీతిలో భారీవర్షం కురవవచ్చని, ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముంపు ప్రాంతాలలో ప్రజలను రక్షించేందుకుగాను బోట్లు, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలనీ జిల్లా అగ్నిమాపక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తూఫాన్ ప్రభావం ముగిసే వారుకు కంట్రోల్ రూంలు 24 గంటల పాటు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నక్సల్ ఉద్యమానికి మరో ఎదురుదెబ్బ... లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు

దేశంలో మావోయిజం ముగింపు దశకు చేరుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' 127వ ఎపిసోడ్‌లో వ్యాఖ్యానించిన రోజే, ఛత్తీస్‌గఢ్‌లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. కంకేర్ జిల్లాలోని అంతాగఢ్‌లో 21 మంది కీలక మావోయిస్టులు ఆదివారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పూనా మారేం' పునరావాస విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో ఈ లొంగుబాట్లు పెరుగుతున్నాయి. లొంగిపోయిన వారిలో నలుగురు డివిజన్ వైస్ కమిటీ సభ్యులు (డీవీసీఎం), తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం), ఎనిమిది మంది పార్టీ సభ్యులు ఉన్నారు. వీరిలో 13 మంది మహిళలు ఉండటం గమనార్హం. కేశ్‌కల్ డివిజన్‌లో కీలకమైన డివిజన్ కమిటీ కార్యదర్శి ముఖేష్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. వీరంతా ఏళ్లుగా అంతాగఢ్ ప్రాంతంలో హింసాత్మక ఘటనలకు పాల్పడుతూ క్రియాశీలంగా ఉన్నారు. ఆదివారం ఉదయం బర్రెబెడ గ్రామం నుంచి పోలీసుల బ ృందం వీరిని స్థానిక క్యాంపునకు తీసుకొచ్చింది. వీరు తమ వెంట ఏకే-47 రైఫిళ్లు మూడు, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్) నాలుగు, రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఆరు .303 రైఫిల్స్‌తో పాటు మొత్తం 18 అత్యాధునిక ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. వీటి విలువ బ్లాక్ మార్కెట్‌లో రూ. 10 లక్షలకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. సరిగ్గా ఒకరోజు ముందే కమ్టేడా క్యాంపులో 50 మంది నక్సలైట్లు లొంగిపోవడం గమనార్హం. ఈ పరిణామంపై రాష్ట్ర ముఖ్యమంత్రి విష?దేవ్ సాయ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ""పూనా మారేం - పునరుజ్జీవనానికి పునరావాసం' కార్యక్రమం బస్తర్‌లో మావోయిస్టుల ప్రజా వ్యతిరేక సిద్ధాంతాన్ని కూల్చివేసి, శాంతి, అభివ ృద్ధికి కొత్త శకాన్ని ప్రారంభించింది. మావోయిస్టుల తప్పుడు వాగ్దానాలతో దారితప్పిన యువత ఇప్పుడు అభివ ృద్ధి బాట పడుతున్నారు. తుపాకులు వీడి అభివ ృద్ధి వైపు రావడం గొప్ప మార్పు" అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాత్మక మార్గదర్శకత్వంతోనే ఈ మార్పు సాధ్యమైందని సీఎం తెలిపారు.

# బ్యాంకాక్ టు హైదరాబాద్ హైడ్రోపోనిక్ గంజాయి

**శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 4.15 కిలోలు స్వాధీనం**

**3 నెలల వ్యవధిలో రాష్ట్రంలో ఐదు కేసులు**

**రూ.53 కోట్ల విలువైన 53 కిలోల గంజాయి సీజ్**

**జూలైలో ఓ మహిళ వద్ద 40 కోట్ల సరుకు స్వాధీనం**

**మహిళలను కొరియర్లుగా వాడుతున్న ముఠాలు**

హైడ్రోపోనిక్ గంజాయి.. మార్కెట్‌లోకి వచ్చిన కొత్త రకం గంజాయి. ఇటీవల కాలంలో విదేశాల నుంచి హైదరాబాద్‌కు అధికంగా రవాణా అవుతోంది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైడ్రోపోనిక్ గంజాయితో ప్రయాణికులు పట్టుబడుతున్న కేసులు పెరుగుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టు నుంచి శనివారం రాత్రి వరకు.. మూడు నెలల వ్యవధిలో హైడ్రోపోనిక్ గంజాయితో ఐదుగురిని శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులకు పట్టుబడ్డారు. వారి నుంచి రూ.53.35 కోట్ల విలువైన 53.35 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రయాణికులంతా థాయ్‌లాండ్ నుంచి వచ్చిన వారు, మహిళలే కావడం గమనార్హం. శనివారం రాత్రి బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికురాలికి చెందిన ట్రాలీ సూట్ కేసును తనిఖీ చేసిన డీఆర్ఐ అధికారులు 4.15కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రయాణికురాలిని అరెస్టు చేశారు. ఇక, వారం క్రితం బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళ వద్ద రూ.10 కోట్ల విలువైన 10 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి దొరికింది. అంతకుముందు సెప్టెంబరు 5న బ్యాంకాక్ నుంచి వచ్చిన మరో మహిళ లగేజీలో రూ.13.9కోట్ల విలువైన 13.9కిలోల గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇక, సెప్టెంబరు 20న బ్యాంకాక్‌లో బయలుదేరి దుబాయ్ మీదుగా హైదరాబాద్ చేరుకున్న మరో మహిళ నుంచి 12 కోట్ల విలువైన 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి దొరికింది. ఆగస్టు 11న బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళ లగేజీలో రూ.13.3 కోట్ల విలువైన 13.3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి లభించింది. ఇలా మూడు నెలల వ్యవధిలో 53.35 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి దొరికింది. అంతకముందు జూలైలో బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళ వద్ద ఏకంగా రూ.40 కోట్ల విలువైన 40కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలు అన్నింటిలో పట్టుబడిన వారంతా మహిళలే కావడం, అంతా బ్యాంకాక్ నుంచి వచ్చిన వారే కావడం గమనార్హం. బ్యాంకాక్ నుంచి వస్తున్న మహిళలను మత్తుమందుల స్మగ్లర్లు కొరియర్లుగా వాడుతున్నారని, అందుకే బ్యాంకాక్ నుంచి వస్తున్న మహిళా ప్రయాణికులపై ప్రత్యేక ద ృష్టి పెడుతున్నామని డీఆర్ఐ అధికారులు చెబుతున్నారు. అయితే, డీఆర్ఐ నుంచి తప్పించుకునేందుకు స్మగ్లర్లు కొత్త ఎత్తులు వేస్తున్నారని తెలిపారు. కొరియర్లుగా వాడుతున్న మహిళలను బ్యాంకాక్ నుంచి నేరుగా కాకుం డా దుబాయ్ మీదుగా హైదరాబాద్‌కు పంపిస్తున్నారని చెప్పారు. కాగా, హైదరాబాద్ చేరుకున్న మహిళల దగ్గర నుంచి గంజాయిని తీసుకుని ముంబైకి తరలించడానికి మరో నెట్‌వర్క్ పనిచేస్తుందని, ఆ నెట్‌వర్క్‌ను ఛేదించే పనిలో ఉన్నామని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు తెలిపారు. 3 నెలల్లో హైడ్రోపోనిక్ గంజాయితో పట్టుబడిన మహిళల్లో నలుగురు ముంబైకి చెందిన వారని పేర్కొన్నారు.

**కిలో రూ.కోటి.. ఏమిటీ హైడ్రోపోనిక్ గంజాయి?** ఒక గ్రాము రూ.10 వేలు.. ఒక కిలో రూ.కోటి.. ఇది హైడ్రోపోనిక్ గంజాయి ధర. ఎందుకింత రేటు అని అంటే.. సాధారణంగా గంజాయిని పొలాల్లో, మట్టి నేలల్లో పండిస్తారు. ఇందుకు భిన్నంగా హైడ్రోపోనిక్ గంజాయిని ప్రయోగశాలల్లో సాగు చేస్తారు. ప్రత్యేక ల్యాబ్‌ల్లో నియంత్రిత ఉష్ణోగ్రత, తేమల మధ్య పోషకాలను అందించి గంజాయిని సాగు చేస్తుంటారు. ఈ విధానాన్నే హైడ్రో పోనిక్స్ అంటా రు. 'మత్తు వదలరా' అనే సినిమాలో ఈ గంజాయి సాగు తీరును చూపిస్తారు. సాధారణ గంజాయి మొక్కలతో పోలిస్తే హైడ్రోపోనిక్ గంజాయి మొక్కల ఎదుగుదల చాలా వేగంగా ఉంటుంది. పంట త్వర గా చేతికొస్తుంది. ఈ గంజాయి ఇచ్చే మత్తు కూడా అధికంగా ఉంటుంది. గంజాయిలోని టీహెచ్‌సీ- టెట్రాహైడ్రోకానబినాల్ మత్తును ఇస్తుంది. సాధారణ గంజాయితో పోలిస్తే హైడ్రోపోనిక్ గంజాయిలో ఈ టీహెచ్‌సీ 30 శాతం అధికంగా ఉంటుంది. ఇక ఈ హైడ్రోపోనిక్ గంజాయితో హాష్ ఆయిల్, హాషిష్ కూడా తయారు చేస్తుంటారు. అధిక టీహెచ్‌సీ శాతం కలిగిన హైడ్రోపోనిక్ గంజాయి మొక్కల నుంచి తీయడం వల్ల ఈ హాష్ ఆయిల్, హాషిష్ ఇచ్చే మత్తు కూడా అధికంగానే ఉంటుంది.



# బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం... సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల

**బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల**

**తొలి దశ ప్రచారం కోసం 40 మంది అగ్రనేతలను ప్రకటించిన పార్టీ**

**జాబితాలో ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ పేర్లు**

**స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్, కన్హయ్య కుమార్‌కు కూడా చోటు**

**నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో బీహార్ ఎన్నికల పోలింగ్**

**'ఇండియా' కూటమి సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ప్రకటించిన విపక్షాలు**



బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది. పార్టీ తరఫున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధిర్ రంజన్ చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి క ృష? అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# ప్రాణం తీసిన శునకం



రహదారిపై అడ్డంగా పరుగెత్తిన శునకం.. రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ ప్రాణం పోవడానికి కారణమైంది. రోడ్డుపై ద్విచక్రవాహనం(స్కూటర్)లో వెళుతుండగా హఠాత్తుగా ఓ శునకం అడ్డురావడంతో కంగారుపడిన ఓ మహిళ తన వాహనంపై నియంత్రణ కోల్పోయి.. రోడ్డు పక్కన ఆగి ఉన్న ఓ లారీని వెనుక నుంచి ఢీకొట్టి తీవ్రంగా గాయపడింది. తన ద్విచక్రవాహనంతో సహా ఆ లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన ఆమె అలానే ప్రాణాలు కోల్పోయింది. ఖమ్మం జిల్లాలో ఆదివారం ఈ ఘటన చోటు చేసుకుంది. సత్తుపల్లికి చెందిన మోరంపూడి స్వర?లత (56), రామకోటేశ్వరరావు దంపతులకు కుమార్తె నాగశ్రీ, కుమారుడు నాగశ్యామ్ ఉన్నారు. నాగశ్రీ అమెరికాలో స్థిరపడగా శ్యామ్ హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగం చేస్తున్నారు. బ్రెయిన్ ఆపరేషన్ జరగడంతో రామకోటేశ్వరరావు కొంతకాలంగా ఇంటికే పరిమితం అయ్యారు. దీంతో స్వర?లత వ్యవసాయ పనులు కూడా చూసుకుంటున్నారు. ఈ క్రమంలో దమ్మపేట మండలం రెడ్యాలపాడులోని పామాయిల్ తోటల వద్దకు ద్విచక్రవాహనంపై వెళ్లిన స్వర?లత తిరుగు ప్రయాణంలో తమ్మిలేరు వంతెన ఎక్కుతుండగా ఓ కుక్క అడ్డువచ్చింది. దీంతో వాహనంపై నియంత్రణ కోల్పోయిన స్వర?లత.. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టారు. లారీ వెనుక భాగంలో ఆమె ఇరుక్కుపోవడంతో అక్కడికక్కడే ప్రాణం విడిచారు. మ ృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# కనురెప్పే కాటేసింది



కుమార్తెను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్నతండ్రే కాటేశాడు. మైనర్ అయిన ఆ బాలికపై వారం రోజులుగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ అమానుష ఘటన ప్రకాశం జిల్లా కొండపి మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన నిందితుడు తన 12 ఏళ్ల కుమార్తెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. కడుపు నొప్పితో బాధపడుతున్న కుమార్తెను తల్లి శనివారం ఒంగోలు రిమ్స్‌కు తీసుకెళ్లింది. అక్కడ పరీక్షించిన వైద్యులు.. ఆమెపై లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారించారు. తల్లి గట్టిగా ప్రశ్నించడంతో తండ్రే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు బాలిక చెప్పింది. దీంతో బాధితురాలి తల్లి ఆదివారం కొండపి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలికను తల్లి ఒంగోలు తీసుకెళ్లిన తర్వాత తండ్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడని సమాచారం.

## తెలంగాణలో నవంబరు 3 నుంచి ప్రైవేట్ కళాశాలల బంద్!

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ఆందోళన బాట పట్టాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 900 కోట్ల బకాయిలను నవంబర్ 1వ తేదీలోగా చెల్లించకపోతే, నవంబర్ 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఇతర వ ృత్తి విద్యా కళాశాలలను నిరవధికంగా మూసివేస్తామని తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య (%ఒఖీఎజు×%) స్పష్టం చేసింది. ఈ మేరకు సమాఖ్య ఛైర్మన్ ఎన్. రమేశ్ బాబు ఆదివారం హైదరాబాద్‌లో మీడియాకు వివరాలు వెల్లడించారు.

# మొంథా తుపాను ఎఫెక్ట్... వైసీపీ రాష్ట్రవ్యాప్త ఆందోళనలు వాయిదా

**బంగాళాఖాతంలో మొంథా తుపాను**

**అక్టోబర్ 28న జరగాల్సిన వైసీపీ ర్యాలీలు నవంబర్ 4కి మార్పు**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన వైఎస్ జగన్**

**తుపాను వేళ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని కాకాణి ఆరోపణ**



బంగాళాఖాతంలో 'మొంథా' తుపాను కారణంగా వైసీపీ తన రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలను వాయిదా వేసింది. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్ 28న తలపెట్టిన నిరసన ర్యాలీలను నవంబర్ 4వ తేదీన నిర్వహించనున్నట్లు పార్టీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నేపథ్యంలో, తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విజ్ఞప్తి చేశారు. సహాయక, పునరావాస కార్యక్రమాల్లో స్థానిక ప్రజలకు అండగా నిలవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లకు ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు, తుపాను ముంచుకొస్తున్న వేళ రైతుల సంక్షేమం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోర నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు, కర్నూలు, ఒంగోలు జిల్లాల్లో భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వం నుంచి కనీస హెచ్చరికలు గానీ, నివారణ చర్యలు గానీ లేవని ఆయన విమర్శించారు. వరి నాట్లు వేసిన తర్వాత మార్కెట్‌లో తీవ్రమైన యూరియా కొరత ఏర్పడిందని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ఆకస్మిక వర్షాలకు పంట కొట్టుకుపోతుంటే రైతులు నిస్సహాయంగా చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక్క నెల్లూరు జిల్లాలోనే 2 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లింది. కర్నూలు, ఒంగోలు పరిసర ప్రాంతాల్లో మరో లక్ష ఎకరాల పంట నీట మునిగింది. అసలు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నారా లేదా రైతులకు జరుగుతున్న నష్టం ఆయనకు తెలుసా?" అని కాకాణి ప్రశ్నించారు. ఇప్పటికే మామిడి, పత్తి రైతులు భారీగా నష్టపోయారని, తాజా వర్షాలతో అదనంగా మరో 50,000 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. మొక్కజొన్న రైతులకు ఎకరాకు రూ.12,000 వరకు నష్టం వాటిల్లిందని, క ృషా?, గోదావరి డెల్టా రైతులు తుపానుతో తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంత నష్టం జరుగుతున్నా ప్రభుత్వం నుంచి పరిహారంపై ఎలాంటి ప్రకటన లేదని మండిపడ్డారు. "చంద్రబాబుకు రైతుల గురించి తెలియదు, వ్యవసాయం అంటే విలువ లేదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయంపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదు" అని కాకాణి ఆరోపించారు. "జగన్ హయాంలో యూరియా కొరత అనే మాటే లేదు. కానీ నేటి టీడీపీ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిన రైతు భరోసా కేంద్రాలను (ఆర్బీకే) ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసింది. ఇన్‌పుట్ సబ్సిడీలను విస్మరించి, వ్యవసాయ శాఖను దళారులకు అడ్డాగా మార్చేసింది" అని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.

## పాక్ తప్పు భారత్ కు ఊహించని వరమైంది...

రక్షణ రంగంలో పాకిస్థాన్ చేసిన ఒక ఘోర తప్పిదం ఇప్పుడు భారత్‌కు ఊహించని వరంగా మారింది. ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన చైనా తయారీ పీఎల్-15ఈ అనే అత్యాధునిక క్షిపణి ఒకటి గురితప్పి భారత భూభాగంలో పడిపోయింది. దానిని స్వాధీనం చేసుకున్న భారత రక్షణ పరిశోధన, అభివ ృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) శాస్త్రవేత్తలు, ఆ క్షిపణి సాంకేతిక రహస్యాలను విడమరుస్తూ మన అస్త్రాలను మరింత పదును పెడుతున్నారు.

**ఏం జరిగిందంటే?** ఈ ఏడాది మే నెలలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పౌరులను ఉగ్రవాదులు హత్య చేయడంతో, భారత్ ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై దాడులు నిర్వహించింది. ఈ క్రమంలో ఇరు దేశాల వైమానిక దళాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఆ సమయంలో పాకిస్థాన్ వాయుసేన, భారత యుద్ధవిమానాలను అడ్డుకునేందుకు చైనా నుంచి కొనుగోలు చేసిన పీఎల్-15ఈ క్షిపణులను ప్రయోగించింది. సుమారు 145 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల ఈ క్షిపణులను జేఎఫ్-17 లేదా జె-10సి ఫైటర్ జెట్ల నుంచి ప్రయోగించి ఉండవచ్చని అంచనా. అయితే, ఒక క్షిపణి లక్ష్యాన్ని చేరుకోకుండా పంజాబ్‌లోని హోషియార్‌పూర్ జిల్లాలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కూలిపోయింది. మే 9న దీనిని గుర్తించిన భారత బలగాలు, వెంటనే దాన్ని స్వాధీనం చేసుకుని డీఆర్‌డీవోకు అప్పగించాయి. సాధారణంగా ఇలాంటి అధునాతన క్షిపణులకు శత్రువుల చేతికి చిక్కకుండా స్వీయ నాశన వ్యవస్థ (సెల్ˆడిస్ట్రక్ట్ మెకానిజం) ఉంటుంది.

# నా కూతురి ప్రాణాలు కాపాడండి


**తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద విద్యార్థిని**

**వైద్య సాయం చేసి ఆదుకోవాలని దాతలకు తల్లి వేడుకోలు**



ఆ కుటుంబాన్ని కష్టాలు వెంటాడుతున్నాయి. కొన్ని నెలల క్రితం ఓ ప్రమాదంలో భర్త చనిపోగా.. ఉన్న ఒక్కగానొక్క కూతురు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో మంచానికే పరిమితమయింది. కూలీ పనులు చేసే ఆ తల్లి తన కుమార్తె వైద్యం కోసం ఇప్పటికే శక్తికి మించిన అప్పులు చేసింది. అయినా కూతురి ఆరోగ్యం మెరుగు కాకపోవడంతో దాతల సాయం కోసం అర్థిస్తోంది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తాటికొండ లాజరు, మరియమ్మ దంపతులకు అపర? ఒక్కగానొక్క కుమార్తె. 2019లో మధిరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివే సమయంలో తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆస్పత్రికి తీసుకెళ్లగా తనకు లివర్ సంబంధిత వ్యాధితో పాటు పలు అనారోగ్య సమస్యలు ఉన్నాయని తేలింది. అప్పటినుంచి తప్పని పరిస్థితుల్లో చదువుకు స్వస్తి చెప్పి ఇంటికే పరిమితమైంది. కూతురి వైద్యం కోసం తల్లిదండ్రులు తమ శక్తికి మించి అప్పులు చేశారు. అలాంటి కష్ట సమయాల్లో ఆరు నెలల క్రితం కుటుంబ పెద్ద అయిన అపర? తండ్రి రోడ్డు ప్రమాదంలో మ ృతి చెందాడు. తల్లి ఒకవైపు కూలీ పనులకు వెళ్తూనే.. మరోవైపు అనారోగ్యంతో ఉన్న కూతురిని చూసుకుంటోంది. కానీ సరైన చికిత్స అందకపోవడంతో అపర? లివర్ పూర్తిగా దెబ్బతిన్నది. దాంతోపాటు ఇతర అవయవాలు కూడా సరిగా పని చేయడం లేదని వైద్యులు తెలిపారు. దీంతో నిమ్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు వైద్యం చేయించారు. అయినా ఆరోగ్యం మెరుగు కాకపోవడం, ఆరోగ్యశ్రీ పరిమితి కూడా దాటడంతో ఇప్పుడు పూర్తిగా డబ్బులు కట్టి వైద్యం చేయించుకోవాలని వైద్యులు చెప్పారు. అపర?కు లివర్‌తో పాటు మరో మూడు సర్జరీలు చేయాల్సి ఉంటుందని, అందుకు రూ.లక్షల్లో ఖర్చు అవుతుందని తెలిపారు. చేసిన అప్పులు తీర్చలేక దయనీయ పరిస్థితిలో ఉన్న మరియమ్మ తమ కూతురిని బతికించాలని, వైద్యం చేయించి మానవత్వం చాటుకోవాలని దాతలను వేడుకుంటోంది.

# రుతుస్రావ రక్తంతో హెచ్‌పీవీ పరీక్ష



గరాశేయ ముఖద్వారా క్యాన్సర్ రావడానికి ముఖ్యకారణం.. హ్యూమన్ పాపిలోమా వైరస్. దాని బారిన పడిందీ లేనిదీ తెలుసుకోవడానికి ఇకపై మహిళలు ఆస్పత్రులకో, డయాగ్నస్టిక్ సెంటర్లకో వెళ్లక్కర్లేదు! ఇంట్లోనే.. నెలసరి రక్తంతో స్వీయ నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించచి పరీక్ష చేయించుకోవచ్చు! గుజరాత్‌కు చెందిన ఐయోటా అనే కంపెనీ అభివ ృద్ధి చేసిన 'ఎం-స్ట్రిప'తో ఇది సాధ్యమవుతుంది. గచ్చిబౌలి కిమ్స్ ఆస్పత్రిలోని ఆంకాలజీ విభాగం.. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని బొటానికల్ గార్డెన్స్‌లో 'పింక్ పిక్నిక్' పేరిట ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ స్ట్రిప్‌ను ఆవిష్కరించారు. రుతుస్రావం సమయంలో ఉపయోగించే శానిటరీ ప్యాడ్‌పై వచ్చే రక్తం మీద ఈ స్ట్రిప్ పెడితే చాలు. అది ఆ రక్తనమూనాలను సేకరిస్తుందని.. దాన్ని అయోటా కంపెనీకి సంబంధించిన సిబ్బందికి అందజేస్తే, వారు ల్యాబ్‌లో పరీక్షించి హెచ్‌పీవీ బారిన పడిందీ లేనిదీ నిర్ధారిస్తారని.. ఆంకాలజిస్ట్ డాక్టర్ భవ్య వివరించారు. అలాగే.. ఈ పింక్ పిక్నిక్ కార్యక్రమంలో పలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. రొమ్ములను పరీక్షంచుకోవడంపై అవగాహన కల్పించేందుకు ఒక స్టాల్‌ను ఏర్పాటు చేయగా.. కస్టమైజ్డ్ బ్రాసరీలను తయారు చేసే బెంగళూరు కంపెనీ 'బ్యాండ్స్ అండ్ కప్స్' ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. అలాగే గతంలో రొమ్ము క్యాన్సర్ బారిన పడి, శస్త్రచికిత్స, ఇతర చికిత్సలు చేయించుకున్న తర్వాత పూర్తి ఆరోగ్యంతో జీవిస్తున్న పలువురు మహిళలు తమ విజయగాథలను వివరించారు. కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు, యూనిట్ రీజనల్ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి, మెడికల్ డైరెక్టర్ అంకిత చావ్లా, వైద్యులు పవన్ జొన్నాడ, మేకల లక్ష్మారెడ్డి, వి.ప్రజ్యోత్‌రెడ్డి పాల్గొన్నారు

# తలంటిన రేవంత్ మంత్రులు షాక్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మండుతోంది. గురువారంనాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి తనలోని ఆవేదనను, ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. సమావేశం ముగిశాక అధికారులను బయటకు పంపించి... గంటకు పైగా మంత్రులకు ఆయన తలంటారు. దాదాపు రెండేళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తాను ఎంత శ్రమించిందీ, ఎంత రిస్కు తీసుకున్నదీ వివరిస్తూ ఇటీవల పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరినీ కలుపుకొని వెళ్లాలన్న ఉద్దేశంతో మంత్రులందరికీ పూర్తి స్వేఛ్ఛ ఇచ్చినప్పటికీ బాధ్యత తీసుకోవడానికి ఒక్కరు కూడా ముందుకు రావడంలేదని ఆక్షేపించారు. రాజకీయ ప్రత్యర్థుల విమర్శలను ధీటుగా ఎదుర్కోడానికి చొరవ తీసుకోకపోగా, ముఖ్యమంత్రిగా తనను ఫెయిల్యూర్‌గా ముద్రవేయడానికి ప్రయత్నాలు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో మంత్రిని పేరు పెట్టి పిలిచి 'మీకు ఏం తక్కువ చేశానని ఇలా ప్రవర్తిస్తున్నారు?' అని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాదని, అనుభవరాహిత్యంతో పార్టీని రేవంత్‌రెడ్డి నాశనం చేస్తున్నారని, పార్టీకి అనాదిగా ఓటు బ్యాంకుగా ఉన్న రెడ్డి, దళితులను దూరం చేసుకున్నారని, బీసీ రిజర్వేషన్లు అంటూ పార్టీకి నష్టం చేశారని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించినట్టుగా చేస్తున్న ప్రచారంపై రేవంత్ మండిపడ్డారు. ఈ విషయమై తాను ఆరా తీయగా ఖర్గే అలాంటి వ్యాఖ్యలు చేయలేదని రూఢీ అయిందని, అయినా తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ చిరాకుపడ్డారు. "నా రెక్కల కష్టంతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చాను. ఆ క్రమంలో ఎన్నో కష్టాలు పడ్డాను. ఎన్నికల సందర్భంగా ఎంతో రిస్కు తీసుకొని కోట్లు అప్పు చేసి పార్టీ అభ్యర్థులకు ఆర్థిక సహాయం చేశాను. ప్రస్తుత ఎమ్మెల్యేల గెలుపుకోసం కాలికి బలపం కట్టుకొని తిరిగాను. కాంగ్రెస్ గెలుపుకోసం నా అంతగా కష్టపడిన మరొకరి పేరు చెప్పండి?" అని రేవంత్‌రెడ్డి సహచర మంత్రులను నిలదీశారు. మంత్రులు తరచుగా కీచులాడుకోవడం వల్ల పార్టీకి చెడ్డపేరు వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇప్పుడు నాలో సహనం నశించింది. ఏదైతే అదవుతుంది. ఇకపై నేను తెగింపుతో వ్యవహరిస్తాను. పార్టీలో క్రమశిక్షణ ముఖ్యం. హద్దు మీరిపోతున్న మంత్రులపై చర్య తీసుకోవడానికి కూడా వెనుకాడను" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "ఖర్గే నన్ను ఉద్దేశించి అనని మాటలను కూడా అన్నట్టుగా ప్రచారం జరుగుతున్నా మంత్రులు మౌనంగా ఉండటం ఏమిటి? నా ప్రతిష' దెబ్బతింటే ఆ ప్రభావం పార్టీపై పడదా? నేను ఒక ముఖ్యమంత్రిని అని విస్మరించి ఇష్టారీతిన మాట్లాడటం ఏమిటి? నా సహనానికి కూడా హద్దుంటుంది. బద్నాం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేను. నేనేమిటో రుజువు చేసుకొనే సమయం ఆసన్నమైంది. మీ అందరికీ చెప్పాల్సింది చెప్పాను. ఇకపై నేను ఏ నిర?యం తీసుకున్నా మీరు బాధపడి ప్రయోజనం ఉండదు. జరుగుతున్నదంతా పార్టీ అధిషా'నానికి నివేదిస్తా" అని రేవంత్ స్పష్టం చేశారు. "నన్ను ఫెయిల్యూర్ ముఖ్యమంత్రిగా చిత్రీకరించడానికి జరుగుతున్న కుట్రను ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు. త్వరలోనే అన్నింటికీ ముగింపు పలికిస్తా" అని కూడా హెచ్చరించారు. "పీసీసీ అధ్యక్షుడు కూడా ముఖ్యమంత్రితో సంబంధం లేదన్నట్టుగా వ్యవహరించడం ఏమిటి? ఎవరికి వారు సొంతంగా ప్రకటనలు చేసుకుంటూ పోతే ముఖ్యమంత్రిగా నా పరిస్థితి ఏమిటి? వివిధ స్థాయిలలో సమన్వయం లేకపోతే ఎలా?" అని కూడా రేవంత్ నిలదీసినట్టు తెలిసింది.

**ఆవేదన, ఆవేశం...** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ స్థాయిలో తలంటుతారని ఊహించని మంత్రులు ఒకింత షాక్‌కు గురయ్యారు. ఆయన ఆగ్రహంగా ఉన్నారని గ్రహించిన కొండా సురేఖ విలేకరుల సమావేశంలో తన కుమార్తె వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డిలను ఉద్దేశించి... "సీనియర్లుగా మిమ్మల్ని ఎంతో గౌరవించాను. నాతో సమానంగా గుర్తించి ప్రభుత్వంలో పెద్దపీట వేశాను. ఇంకేం చేయాలి?" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సీనియర్లు, జూనియర్లు అన్న తేడా లేకుండా అందరికీ ఆయన క్లాస్ తీసుకున్నారు. రేవంత్‌రెడ్డిలో ఈ మార్పు చూసి మంత్రులు అవాక్కయ్యారు. ఆయనలో ఆవేదన, ఆవేశం కట్టలు తెంచుకోవడానికి కారణం లేకపోలేదు. పార్టీ పైన, ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పట్టులేదని ప్రజలు అభిప్రాయపడేలా ఇటీవలి కాలంలో కొన్ని సంఘటనలు చోటుచేసుకున్నాయి. అదే సమయంలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఫెయిల్యూర్ అన్న ప్రచారం చాప కింద నీరులా సాగుతోంది. ప్రభుత్వపరంగా తీసుకుంటున్న నిర?యాల విషయంలో కూడా మంత్రులు తమకు సంబంధం లేదన్నట్టుగా ప్రచారం చేస్తున్నారు. అనుభవరాహిత్యంతో రేవంత్‌రెడ్డి నిర?యాలు తీసుకుంటున్నారని కూడా ప్రచారం చేస్తున్నారట! కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ విధంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం మొదలెట్టారు. అదే సందర్భంలో మంత్రుల మధ్య కీచులాటలు బహిర్గతం అయ్యాయి. మంత్రులు బాహాటంగా విమర్శించుకున్నారు. ఈ దశలోనే మంత్రి కొండా సురేఖ కుమార్తె ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దారుణంగా దూషించారు. ముఖ్యమంత్రి అన్న గౌరవం కూడా లేకుండా ఆ అమ్మాయి అలా మాట్లాడటంతో రేవంత్‌రెడ్డికి సహజంగానే బాధ కలిగింది.

**'మునుపటి' కాంగ్రెస్** కాంగ్రెస్ రాజకీయాలు ఒకప్పుడు ఇలాగే ఉండేవి. కాంగ్రెస్ మార్కు రాజకీయాలను ప్రజలు మరచిపోయి దాదాపు మూడు దశాబ్దాలు అవుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ముఖ్యమంత్రి అయిన రాజశేఖరరెడ్డి పార్టీ పైన, ప్రభుత్వంపైన పూర్తి పట్టు సాధించారు. దీంతో కాంగ్రెస్‌లో అసంత ృప్త స్వరాలు మూగబోయాయి. తెలుగునాట ప్రాంతీయ పార్టీలు బలపడటంతో ప్రజలు కూడా కాంగ్రెస్ మార్కు రాజకీయాలను మరచిపోయారు. రాజశేఖరరెడ్డి కూడా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీ స్థాయిలోనే నడిపారు. ఏక వ్యక్తి పాలనకు, ప్రాంతీయ పార్టీల కల్చర్‌కు అలవాటుపడిన తెలుగు ప్రజలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు రుచించడం లేదు. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దశా దిశా లేకుండా పోయిందన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతోంది. ప్రభుత్వంలోనే కాదు, పార్టీలోనూ రేవంత్‌రెడ్డికి పట్టు లేదన్న అభిప్రాయం వ్యాప్తిచెందుతోంది. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అన్న వాస్తవాన్ని విస్మరించి ఎవరు పడితే వారు ఏది పడితే అది మాట్లాడుతుండటంతో జనంలో ఆయన పలుచన అవుతున్నారు. దీని ప్రభావం సహజంగానే పార్టీపై కూడా పడుతోంది. 1995 నుంచి నేటి వరకు ఒంటి చేత్తో పార్టీని, ప్రభుత్వాన్ని నడిపిన, నడుపుతున్న చంద్రబాబు... ఇంకా కేసీఆర్, జగన్‌రెడ్డి, దివంగత రాజశేఖరరెడ్డిని చూసిన ప్రజలు రేవంత్‌రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తారనీ వ్యవహరించాలనీ ఆశించారు. అయితే, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటోంది. ముఖ్యమంత్రిని దూషించిన వారిపై కూడా చర్య తీసుకోలేని పరిస్థితి ఉండటం ఏమిటి? అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతోంది. చర్య తీసుకోకపోగా మంత్రి కొండా సురేఖ దంపతులను ముఖ్యమంత్రి నివాసానికి తీసుకెళ్లి చర్చలు జరపడం ఏమిటి? దీనివల్ల ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నారు? సురేఖ దంపతులతో రేవంత్‌రెడ్డి రాజీ కుదుర్చుకున్నారన్న అభిప్రాయం ప్రజల్లో సహజంగానే ఏర్పడింది. మరో వైపు మంత్రులు ఎవరికి వారు సర్వ స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా అన్ని శాఖల్లో జోక్యం చేసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్లకు కూడా నేరుగా ఫోన్లు చేస్తూ కనీస మర్యాద ఇవ్వకుండా ఇతర శాఖలకు సంబంధించిన అంశాలలో ఆదేశాలు జారీచేస్తున్నారు. కొంతమంది మంత్రులు మహిళా అధికారులను ఇళ్లకు పిలిపించుకుంటున్నారు. రాష్ట్రానికి ఒక్కరే ముఖ్యమంత్రిగా ఉంటారన్న వాస్తవాన్ని విస్మరించి ఎవరికి వారు ముఖ్యమంత్రులుగా భావించుకోవడాన్ని అధికారులు జీరి?ంచుకోలేకపోతున్నారు. కనీస ప్రజాదరణ లేని వాళ్లు సైతం తాము కాంగ్రెస్ పార్టీలో సీనియర్లం అని డాంబికాలు పోతూ రేవంత్‌రెడ్డిని జూనియర్ అని కించపరుస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రతిష'ను ఇనుమడింపజేయడానికి ప్రయత్నించినప్పుడే పార్టీ ప్రతిష', ప్రభుత్వ ప్రతిష' పెరుగుతుందన్న ప్రాథమిక సూత్రాన్ని విస్మరించి వ్యవహరిస్తున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో అవినీతి పెరిగిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులను కట్టడి చేయలేకపోతున్నారన్న అభిప్రాయం ఏర్పడింది. మరోవైపు ప్రభుత్వం వద్ద నిధుల కొరత కారణంగా చిన్న చిన్న పనులు కూడా మంజూరు చేయించలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ పరిణామాలతో వారిలో అసంత ృప్తి చోటుచేసుకుంటోంది.

**కలిసిరాని నిర్ణయాలు...** ప్రభుత్వపరంగా తీసుకుంటున్న నిర?యాలు కూడా కలసి రావడంలేదు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలన్న నిర?యం ఈ కోవలోకే వస్తుంది. ముందూ వెనుకా ఆలోచించకుండా, చట్టపరమైన చిక్కులను లోతుగా అధ్యయనం చేయకుండా ఈ నిర?యం తీసుకోవడంతో ఉభయ భ్రష్టత్వం ప్రాప్తించింది. 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని బీసీలు భావిస్తుండగా... పార్టీకి అండగా ఉన్న రెడ్లు ఈ నిర?యం పట్ల కినుక వహించారు. దళితులు కూడా అసంత ృప్తితో ఉన్నారు. నిజానికి బీసీలకు రిజర్వేషన్ల అంశంపై గతంలో పలువురు నాయకులు చేతులు కాల్చుకున్నారు. ఇందిరాగాంధీ వంటి శక్తిమంతమైన నాయకురాలు కూడా మండల్ కమిషన్ నివేదిక అమలు చేయడానికి సాహసించలేకపోయారని దివంగత కేంద్ర మాజీ మంత్రి పి.శివశంకర్ తన పుస్తకంలో ప్రస్తావించారు. వీపీ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మండల్ కమిషన్ నివేదిక అమలుకు పూనుకోగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు చెలరేగాయి. మండల్ కమిషన్ మంటలు మిన్నంటడంతో వీపీ సింగ్ రాజకీయంగా మూల్యం చెల్లించుకున్నారు. ఈ నేపథ్యంలో పూర్వాపరాలు ఆలోచించకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర?యం తీసుకుంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు అమలులో ఉన్నందున ప్రభుత్వ నిర?యాన్ని కోర్టులు కొట్టిపారేశాయి. దీంతో బీసీల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వంపైకి నెట్టి తప్పుకొన్నాయి. ఫలితంగా ఈ సమస్య పరిష్కార బాధ్యత ప్రభుత్వంపై పడింది. రాజకీయాలు రంగ ప్రవేశం చేయడంతో ప్రభుత్వం ఆత్మరక్షణలో పడింది. మొత్తంగా చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి దశా దిశా లేకుండా పోయిందన్న అభిప్రాయం ప్రజల్లో బలపడింది. ఈ దశలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. గత ఎన్నికల్లో ఇక్కడ గెలుపొందిన భారత రాష్ట్ర సమితి ఈ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవడానికి సర్వశక్తులూ ఒడ్డుతోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున ఈ స్థానాన్ని గెలుచుకోవలసిన ఆవశ్యకత కాంగ్రెస్ పార్టీకి ఏర్పడింది. ఈ స్థానాన్ని గెలుచుకోగలిగితే కాంగ్రెస్ ప్రభుత్వం కొంతలో కొంత కుదుటపడుతుంది. ఫలితం అందుకు విరుద్ధంగా ఉంటే మాత్రం ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం మరింత బలపడుతుంది. ఇలాంటి సవాళ్లను ఎదురుగా పెట్టుకొని మంత్రులు, నాయకులు క్రమశిక్షణను ఉల్లంఘించి వ్యవహరించడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిర్రెత్తుకొచ్చి ఉంటుంది. అందుకే ఆయన ఈ రెండేళ్లలో ఎన్నడూ లేని విధంగా సీనియర్లు, జూనియర్లు అన్న తేడా లేకుండా మంత్రులందరికీ క్లాస్ పీకారు.

**అధిషా'నం ఏం చేస్తున్నట్లు?** తెలంగాణలో కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితికి ఆ పార్టీ అధిషా'నం కూడా బాధ్యత వహించాలి. రాజశేఖరరెడ్డి హయాంలో వలె ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్వేఛ్ఛ ఇవ్వడంలేదు. కాంగ్రెస్ పార్టీలో అందరినీ కలుపుకొనిపోవడం అంటే ఆషామాషీ కాదు. నాయకుడికి పూర్తి స్వేఛ్ఛ ఇచ్చినప్పుడే అది సాధ్యం. భయంతో కొందరు, భక్తితో మరికొందరు ముఖ్యమంత్రి పట్ల వినయ విధేయతలు ప్రదర్శిస్తారు. అయితే రేవంత్ విషయంలో ఇప్పుడా పరిస్థితి ఉందా? అంటే లేదనే చెప్పవచ్చు. పార్టీ అధికారంలోకి రావడానికి తన క ృషి ప్రధాన కారణమని తెలిసినప్పటికీ... పార్టీలో తాను జూనియర్ అన్న భావన ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభం నుంచి అణకువతోనే ఉంటూ వచ్చారు. చివరికి అది అందరికీ అలుసుగా మారింది. కొంతమంది మంత్రులైతే ఆయనను ముఖ్యమంత్రిగా కూడా గుర్తించడానికి ఇష్టపడటం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీ పుట్టి మునగడంతోపాటు తాను కూడా మునిగిపోతానని ముఖ్యమంత్రి అభిప్రాయపడుతున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా, ముఖ్యమంత్రిగా తాను ఫెయిల్యూర్ అన్న ముద్ర వేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను రేవంత్‌రెడ్డి జీరి?ంచుకోలేకపోతున్నారు. ఈ కారణంగానే తనకు రాజకీయం తెలియక మెతకగా ఉంటున్నానని భావించవద్దు అని ఆయన తాజాగా మంత్రులను హెచ్చరించారు. ఇకపై తాను కఠినంగా ఉండబోతున్నానన్న సంకేతాన్ని ఆయన మంత్రులు, నాయకులతోపాటు పార్టీ అధిషా'నానికి కూడా పంపాలని నిర?యించుకున్నారని చెబుతున్నారు. కొండా సురేఖ విషయమే తీసుకుందాం! ఆమె కుమార్తె అన్న మాటలకు సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి ఉండాలి. రేవంత్‌రెడ్డి కూడా ఒక దశలో ఇదే నిర?యానికి వచ్చినట్టు చెబుతున్నారు. అయితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ తీసుకొని కొండా సురేఖను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆయన అప్పటికి శాంతించారు. అయితే, గురువారం మంత్రివర్గ సమావేశంలో అధికారులు వెళ్లిపోయిన తర్వాత జరిగిన దానికి క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారట. ఫలితంగానే తన కుమార్తె వ్యవహార శైలికి కొండా సురేఖ క్షమాపణ చెప్పుకొన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితం ఎలా ఉంటుందన్న విషయం పక్కన పెడితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కాయకల్ప చికిత్స చేయాల్సిన సమయం ఆసన్నమైంది. అధికారం శాశ్వతం కాదు. అధికారంలో ఉన్నంత కాలం పదవికి వన్నె తేవాలన్న లక్ష్యంతో మాత్రమే రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తే పరిస్థితుల్లో మార్పు రావొచ్చు. నిజానికి కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం రేవంత్‌రెడ్డికి ప్రత్యామ్నాయం లేదు. రేవంత్‌రెడ్డి కాని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కూలిపోవచ్చు. పార్టీ అధిషా'నం కూడా ఈ వాస్తవాన్ని గుర్తించాలి. 2004 తర్వాత రాజశేఖరరెడ్డి పార్టీలో, ప్రభుత్వంలో పట్టు పెంచుకున్నట్టుగానే ఇప్పుడు రేవంత్‌రెడ్డి కూడా పట్టు సాధించడానికి ప్రయత్నించాలి. హద్దు మీరుతున్న మంత్రులపై చర్యలు తీసుకొనే విషయంలో చొరవ తీసుకోవాలి. అప్పుడే ఆయన నాయకత్వం పట్ల భయంతో పాటు భక్తి ఏర్పడుతుంది. ముఖ్యమంత్రిగా బాగా పనిచేశారని రుజువు చేసుకోగలిగినప్పుడే భవిష్యత్తులో మళ్లీ మళ్లీ అవకాశాలు వస్తాయి. అలా కాకుండా ఫెయిల్యూర్‌గా ముద్రపడితే భవిష్యత్తులో మళ్లీ అవకాశం రావడం కష్టం. ఏ ఒక్కరూ అధికారంలో శాశ్వతంగా ఉండరు అన్న సత్యాన్ని గ్రహించి మెలగాలి. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి కూడా తన పోకడలను కొంత మార్చుకోవాలి. ప్రభుత్వ పరంగా ముఖ్యమైన నిర?యాలు తీసుకునే ముందు అనుభవం, అవగాహన ఉండే మంత్రులు, శాసనసభ్యులతో చర్చలు జరపాలి. ప్రతిపక్షాల నుంచి తనకు రక్షణ కవచంలా నిలబడే వారితో ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. రాజకీయాల్లో వర్గాలు సహజం. ముఖ్యమంత్రికి కూడా వర్గం ఉంటుంది. ఎన్నికల ఫలితాల తర్వాత మెజారిటీ శాసనసభ్యులు మద్దతు పలికినందునే కదా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయింది? ముఖ్యమంత్రిగా తన స్థానం పదిలం చేసుకున్న తర్వాత అందరూ ఆయన వర్గమే అవుతారు. గతంలో రాజశేఖరరెడ్డి హయాంలో ఇదే జరిగింది. అప్పటిలా ఇప్పుడు కాంగ్రెస్ అధిషా'నం బలంగా కూడా లేదు. ముఖ్యమంత్రికి మార్గదర్శకత్వం వహించేవారు కూడా అధిషా'నంలో లేరు. అందుచేత రేవంత్‌రెడ్డి తనకు నమ్మకమైన వారితో థింక్ ట్యాంక్ ఏర్పాటు చేసుకోవాలి. ప్రస్తుతం ముఖ్యమంత్రి చుట్టూ ఉన్న కొంతమంది వల్ల ఆయన గౌరవం తగ్గుతోంది. అధికారంలో లేనప్పుడు మీ పక్కన ఎవరున్నారన్నది ఎవరూ పట్టించుకోరు. అధికారంలోకి వచ్చిన తర్వాత, అది కూడా ముఖ్యమంత్రి వంటి అత్యున్నత పదవిలో ఉన్నప్పుడు ఆయన చుట్టుపక్కల ఎవరు ఉన్నారన్నది ప్రజలు గమనిస్తుంటారు. నాయకుడికి ఆత్మవిశ్వాసం ముఖ్యం. ఆత్మవిశ్వాసంతో అడుగులు ముందుకు వేసినప్పుడే పరిస్థితులు అనుకూలంగా మారతాయి. రాజకీయాలలో రిస్కు తీసుకున్నప్పుడే ఫలితాలు వస్తాయి. రేవంత్‌రెడ్డి గతంలో రిస్కు తీసుకొని తెలుగుదేశం పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఢీకొని ఉండకపోతే ఇప్పుడు ముఖ్యమంత్రి కాగలిగేవారా? తనను చులకన చేయడానికి ప్రయత్నిస్తున్న వారికి చెక్ పెట్టే కార్యక్రమాన్ని ఆయన వెంటనే ప్రారంభించాలి. రేవంత్‌రెడ్డి తనను తాను సంస్కరించుకోవడంతో పాటు పార్టీని, ప్రభుత్వాన్ని సంస్కరించడానికీ నడుం బిగించాలి. నిజానికి రేవంత్‌రెడ్డి అత్యంత రిస్కు తీసుకొని సాధించుకున్న ముఖ్యమంత్రి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు వంటిది కాదు. రాష్ట్రంలో నాయకత్వ మార్పిడికి అధిషా'నం కూడా సాహసించలేని పరిస్థితి. ఒక ముఖ్యమంత్రికి ఇంతకంటే అనువైన వాతావరణం ఇంకేముంటుంది? పార్టీలో, ప్రభుత్వంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను తన నాయకత్వ ప్రతిభను ప్రదర్శించడానికి లభించిన అవకాశాలుగా రేవంత్‌రెడ్డి పరిగణించాలి.

అలా చెయ్యలేని పక్షంలో విఫల ముఖ్యమంత్రిగానే మిగిలిపోవలసి వస్తుందని తెలుసుకోవాలి. ఏ పార్టీలోనైనా తమ నాయకుడి ప్రతిష'ను పెంచడం వల్లనే ఆ పార్టీకి భవిష్యత్తు ఉంటుంది. రాజశేఖరరెడ్డిని పార్టీ మొత్తం తలకెత్తుకోవడం వల్లనే ఆయన ప్రతిష' పెరిగి 2009లో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. అలా కాకుండా కాంగ్రెస్ మంత్రులు, నాయకులు ఇప్పటిలా వ్యవహరించి ఉంటే 2009లో పార్టీ ఓడిపోయి ఉండేది. భారత రాష్ట్ర సమితి నాయకులు ఇప్పటికే తాము అధికారంలోకి వచ్చినట్టేనని భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ లేదా బీజేపీకి అవకాశం ఇవ్వడమా? లేక కాంగ్రెస్ ప్రతిష'ను, ప్రభుత్వ ప్రతిష'ను పునరుజ్జీవింపజేయడమా? అన్నది కాంగ్రెస్ ముఖ్యులే తేల్చుకోవాలి.

## చిన్నారి వైద్యానికి స్పందిస్తున్న దాతలు




అరుదైన వ్యాధి బారిన పడి చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్న అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కేశవాపురానికి చెందిన అక్షయ గ్రేస్ (12)కు పలువురు సాయం అందిస్తున్నారు. బాలిక పరిస్థితిపై 'పేదింటి చిన్నారికి అరుదైన వ్యాధి' శీర్షికన ఆదివారంనాడు 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనంతో పలువురు ఆపన్న హస్తం అందిస్తున్నారు. చిన్నారి తండ్రి ఆంజనేయులుకు ఫోన్ చేసి, వ్యాధి వివరాలు తెలుసుకుంటున్నారు. ఇప్పటి వరకు సుమారు రూ.7 లక్షలు తమ ఖాతాల్లోకి జమ అయినట్టు చిన్నారి తండ్రి ఆంజనేయులు తెలిపారు. ఇందుకు 'ఆంధ్రజ్యోతి'కి క ృతజ్ఞతలు తెలియజేశారు.

## చంద్రంపేట సమస్యల పరిష్కారానికి కృషి



చంద్రంపేట గ్రామంలో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఆ గ్రామానికి చెందిన పలువురు ఆదివారం ఆమెను కలిశారు. గ్రామ సమస్యలను ఆమె ద ృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి కొత్త భవనం ఉన్నా శిథిలావస్థకు చేరుకున్న పాత భవనంలోనే కొనసాగిస్తున్నారని తెలిపారు. దీనిపై ఆమె ఐసీడీఎస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి.. వారం రోజుల్లోగా అంగన్‌వాడీ కేంద్రాన్ని కొత్త భవనంలోకి మార్పుచేయాలని ఆదేశించారు. అలాగే తాగునీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో శిథిల స్థితికి చేరుకున్న విద్యుత్ స్తంభాలను తక్షణమే మార్పు చేయాలని ఆ శాఖ డీఈకి ఆదేశించారు.

## ఉచిత ఇసుకతో కాసుల వేట

### మాఫీయాకు కలిసొచ్చిన వెసులుబాట్లు
### నదీగర్భాలను కుళ్లబొడుస్తూ తవ్వకాలు
### నాటుబళ్లతో రహస్య ప్రదేశాల్లో నిల్వలు
### అక్కడి నుంచి లారీలు, ట్రాక్టర్లతో అమ్మకాలు
### పొరుగు జిల్లాలకూ యథేచ్ఛగా రవాణా



వైసీపీ ఏలుబడిలో ఇసుక ఎండమావిగా మారడంతో భవన నిర్మాణ రంగం పడకేసింది. ఆ రంగంపై ఆధారపడిన లక్షలాదిమంది కూలీలు, వ్యాపారులు ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. ఆ దుష్ప్రభావం రాష్ట్ర ఆర్థికాన్ని సైతం కకావికలం చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ప్రారంభంలో ఎదురైన బాలారిష్టాలను అధిగమించి పకడ్బందీగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఫలితంగా భవన నిర్మాణా రంగం ఇప్పుడిప్పుడే పరుగులు తీస్తూ కూలీలు,వ్యాపారుల్లో మునుపటి ఉత్సాహం కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ అక్కడక్కడ నెలకొన్న ఇసుక కొరతను అదనుగా చేసుకొని అక్రమార్కులు పుట్టుకొస్తున్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వం కల్పించిన వెసలుబాట్లును ఆసరాగా చేసుకొని మాఫీయాను మించిన ఎత్తులతో ఇసుకను జిల్లా సరిహద్దులే దాటించేస్తున్నారు. ఇందులో భాగంగా సమీప నదులు, గెడ్డలు, వాగుల్లోని ఇసుకను సొంత అవసరాల ముసుగులో నాటుబళ్లతో రహస్య ప్రాంతానికి తరలిస్తూ అక్కడ పెద్ద ఎత్తున నిల్వచేస్తూ డిమాండును బట్టి అవతలివారితో ముందే కుదుర్చుకున్న రేటుకు అమ్మకాలు సాగిస్తూ రెండు చేతులా కాసులు పోగేసుకుంటున్నారు. – ఇందులో మరో కోణం కూడా ఉంది. అక్రమార్జనకు అదీ ఇదీ, అక్కడా ఇక్కడా తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ నదీగరాలేను కుళ్లబొడుస్తున్నారు. తవ్వకాలు జరిగిన ప్రదేశాలు ఊబిలా మారి అమాయకుల ప్రాణాలు తోడేస్తున్నాయి. అలాగే మూగజీవాలు కూడా ఇసుకాసురుల కాసుల కక్కుర్తికి బలైపోతున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పట్టించుకోవాల్సిన అధికారుల్లో కొందరు ఏమీ పట్టనట్టు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. – ఇసుక అక్రమ రవాణా బాగోతం ఎక్కువగా చీకట్లోనే నడుస్తోంది. ఇతర జిల్లాలకు ఇసుక రవాణా చేయాల్సిన లారీలు, ట్రాక్టర్లు ఇసుక నిల్వలున్న రహస్య ప్రదేశానికి చేరుకున్నాక వాటితో వచ్చే కళాసీలు జెట్ స్పీడుతో లోడింగు పూర్తిచేస్తారు. మెరుపువేగంతో అవి అక్కడ్నుంచి మాయమైపోతుంటాయి. మార్గమధ్యలో పట్టుబడితే అమ్మకం, కొనుగోలుదారులకు మధ్య ముందుగా కుదిరిన ఒప్పందం ప్రకారం ఇరువర్గాలు నడుచుకుంటాయి. ఏం చేసైనా సరే కేసులు లేకుండా బయటపడడమే ఒప్పందం సారాంశం. – ఇసుక బాగోతం ఇంత యథేఛగా జరుగుతున్నా కనీస చర్యలు కనిపించకపోవడంతో పాతవారికి తోడుగా కొత్త అక్రమార్కులు సైతం పుట్టుకొచ్చి వాగులు,గెడ్డలు,నదుల గరాలేను తవ్వుకుపోతున్నారు. – స్థానిక అవసరాలకు మాత్రమే ఇసుకను వినియోగించాలని, మండల సరిహద్దులు దాటకుండా చూడాలని కొద్దిరోజుల క్రితం జరిగిన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ రామసుందర్‌రెడ్డి నిర్దేశించారు. నిబంధనల ఉల్లంఘనులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. వీటిని ఇసుకాసురులు పట్టించుకోవడం లేదు. అధికారులూ నిఘా పెట్టడం లేదు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com